మనం

వరంగల్ అర్బన్ · వరంగల్ రూరల్ · జనగామ · జయశంకర్ · మహబూబాబాద్

సోమవారం | 1 | జనవరి | 2018 | పేజీలు : 16



నూతనోత్సాహం

- జిల్లాలో ఘనంగా న్యూ ఇయర్ 2018 వేడుకలు
- విద్యుత్ కాంతులతో జిగేల్‌మన్న జిల్లాలు
- వాడవాలా యువత కేరింతలు, టపాసుల మోత
- కళకళలాడిన దుకాణ సముదాయాలు
- మందుబాబులతో కిటకిటలాడిన మద్యం దుకాణాలు, బార్ అండ్ రెస్టారెంట్లు

గడిచిన కాలమానికి (2017) వీడ్కోలు పలుకుతూ..

నూతన ఆంగ్ల సంవత్సరానికి ఉమ్మడి జిల్లాల వాసులు ఘనంగా స్వాగతం పలికారు. యువతీయువకులు, చిన్నలు, పెద్దలు ఇలా ప్రతి ఒక్కరు ఆదివారం అర్ధరాత్రి పొద్దుపోయే (సోమవారం తెల్లవారు ఝాము) వరకు ఉత్తేజపరమైన వాతావరణంలో గడిపారు. ఇల్లు, వీధులు, రహదారులు, వ్యాపార దుకాణ సముదాయాలు, మద్యం దుకాణాలు, రెస్టారెంట్లు, రిస్టార్టులు ఇలా ఎక్కడ చూసిన పండుగ వాతావరణం చోటు చేసుకొంది. ఎవరికి వారే సరికొత్త విధానంతో కొత్త ఏడాదికి వెల్కమ్ చెబుతూ సంబురాలు చేసుకున్నారు. కేక్ కట్‌చేసి ఒకరికి ఒకరు తినిపించుకున్నారు. శుభాకాంక్షలు చెప్పకుంటూ అలైబలై చేసుకన్నారు. రోడ్లపై రైరై అంటూ బైక్‌లపై షికార్లు కొడుతూ యువత ఉత్సాహంగా గడిపారు. హుషారెక్కించే పాటలతో స్టెప్పలేస్తూ.. జోష్ నింపారు.

వరంగల్ అర్బన్ జిల్లా ప్రతినిధి

మధ్య పేజీల్లో





నూతన ఏడాది నూతన వెలుగులు నింపాలి

ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి

హన్మకొండ టౌన్, డిసెంబర్ 31, మనంన్యూస్ః వ్యవసాయానికి 24గంటల కరెంట్ అందిస్తూ...ఈ నూతన ఏడాదిలో రాష్ట్ర ప్రభుత్వం నూతన ఒరవడికి శ్రీకారం చుట్టింది. ఈ విప్లవాత్మక నిర్ణయంతో రైతుల్లో ఆనందం నిండనుంది. 2018 సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం అన్నిరంగాల్లో శరవేగంగా అభివృద్ధి చెందనుంది. అదేవిధంగా అన్నివర్గాల ప్రజల్లో నూతన సంవత్సర ఆనందం వెల్లివిరియాలని రాష్ట్ర

మిగతా 2లో

మురిపించారు.. మరిపించారు

- మూడునెలలే వారాంతపు సెలవులు 2లో

నిబంధనలకు పాతర



2లో

- గోదావరి సాక్షిగా అక్రమాలు
- నిద్రావస్థలో అధికార యంత్రాంగం
- కోర్టు వివాదంలో ఉన్న సొసైటీలో ఇసుక తరలింపు
- వివాదాస్పదంగా మారిన కొండాపురం ఇసుక రీచ్



నేను కోవర్టును కాదు

రెడ్యాను ఓడించడమే నా ధ్యేయం

- **త్వరలో కాంగ్రెస్ పార్టీలో చేరుతా..**
- **మనం తో మాలోత్ నెహ్రూనాయక్**

మహబూబాబాద్,మనం ప్రత్యేకప్రతినిధి : డోర్నకల్ కాంగ్రెస్ పార్టీపై తెరాస మైండ్ గేమ్ అనే కథనం ఆదివారం మనం దినపత్రికలో ప్రచురితం కావడంపై మాలోత్ నెహ్రూనాయక్ స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మనం తో మాట్లాడుతూ నేను రెడ్యానాయక్‌ను ఓడించాలనే ధ్యేయంతోనే నియోజకవర్గంలో పర్యటిస్తున్నాని, రెడ్యా వైఖరితో చాలా మంది గిరిజనులు అణగదొక్కబడినారని, అందుకు కాంగ్రెస్ పార్టీలో చేరి రెడ్యాను ఓడిస్తానని తెలిపారు. పార్టీ అధిష్ఠానం ఎవరికి టికెట్ ఇచ్చినా కలిసి పని చేసేందుకు తాను సిద్ధమేనని, డాక్టర్ రాంచందర్‌నాయక్‌తో కలిసి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడం కొరకు అహర్నిశలు పాటు పడుతానని నెహ్రూనాయక్ తెలిపారు. పార్టీలో చేరకముందే కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనడం ఏమిటని మనం ప్రశ్నించగా నియోజకవర్గంలో అన్ని వర్గాల మద్దతు కూడగట్టుకొని భారీ జనసమీకరణతో త్వరలో కాంగ్రెస్ పార్టీలో చేరుతానని ఆయన తెలిపారు. ఏది ఏమైనా డోర్నకల్ నియోజకవర్గంలో రెడ్యా నాయక్ ఓడిపోవడం ఖాయమని,ఆయనను ఓడించడమే తన లక్ష్యమని, నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలిచి తీరుతుందని ఆయన జోస్యం చెప్పారు.

నూతన ఏడాది

నూతన వెలుగులు నింపాలి

మొదటిపేజీ తరువాయి

ఉపముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి ఆకాంక్షించారు. రాష్ట్ర, జిల్లా ప్రజలకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తోందని పేర్కొన్నారు. విద్య, వైద్య, వ్యవసాయ, పారిశ్రామిక రంగాల్లో రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా నిలిచిందన్నారు. ప్రజలకు ప్రభుత్వ పథకాలను, సేవలను చేరువ చేసిన ఉద్యోగులు ఈ ఏడాది రెట్టించిన ఉత్సాహంతో పనిచేయాలని సూచించారు. నూతన ఏడాదిలో ప్రజలందరికీ మంచి జరగాలని ఆయన ఆకాంక్షించారు.

ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

- **జిల్లా కలెక్టర్ ఆమ్రపాలి**

జిల్లా ప్రజలకు, ఉద్యోగులకు వరంగల్ జిల్లా కలెక్టర్ ఆమ్రపాలి నూతన సంవత్సర శుభాకాంక్షలను ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఏడాదిలో జిల్లాను అన్నిరంగాల్లో ముందుంచేందుకు అన్నివర్గాలు సహకరించాలని కోరారు. ప్రజలకు సంక్షేమ ఫలాలను సమర్థవంతంగా అందించేందుకు ఉద్యోగులు నిరంతరం కృషి చేయాలని సూచించారు. సమిష్టి కృషితో జిల్లాను రాష్ట్రంలోనే అగ్రపథాన నిలుపుదామని ఈ సందర్భంగా ప్రజలకు, ఉద్యోగులకు పిలుపునిచ్చారు.


కంప్యూటర్, కుట్టుమిషన్

సెంటర్ ప్రారంభం

కమలాపూర్, డిసెంబరు31, మనంన్యూస్: మండల కేంద్రమైన కమలాపూర్ ఎడ్యూకేషన్ ట్రస్ట్‌లో స్వామి వివేకనంద తీర్థ రూరల్ డెవలప్ మెంట్ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం కంప్యూటర్,కుట్టుమిషన్ సెంటర్లను డైరెక్టర్ డాక్టర్ యన్. క్రిష్ణారెడ్డి ప్రారంభించారు, ఈ సందర్భంగా కుట్టు మిషన్ మొదటి, రెండవ విడుతలో గతంలో శిక్షణ పూర్తి చేసుకున్నవారికి సర్టిఫికేట్ ప్రదానం చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కంప్యూటర్ శిక్షణ పొందిన వారికి తగు అర్హత సాధించినవారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హనుమంతరావు ఇంచార్జీ క్యాంపస్ ప్రోగ్రాం, ప్రోగ్రాం కోఆర్డినేటర్ విహరి కృష్ణ, ఈటల సమ్మయ్య, డాక్టర్ దాసి సాంబయ్య,, బొప్పు శివశంకర్, తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలకు పాతర

వెంకటాపురం(నూగూరు), డిసెంబర్ 28(మనం న్యూస్): గోదావరి సాక్షిగా అక్రమాలకు కొందరు ఇసుకాసురులు తెరలేపారు. వారు అనుకున్నదే తడవుగా కొందరు ఉన్నతాధికారులను మచ్చిక చేసుకొని తమకు అనుకూలంగా వ్యవహరించాలంటూ ముందస్తు ఒప్పందాలు చేసుకొని చట్టాలకు తూట్లు పొడుస్తూ తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమౌతున్నాయి. ఓ వైపు కోర్టు వివాదంలో ఉన్న ఇసుక సొసైటీలోని గతంలో నిల్వ వున్న ఇసుకను కొంత ఈ పాటికే తరలించారు. ఇసుక సొసైటీ ప్రారంభం నుండి అనేక వివాదాలతో ఆలస్యంగా ప్రారంభమైన ఈ ఇసుక రీచ్‌లో అనేక నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. వెంకటాపురం (నూగూరు) మండలంలోని ఆలుబాక, ముత్తారం, మరికాల, మొర్రవానిగూడెం ఇసుక సొసైటీల్లో ఇసుక సేకరణ వేగంగా జరగ్గా ఇక్కడ మాత్రం వివాదాల కారణంగానే సేకరణ ఆలస్యమైంది. కోర్టు వివాదాల నేపధ్యంలో చివరకు పాత కమిటీ స్థానంలో కొత్త కమిటీ ఎన్నుకొని కొండాపురం ఇసుక రీచ్‌లో ఇసుక తవ్వకాలు జరుపుకోవాలని డీసీఓ కార్యాలయం నుండి సొసైటీ సభ్యులకు ఆదేశాలు జారీచేసినా, అవి అమలు కావటంలేదు. కేవలం కొండాపురం ఇసుక సొసైటీ మాత్రమే ఏటూరునాగారం ఐటీడీఏ పరిధిలోకి వచ్చేలా అనుమతులు ఇవ్వటం వెనుక భారీ ఎత్తున తెర వెనుక మంత్రాంగం నడిచిందనే ఆరోపణలు విన్పిస్తున్నాయి. కొండాపురం ఇసుక రీచ్ వ్యవహారంలో జిల్లా స్థాయి అధికారితోపాటు, ఏటూరునాగారం ఐటీడీఏ పీఓ స్థాయిలో భారీ ఎత్తున పైరవీ చేయించుకొని ఇసుక ర్యాంపు నిర్వహించుకోవడానికి అనుమతులు పొందారనే విమర్శలు ఉన్నాయి.



గతంలో పెసా గ్రామసభ నిర్వహణ సమయంలో కొండాపురంలో కోరం లేకపోయినా అప్పటి అధికారులను పక్కన పెట్టి సొసైటీ రిజిస్ట్రేషన్ శాఖకు చెందిన కొందరు సిబ్బంది అన్నీ తామై వ్యవహరించి ఇసుక రీచ్ ప్రారంభానికి సహకరించారనే ఆరోపణలు సైతం ఉన్నాయి. పర్యావరణ అనుమతులు సైతం సమయం పూర్తయిపోయినట్లు విశ్వసనీయ సమాచారం. కేంద్ర పర్యావరణ సాధికారిత సంస్థ నిబంధనల ప్రకారం ప్రతి యేడాది గోదావరిలో ఇసుక సేకరణకు అనుమతులు తప్పకుండా తీసుకోవలసి ఉండగా ఇక్కడ ఆ అనుమతులు లేనట్లు తెలిసింది. 2016వ సంవత్సరంతోటే ఆ అనుమతి పూర్తయినట్లు సమాచారం. అడ్డగోలు అక్రమాలకు పాల్పడుతున్న సదరు ఇసుక కాంట్రాక్టర్లపై అధికారులు ఏమాత్రం చర్యలు తీసుకోకపోగా ఇసుక ర్యాంపు నుండి ఇసుక సేకరణకు నిబంధనలు విరుద్ధంగా భారీ ఎత్తున మొరం తోలకాలు జరిపారు. ఈ వ్యవహారంలో అధికార పార్టీకి చెందిన ఓ ప్రజాప్రతినిధి అన్నీ తానై వ్యవహరిస్తూ ఆ పనులను చేయించారని స్థానికులు ఆరోపిస్తున్నారు. కొండాపురం ఇసుక సొసైటీ వ్యవహారంలో ఆది నుండి వివాదాలు చుట్టుముడుతుండగా, ఆ పంచాయితీలో ఘర్షణలకు దారితీసిన పరిస్థితులు గతంలో అనేకం ఉన్నాయి. శాంతి భద్రతలకు భంగం కలిగించేలా పలు సంఘటనలు ఉన్నాయి. గ్రామం రెండు వర్గాలుగా చీలిపోయి గిరిజనుల మధ్య ఇసుక కాంట్రాక్టర్లు చిచ్చు పెట్టిన సందర్భాలు ఉన్నాయి. ఇసుక రీచ్ ప్రారంభం నుండి సొసైటీ సభ్యులు వ్యవహరిస్తున్న తీరు విమర్శలకు తావిస్తోంది. ఇప్పటి వరకు ఇక్కడి ఇసుకను బయటకు తరలించేందుకు ముగ్గురు రేజింగ్ కాంట్రాక్టర్లు మారారంటే ఈ రీచ్ పరిస్థితి ఏవిధంగా ఉందో అర్థమౌతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఈ ఇసుక సొసైటీ వ్యవహారంపై జిల్లా ఉన్నతాధికారి స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

మురిపించారు.. మరిపించారు

వరంగల్‌రూరల్‌జిల్లాప్రతినిధి,మనంన్యూస్, ప్రభుత్వ,ప్రవేటు సంస్థలు ఏవైనా ఉద్యోగులకు వారానికి సెలవు ఉంటుంది. పని ఒత్తిడి నంచి విరామం పొందడానికి, వ్యక్తిగత పనులు చూసుకునేందుకు వీలుగా సెలవుతో వెసులుబాటు కల్పిస్తారు. శాంతిభద్రతలు పరిరక్షించే పోలీసులకు మాత్రం వారాంతపు సెలవు తీరని కలగానే మిగిలిపోతుంది.ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినకొత్తలో ప్రభుత్వ ఆదేశాల మురకు వారాంతపు సెలవులు అమలు చేశారు. ఎన్నో సంవత్సరాల తరువాత వచ్చిన అవకాశంతో వారంతా ఎంతో సంతోషపడ్డారు. అయితే.. ఆ సంబురం ముణ్నాళ్ల ముచ్చటగానే మారింది.సిబ్బంది కొరతంటూ సెలవు ఇవ్వడం మానేశారు.దీనిపై మనం కథనం... ప్రభుత్వంలో అత్యంత కీలకమైన పోలీసు శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు 24 గంటలు అందుబాటులో ఉండాల్సి ఉంటుంది. అనూహ్య ఘటనలు చోటుచేసుకున్నప్పుడు, దొంగతనాలు, హత్యలు జరిగినప్పుడు వారు ఎంటనే అక్కర్క వాలిపోవాల్సి ఉంటుంది.ఈ బాధ్యతలు చూసుకోవడానికి వరంగల్‌రూరల్‌జిల్లా కమీషనరేట్ పరిధిలో ఉంది. ఒక డిసిపి, ఇద్దరు ఎసీపీ, సిఐలు 10 మందికి పైగా 20కిపైగా ఎస్సైలు, 200 పైగా హోంగార్డులు. 500 మంది పోలీసులు విధులు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర విభజన తరువాత తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పోలీసు శాఖలో సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. నేరాల నియంత్రణకు స్నేహపూర్వక పోలీసింగ్, ప్రతి పోలీస్ ఠాణాకు నూతన వాహనాలు,నిర్వహన ఖర్చుల కింద గ్రామీణ ఠాణాలకు రూ.25 వేల చొపుపన, పట్టణ ఠాణాలకు రూ. 50 వేల చొప్పున విడుదల చేస్తుంది. పోలీసుల సంక్షేమానికి సైతం చర్యలకు ఉపక్రమించింది. 2014 నవంబరు నుంచి వారాంతపు సెలవులను అమలులోకి తీసుకొస్తున్నట్లు స్వయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించారు. ఈ విధానం సరిగ్గా మూడు నెలల పాటు అమలైంది. అనంతరం గతంలోలాగానే ఎత్తేశారు. క్షేత్రస్థాయి సిబ్బంది పలుసార్లు ఉన్నతాధికారుల



దగ్గర ప్రస్తావించినా ఫలితం లేకుండా పోయింది. మానవవనరుల కొరత కారణంగా సెలవులు ఇవ్వలేకపోతున్నామని వారు చెబుతున్నారు. జిల్లాలోని 15 పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది సంఖ్యకు అనుగుణంగా ప్రతివారం ఇద్దరు,ముగ్గరికిసెలవు ఇచ్చేవారు. ఉదాహరణకు ఒక ఠాణాలో ముగ్గరు హెడ్‌కానిస్టేబుల్ ఉంటే రోజు విడిచి రోజు ఒకరికి సెలవు లభించేది. మిగిలిన ఏరోజు విధులకు హాజరయ్యేవారు. శాంతిభద్రతలకు కూడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తలేదు. ముందుగా ఏరోజు ఎవరికి సెలవనేది జాబితా రూపొందించి ఠాణాల్లో అతికించేవారు. దీన్ని అనుసరించి మిగతా ఉద్యోగులు విధులు నిర్వహించేవారు. మూడు నెలలు మాత్రమే అమలు చేసి రద్దు చేశారు. దీంతో పోలీసులు సెలవులను ఇచ్చిన టేట ఇచ్చి సెలవులను లాక్కున్నారని అవేదన వ్యక్తం చేస్తున్నారు. దాంతోపాటు మళ్లీ అమలు చేయాలని పోలీసులు కోరుతున్నారు.

కుటుంబంతో గడిపే సమయం ఉంటుంది...

అన్ని రంగాలోల పనిచేస్తున్న ఉద్యోగులకు మాదిరిగానే పోలీసు శాఖలోనూ సిబ్బంది కుటుంబం ఉంటుంది. వారు పిల్లలతో కాసేపు గడపాలని కోరుకుంటారు. వారిని బయటకు తీసుకెళ్లాల్సి ఉంటుంది. సాధారణ అవసరాలూ తీర్చాల్సి ఉంటుంది.అనారోగ్య సమస్యలు వస్తాయి. వారాంతపు సెలవు లభిస్తే ఇలాంటి వాటికి సమయం కేటాయించుకునే అవకాశం దక్కేది.కొంతవరకు మానసిక ఉపసమనం లభించేది.విధుల్లో ఉన్నప్పుడు నిరంతరం అప్రమత్తంగా పరిస్థితి, కొన్నిసార్లు భోజనం చేస్తున్నప్పుడు కూడా తొందరగా వెళ్లిన సందర్భాలు ఉన్నాయి.

పిల్లలను చూసుకునే వాడిని...

నాకు ఇద్దరు పిల్లలు..ఒకరు హైదరాబాద్‌లో ఇంటర్ చదువుతున్నారు. సెలవులు అమల్లో ఉన్నప్పుడు వారానికి ఒకసారి వెళ్లి వచ్చేవాడిని. పిల్లల బాగోగులు చూసుకునే అవకాశం ఉండేది. ఇప్పుడు పోదామంటే కుదరడం లేదు. సెలవు పెట్టుకుంటే అన్ని సమయాల్లో అనుమతి లభించదు.కుటుంబ సభ్యులు, స్నేహితులతో గడపలేకపోతున్నామనే బాధగా ఉంది. మానసిక ప్రశాంతత తగ్గింది. ప్రభుత్వం ఆలోచించి వారాంతపు సెలవు ఇవ్వాలి

ఓపోలీస్ ఆవేదన..

నేడు కాంగ్రెస్‌పార్టీ కార్యాలయం ప్రారంభం



వేంసూరు , డిసెంబర్ 31, మనం న్యూస్: నేడు కాంగ్రెస పార్టీ కార్యాలయం ప్రారంభమవుతున్నదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగూల్‌మీరా ఆదివారం తెలిపారు. ముందుగా నూతన సంవత్సరర శుభాకాంక్షలు తెలుపుతూ సమాజంలోని అన్ని వర్గాలు సుఖ సంతోషాలతోజీవించాలని, అనుకున్న లక్ష్యాలన్నీ చేరుకోవాలని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా వేంసూరులో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభానికి మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ విచ్చేయుచున్నారన్నారు. కావున పార్టీ కార్యకర్తలు, నాయకులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన తెలిపారు.

సుశీల బీఈడీ కళాశాలలో నూతన సంవత్సర వేడుకలు



సుశీల బీఈడీ కళాశాలలో కేక్ చేస్తున్న కరివేద వెంకటేశ్వరరావు

మధిర, డిసెంబర్ 31,మనం న్యూస్ : మండల పరిధిలోని కృష్ణాపురం గ్రామంలో ఎన్న సుశీల బిఇడి కళాశాలలో ఆదివారం నూతన సంవత్సర వేడుక లను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుశీల విద్యా సంస్థల అధినేత కరివేద వెంకటేశ్వరరావు కేక్ కట్‌చేసి విద్యార్థులకు స్వీట్లు పంచిపెట్టారు. అనం తరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు నూతన సంవత్సరంలో ఉన్నత లక్ష్యా లను ఏర్పాటు చేసుకొని వాటిని సాధించే దిశగా ప్రణాళికలు వేసుకొని ముందుకు సాగాలన్నారు. ఉపాధ్యాయులుగా తమ జీవితాన్ని ప్రారంభించి విద్యా ర్థులకు విలువలతో కూడిన విద్యను బోధిస్తూ వారిని ఉన్నతులు తీర్చిదిద్దాలని కోరారు. ఉపాధ్యాయులే దేశానికి ఉత్తములను అందించే శక్తి ఉందని, ఉపాధ్యా యులుగా ఉన్నతంగా జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దారె లై అశోక్, అధ్యాపకులు ఆర్. శ్రీనివాసరావు, యం.విజయలక్ష్మి, జి. వెంకట ముత్తయ్య, వై. రవి, జె. బాబురావు, చటారి రవికుమార్, జె. మోహన్‌రావు, సూపరింటెండెంట్ సాదినేని పూర్ణచంద్రరావు, సిబ్బంది పాల్గొ న్నారు.

టూవిలర్ మెకానిక్ యూనియన్ సమావేశం

సత్తుపల్లి డిసెంబర్ 31 మనం న్యూస్ (రూ రల్);పట్టణ పరిధిలోని సిద్దా రం రోడ్డులో గల టాలెంట్ స్కూల్‌లో ఆది వారం జరిగిన మెకానిక్ యూనియన్ సమా వేశం లో టూ విలర్ మెకా నిక్ లు పాల్గొన్నారు ఈ కార్యక్రమాని మెకానిక్ యూనియన్ గౌరవ అధ్యక్షులు హకీం,మరియు యూనియన్ అధ్యక్షులు క్రిష్టారె డ్డిలు నిర్వహించినారు ఈ సమావేశంలో ముందుగా శనివారం ఖమ్మంలో జరిగిన జిల్లా యూనియన్‌లో సత్తుపల్లి పట్టణ మొకానిక్ అయిన ప్రసాద్ మేస్త్రి ని జిల్లా కార్యవర్గంలో కార్యదర్శిగా ఎన్నుకోవటంతో సత్తుపల్లి మరియు వివిధ పట్టణాల మెకానిక్‌లు ప్రసాద్ మేస్త్రికి అభినందనలు తెలియజేసారు అనంతరం యూనియన్ అధ్యక్షుడు క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు యూనియన్‌లో సభ్యత్వం కలిగి ఉండాలని అదేవిధంగా మార్చి నెలలో యూనియన్ అన్‌లైన్ రిజిస్ట్రేషన్ అవుతున్నదని కావునా ప్రతి ఒక మెకానిక్ ఆధార్ కార్డు జిరాక్స్ మరి యు ఒక ఫోటో యూనియన్ వారికి అందించాలని ప్రతి నెల యూనియన్ అధ్వర్యంలో జరిగే సమావేశాలకు మెకానిక్ సోదరులంతా తప్పకుండా హజ రవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో మెకానిక్ యూనియన్ ఉపాధ్యక్షులు అజార్,కార్యదర్శి వాహిద్,కార్యదర్శి విరాస్వామి,తాళ్ళూరి భాస్కర్, బాజి,గౌస్, సుబాని ,శ్రీకాంత్.రవికు మార్,మురళి, సత్యం,షం షేర్,అబ్దు లా, నాని,ము రళి పాల్గొన్నారు.

మద్యానికి మళ్లీ రెక్కలు

పాత మద్యం మందుకు కొత్త ధరల కిక్

ఆదాయం పెంచడమే ప్రభుత్వ లక్ష్యం

నర్సంపేట, డిసెంబరు 29 మనం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మద్యం ధరలు ఒక్కసారిగా పెంచడంతో మద్యంప్రియులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మద్యదుకాణాల వ్యాపారులు అధిక ధరలకు అమ్ముతుండగా మరోసారి ప్రభుత్వం కూడా మద్యం ధరలు పెంచడంతో రెండు విధాలుగా ధరలు పెరిగాయని వారు ఆరోపిస్తున్నారు. మద్యం వ్యాపారులు ఏమ్మార్పీ ధరపై పది రూపాయలు పెంచి అమ్ముతుండగా రాష్ట్ర ప్రభుత్వం కూడా మరో పది రూపాయలు పెంచుతున్నట్లు ప్రకటించి ఈ ధరలు గురువారం నుండి అమలులోకి వస్తున్నాయని ప్రకటించింది. దీంతో ఒక బాటిల్‌పై 20 రూపాయలు పెరుగడంతో మద్యం ప్రియులంతా విచారం వ్యక్తం చేస్తూండగా ప్రతిపక్షనాయకులు మాత్రం బంగారు తెలంగాణ కాదని ఇది మద్యం తెలంగాణ అంటున్నారు. ప్రభుత్వం ఖాజానాను పెంచుకునేందుకు మద్యానికి ధర పెంచడంతూ ప్రజాసంక్షేమాన్ని గాలికి వదిలేసిందంటున్నారు. వరంగల్ రూరల్‌జిల్లా నర్సంపేట పట్టణంలోనే 3 బార్లు, 11 మద్యం దుకాణాలకు పర్మిషన్ ఇవ్వడంతో భారీగానే అమ్మకాలు జరుగుతున్నాయి. మూడు బార్లు, 11 మద్యం షాపులతో పాటు సుమారుగా 400 పైగా బెల్ట్‌షాపులను నిర్వహిస్తున్నారు. అంటే తెలంగాణ రాష్ట్రప్రభుత్వం పచ్చితాగుబోతులను తయారు చేస్తుంటున్నారు. గుడుంబాను అరికట్టడంతో బెల్ట్‌షాపులు విచ్చల విడిగా నడుస్తుండటంతో ఎక్సైజ్‌శాఖ అధికారులకు మాత్రం కాసుల పంట కురిపిస్తున్నారు. అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్‌షాపులు వీదికోటి వెలిశారు. గుడుంబా షాపుల కన్న అద్వాన్నంగా ఈ షాపులను నిర్వహించడం జరుగుతుంది. క్వాటర్‌బాటిల్‌పై రూ.10,ఫుల్‌బాటిల్‌పై రూ.30 రూపాయలు పెరిగినట్లుగా వారు పేర్కొన్నారు. వీటితో పాటు బ్రాండిషాపుల యాజమానులు క్వాటర్‌పై పది అధనంగా పెంచి అమ్ముతున్నారు. ఎమ్మార్పీ ధర కన్న అధికంగా పెంచి అమ్మడంతో దానికి రాష్ట్ర ప్రభుత్వం 10 రూపాలయు పెంచింది. దీంతో క్వాటర్ బాటిల్‌పై 20 రూపాయలు పెరిగాయి. ఇక బెల్ట్‌షాపులలో క్వింటర్ ఓసి 130కి అమ్ముతున్నారు. 90 రూపా యల బాటిల్‌పై 40 రూపాయలు అధనంగా తీసుకుంటున్నారు. పెరిగిన ధరతో పోలిస్తే 60 రూపాయలు పెరిగినట్లు దీనిపై అన్ని రకాల సుంకాలను విధిస్తున్నారని, మేము ఎక్కడి నుండి తీసుకొచ్చెదంటూ పెరిగిన ధరలతో క్వాటర్‌బాటిల్‌ను 160 రూపాయలకు అమ్ముతున్నారు.

టిపిలోనే పెరిగిన ధరలు ఉంటాయి : ఎక్సైజ్ సీఐ

రాష్ట్ర ప్రభుత్వం మద్యం ధరలు పెంచడంతో పాత ధరలున్న మద్యం బాటిల్స్‌నే వ్యాపారులకు అందిస్తామని, కొత్త ధరలు రావడానికి కనీసం పది రోజులు పడుతుందని నర్సంపేట ఎక్సైజ్ సీఐ శిరీష తెలిపారు. పాత ధరలు ఉన్న బాటిల్స్‌పై కొత్త ధరలకే వ్యాపారులు అమ్ముతుంటారని తెలిపారు. ఎందుకంటే పాత స్టాకు ఉన్నంత వరకు ఈ పాత ధరలే ఉంటాయని కొత్త సరుకు వచ్చిన తర్వాత కొత్త ధర ముద్రించడం జరుగు తుందన్నారు. పెంచిన ధరలేకు వ్యాపారులకు అందిస్తామని, ట్రాన్స్‌పర్ పర్ పర్మిట్(టిపీ)పై ధర పెంచి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎట్టి పరిస్థితుల్లోను ఎమ్మార్పీ ధర కన్న అధిక ధరలకు మద్యం అమ్మితే వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

సంగెంలో

- **విచ్చలవిడిగా బెల్ట్‌షాపుల దందా**
- **అధిక ధరలకు మద్యం విక్రయాలు**
- **పట్టించుకోని ఎక్సైజ్, పోలీసులు**

సంగెం, డిసెంబర్ 29, మనంన్యూస్: మండలంలోని పలు గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్ట్‌షాపులు నిర్వహిస్తున్నా ఎక్సైజ్ అధికారులు, పోలీసులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. బెల్ట్‌షాపు నిర్వాహకులు ఎమ్మార్పీ కంటే అధిక మొత్తంలో మద్యాన్ని విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈ తతంగం జరుగుతున్నా అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. ఓ పక్క గుడుంబాను నియంత్రిస్తున్న అధికారులు ఆయా గ్రామాలలో అక్రమంగా పుట్టగొడుగుల్లా వెలసిన బెల్ట్‌షాపులను నియంత్రించలేకపోతున్నారు. దీంతో మద్యానికి అలవాటుపడ్డ సామాన్యుడు పొద్దంతా కాయకష్టం చేసి రాత్రి పూట తప్పని పరిస్థితుల్లో సేదతీరేందుకు బెల్ట్‌షాపుల వైపు వెళుతున్నాడు. చేసేది లేక అధిక ధరలు చెల్లించి మద్యాన్ని సేవిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి గ్రామాల్లోని బెల్ట్‌షాపులను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

క్రిస్టియన్లకు రాష్ట్రంలో సముచితస్థానం కల్పనలో ప్రభుత్వం విఫలం

- **ప్రతి జిల్లాకు క్రిస్టియన్ భవన్ నిర్మించాలి**
- **ఫాస్టర్ల పిల్లలకు ఉచిత విద్య అందించాలి**
- **ఫాస్టర్లకు గౌరవ వేతనం చెల్లించాలి**
- **తెలంగాణ క్రిస్టియన్ జెఎసి రాష్ట్ర ఛైర్మన్ జిలుకర రవికుమార్**



కొడకండ్ల, డిసెంబరు 31, మనంన్యూస్: రాష్ట్రం కోసం జరుగుతున్న ఉద్యమంలో తెలంగాణ క్రిస్టియన్ జెఎసి ప్రత్యేక పాత్ర పోషించి రాష్ట్రంలో ఉన్న అందరూ క్రిస్టియన్లను ఏకతాటిపైకి తెచ్చి రాష్ట్రం వచ్చే వరకు సకలజనుల సమ్మె మొదలు కుని, సకల జనభేరి వరకు ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న విషయాన్ని గుర్తుచేస్తూ రాష్ట్రం వచ్చిన తరువాత క్రిస్టియన్లకు రాష్ట్రంలో సముచిత స్థానం దక్కలేదని తెలంగాణ క్రిస్టియన్ జెఎసి రాష్ట్ర చైర్మన్ జిలుకర రవికుమార్ అన్నారు. ఆదివారం జన గామ జిల్లాలోని కొడకండ్ల మండలంలో క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం క్రిస్టియన్లకు సముచితస్థానం కల్పించాలని, అందుకు ఒక ప్రత్యేకమైన చట్టం తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రతి జిల్లాలో ఒక క్రిస్టియన్ భవనాన్ని నిర్మించాలని, తెలంగాణ ఉద్యమంలో ఉన్నప్పుడు రాష్ట్రం వస్తే అందరు క్రిస్టియన్లకు మేలు జరుగుతుందని ఆశతో చురుకుగా పాల్గొన్నామని గుర్తుచేశారు. రాష్ట్రం వచ్చి మూడున్నర సంవత్సర పరిపాలన కొనసాగుతున్నా క్రిస్టియన్లకు ప్రభుత్వం చేసిందేమి లేదని విమర్శించారు. రాష్ట్రంలో 24853మంది ఫాస్టర్లు, వారి పిల్లలకు ఉచిత విద్యను అందించాలని, చర్చి నిర్మాణం కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని, హిందు పూజారులు, ముస్లింలకు ఏ విధంగా వేతనాలు చెల్లిస్తున్నారో అదే విధంగా ఫాస్టర్లకు కూడా గౌరవ వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం క్రిస్టియన్లకు ఆరుశాతం రిజర్వేషన్ అమలు చేయాలని కోరగా 3శాతం రిజర్వేషన్ ప్రకటించినప్పటికీ ఇప్పటికీ ఆ జిఓ అమలుకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో క్రిస్టియన్ భవన్‌ను మూడుచోట్ల శంకుస్థాపన చేసినా ఫలితం లేకుండా పోయిందని అన్నారు. ప్రభుత్వం ఆ విషయంపై మరోసారి ఆలోచించాలని కోరారు. బట్టల కోసం ఉద్యమంలో పాల్గొనలేదని, బతుకులు మారుతాయనే ఉద్దేశ్యంతోనే ఉద్యమంలో పాల్గొన్నామని తెలిపారు. క్రి స్మస్ సందర్భంగా కొన్ని మండలాల్లో బతుకమ్మ చీరలు పంచి ప్రభుత్వ అధికారులు చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. వచ్చే నెలలో క్రైస్తవుల మహాసభలను ఏర్పాటు చేస్తున్నట్లు ఈ సభ ద్వారా క్రిస్టియన్ల కార్యాచరణ వెల్లడిస్తారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర కన్వీనర్ జన్ను ఇర్మియా, రాష్ట్ర కో చైర్మన్ సారయ్య, కో కన్వీనర్ జాన్, కోఆర్డినేటర్ రమేష్‌పాల్, అధికార ప్రతినిధి రత్నరాజ్, ఎం.రాజు, రమేష్, జాషువా, చిన్న తదితరులు పాల్గొన్నారు.

ఆకస్మిక తనిఖీ నిర్వహించిన జిల్లా ఎక్సైజ్‌శాఖ అధికారులు

దుగ్గొండి, డిసెంబర్ 31, మనం న్యూస్ : మండలంలోని గిర్నిబావిలోగల లక్ష్మీనరసింహస్వామి వైన్స్‌షాపును వరంగల్ రూరల్ జిల్లా ఎక్సైజ్ అధికారులు ఆదివారం రాత్రి 7 :00 ల సమయంలో ఆకస్మికంగా తనిఖీచేపట్టారు. ఈసందర్భంగా ప్రభుత్వం సూచించిన యంఆర్‌పి ధరలకు మద్యం విక్రయిస్తున్నారా తేదా అని ఆరాతీసారు.వైన్స్‌ముందు గుంపులుగుంపులుగా ఉండకూడదని వైన్స్ విక్రయదారులను హెచ్చరించారు.ఎక్సైజ్‌శాఖ నిర్ణయించిన సమయపాలనను పాటించాలని అన్నారు. థర్టీఫస్ట్, నూతనసంవత్సర వేడుకలను ప్రజలు చేసుకుంటున్నదాన్ని ఆసరగా తీసుకుని రాత్రిసమయంలో మద్యం విక్రయాలకు ఎక్కువ సమయం కేటాయించి యంఆర్‌పి ధరలకంటే అధికధరలకు విక్రయించినట్లుగా సమాచారంతెలిస్తే మాత్రం వైన్స్‌షాపును సీజ్‌చేయడం జరుగుతుందని ఎక్సైజ్‌శాఖ అధికారులు హెచ్చరించారు.



యంఆర్‌పి ధరలపై ఆరాతీస్తున్న జిల్లా ఎక్సైజ్ అధికారి

వరంగల్ గ్రామీణం

రైతన్నకు కొత్తసంవత్సరం కొత్తకానుక...

వరంగల్‌రూరల్‌జిల్లాప్రతినిధి,మనంన్యూస్; తెలంగాణ రైతాంగానికి మంచి రోజులు రానున్నాయి. వారి విద్యుత్ కష్టాలకు చెక్ పెడుతూ మరో కీలక నిర్ణయం తీసుకుంది. సర్కార్ అర్ధరాత్రి నుంచి వ్యవసాయానికి 24 గంటల నిరంతర ఉచిత విద్యుత్ సర ఫరాకు ఏర్పాట్లు చేసేసింది. ఈ పథకాన్ని అన్నదాతకు కొత్త సంవత్సరపు కానుకగా ప్రభుత్వం ప్రచారం చేసుకుంది. దీంతో అన్నదాత కళ్లల్లో కొత్త మెరుపులు కనిపిస్తున్నాయి. ప్రగతిపథంలో దూసుకెళ్తున్న తెలంగాణ ప్రభుత్వం మరో కీలక అడుగువేయనుంది. దేశంలోనే తొలిసారిగా వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరాకు ఏర్పాట్లు పూర్తి చేసింది. అర్ధరాత్రి నుంచే సాగుకు నిరంతరం కరెంటు ఇస్తుంది.కొత్త ఏడాది సందర్భంగా సరికొత్త నిర్ణయం తెలంగాణ ప్రభుత్వం తీసుకుంది. రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తూ 24 గంటల విద్యుత్ అందించనుంది. ముఖ్యమంత్రి కెసీఆర్ ఆదేశాలతో 12 గంటల 1 నిమిషాల నుంచి సరఫరా ప్రారంభించి రైతాంగానికి నూతన సంవత్సర కానుక ఇస్తున్నారు అధికారులు..జిల్లా వ్యాప్తంగా సుమారు 60 వేల ఉన్న పంపుసెట్లకు 24 గంటల పాటు నిరంతరాయంగా వి



ద్యుత్ సరఫరా చేయడానికి ఏర్పాట్లు జరిగిపోయాయి. 24 గంటల నిరంతర విద్యుత్ ఇవ్వడం ద్వారా ఏర్పడే డిమాండ్‌ను ముందుగానే అంచనా వేసిన విద్యుత్ సంస్థలు అందుకు కావల్సిన విద్యుత్‌ను సమకూర్చుకోవ డానికి వ్యూహం ఖరారు చేశాయి. జిల్లా విద్యుత్ అధికారులు పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ సమావేశాలు నిర్వహించారు. విద్యుత్ సరఫరా వల్ల పడే లోడ్‌లు, ఎక్కువ లోడ్‌లు వచ్చినప్పుడు అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు. మార్చి నాటికి 11వేల మెగావాట్లకు పైగా డిమాండ్ వస్తుందని అంచనా వేశారు. దానికి తగినట్లు విద్యుత్‌ను సమకూర్చడానికి ఏర్పాట్లుచేశారు. పంపిణీ. సరఫరా వ్యవస్థలు సక్రమంగా నడిచేటట్లు చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేశారు.ఎక్కడ ఏ చిన్న సమస్య వచ్చినా తమకు తెలియజేయాలని, అన్ని మండలాల అధికారులు అప్రమత్తగా ఉండి, ఎప్పటికప్పుడు పరిస్థితిని అంచనా వేయాలని స్పష్టమైన సూచనలు ఇచ్చారు.

ఆనందంలో రైతులు...

రాష్ట్ర ప్రభుత్వం 24 గంటల విద్యుత్‌ను ప్రవేశపెట్టడంతో అన్నదాతలకు అనందాలకు అవదులు లేకుండా పోయాయి. గతంలో కరెంట్ ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియక పోవడంతో రైతులు తికమకపడేవారు. ఇప్పుడు 24 గంటల కరెంట్‌తో నిత్యం వ్యవసాయపనులు చేసుకునేందుకు వీలుగా ఉంది. అంతేగాక రాత్రి వేళల్లో వ్యవసాయబావుల వద్దకు పోయో పరిస్థితి లేదంటూ రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలి



నర్సంపేట, డిసెంబరు 31 మనం న్యూస్ : ఎస్సీ వర్గీకరణ కోసం అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెల్లాలని ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి కల్లెపల్లి ప్రణయదీప్‌మాదిగ డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ ఎంఇఎఫ్ ముఖ్యనాయకుల సమావేశాన్ని అధివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మందకృష్ణపై తప్పుడు ఆరోపణలు చేస్తున్న కడియం శ్రీహరి అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెల్లి టిఆర్ఎస్ ప్రభుత్వం చిత్తశుద్ధిని చాటుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. జనవరి 15 వరకు మంద కృష్ణ చేపడుతున్న నిరహారదీక్షకు కార్యకర్తలు ఆధికసంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ ఆనంద్, తడుగుల విజయ్,కొమ్ముల సతీష్, బిర్రు సంజీవ, సాల్మన్, బాబు, వేల్పుగొండ రాజు, నరేష్, రాజేష్, కొమురయ్య, మహేందర్‌లు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శిగా గిరగాని



సురేష్,



శ్రీనివాస్

నెక్కొండ, డిసెంబరు 31,మనంన్యూస్; జాతీయ బిసి సంక్షేమ సంఘం రూరల్ జిల్లా ఉపాద్యాక్షులుగా కారింగుల సురేష్, కార్యదర్శిగా గిరగాని శ్రీనివాస్‌లను నియమించినట్లు సంఘం జిల్లా అధ్యక్షులు పూజారి సాంబయ్య ఆదివారం తెలిపారు. మండలంలో బిసి ఐక్యత కోసం చేస్తున్న కృషిని గుర్తించి జిల్లాకమిటిలో ప్రధాన్యత ఇచ్చామన్నారు. అగ్రవ ర్ణ కులాల దోపిడికి గురవుతున్న బిసిలను అగ్రభాగాన నిలిపేందుకు చేస్తున్న కృషిలో భాగంగా కమిటీలను బలోపేతం చేస్తామని అన్నారు. బిసిలందరూ ప్రభుత్వం ప్రవేవపెడుతున్న సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలన్నారు. అంతేగాకుండా బిసి రిజేర్వేషన్ల ప్రభుత్వాలపై ఉద్యమం చేయావల్సిన అవసరం ఉందన్నారు. ఈసందర్బంగాసురేష్, శ్రీనివాస్ మాట్లాడుతు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయకుండా బిసి సంక్షేమం కోసం పాటుపడుతామని అన్నారు. తమ నియామానికి సహకరించిన సంఘం జాతీయ కార్యదర్శికోల జనార్ధన్. సోషల్ డెమోక్రసి రాష్ట్ర జెఎసి ఉపాధ్యక్షులు బండారి రవీందర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

వాసవిక్లబ్ అధ్యక్షుల ఎన్నిక



ఖానాపురం, డిసెంబర్ 31, మనం న్యూస్: మండలవాసవి క్లబ్ అధ్యక్షునిగా కొత్త నాగవెంకట సురేష్‌ను ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ప్రొద్దుటూరి వాసును కార్యదర్శిగా , కోశాదికారి శంకరయ్యలతో పాటు డివిజన్ కోఆర్డినే టర్‌గా ఊట్కూరి సాంబయ్య, జిల్లా కోఆర్డినేటర్‌గా వెంకటేశ్వర్లు , గౌరవ అద్యక్షునిగా శ్రీనివాస్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈఎన్ని కను జోన్ చైర్మన్ మల్యాల వినయ్,వనిత క్లబ్ అద్యక్షురాలిగా రమ్య, కార్యదర్శిగా వరలక్ష్మిలను ఎన్నుకున్నారు. డివిజన్ కోఆర్డినేటర్‌గా సాంబయ్య, జిల్లా కోఆర్డినేటర్‌గా కర్నాటి వెంకటేశ్వర్లు, గౌరవ అద్యక్షు డు శ్రీనివాస్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్బంగా వెంక టేశ్వర్లును ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో గుండా ప్రకాశ్, తాళ్లపెల్లి వాసుదేవ్, మాజి అద్యక్షుడు సాంబయ్య, లు పాల్గొన్నారు.

పాకాల సరస్సులో అయ్యప్ప జలక్రీడలు, జలాబిషేకాలు



జలక్రీడల కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ, తదితరులు

ఖానాపురం, డిసెంబరు 31, మనం న్యూస్: ప్రపంచంలో పేరు ప్రతిష్టలు గాంచిన పాకాల సరస్సులో అయ్యప్ప స్వామి వేణు, వీరంనేని సగర్‌రావు ఆద్వర్యంలో కనీవినీ ఎరుగని రీతిలో అయ్యప్పస్వామి జలక్రీడలను, జలక్రీడలను నిర్వహించారు. అనంతరం అయ్యప్పస్వామికి భారీపూజలు నిర్వహించి అయ్యప్ప జలక్రీడలలో మండల ఎంపిపి తక్కళ్లపెల్లి రవిందర్‌రావు, జెడ్పిటిసి ఎడ్ల జగన్‌మోహన్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టి అద్యక్షుడు శాఖమూరి హరిబాబు, సర్పంచ్ తక్కళ్లపల్లి రమేష్‌తో పాటు తదితర అయ్యప్పస్వాములు పాల్గొని ఘనంగా అయ్యప్పస్వామి జలక్రీడలు నిర్వహించారు. గురుస్వామి అయ్యప్ప భక్తులకు తీర్ధప్రసాదాలు అందించారు. ఈసందర్బంగా గురుస్వామి మాట్లాడుతూ అయ్యప్పస్వామికి జలాభిషేకాలు చేయడం వాతావరణం అనుకూలించి వర్షాలు సమృద్ధిగా పడి పంటలు బాగా పండుతాయని, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉంటారని అన్నారు. ఈకార్యక్రమంలో స్వాములు డిఎస్ మూర్తి, సౌభాగ్యవతి, సంజీవరావు, వేణులతో పాటు డివిజన్ అయ్యప్పస్వాములు పాల్గొన్నారు.

డ్రంకండ్ డ్రైవ్‌ను చేపట్టిన పోలీసులు



దుగ్గొండి, డిసెంబరు 31, మనం న్యూస్ : తర్టీఫస్ట్,నూతనసంవత్సర వేడుకలను పురస్కరించుకొంటున్న సందర్బంగా అట్టి నూతన సంవత్సర వేడుకలల్లో ఏలాంటి అపశృతులు దొర్లకుండా చూసుకునేందుకు పోలీసులు తమ డేగ కళ్లతో డ్రంక్ అండ్‌డ్రైవ్ కార్యక్రమాన్ని రాత్రి తెల్లవార్లు విస్తృతంగా చేపట్టారు. పోలీసులు ఇదివరకే డ్రంక్‌అండ్ డ్రైవ్ కార్యక్రమాన్ని గూర్చి నూతన సంవత్సర వేడుకల గూర్చి సంబందిత ప్రసాదసాదనాలతో ప్రజలకు ముందస్తు అవగాహన చేపట్టడంమూలాన తర్టీఫస్ట్ నూతనసంవత్సర వేడుకలు ప్రశాంతవాతావరణంలో జరిగాయి ఇందుకు దుగ్గొండి ఫోలీసులు ఎంతో వోర్పునేర్పుతో వ్యహరించి నూతన సంవత్సర వేడుకలని సుఖాంతం చేస్తున్నారు.యువకులు సైతంపోలీసులు చేపట్టిన అవగాహణ కార్యక్రమాన్ని ఆచరనలోకితీసుకుని ఎంతో క్రమశిక్షణతో కూడిన తర్టీఫస్ట్ నూతనసంవత్సర వేడుకలను చేపట్టారు. ఈకార్యక్రమంలో ఎస్సై ఊరడి.భాసక్కర్‌రెడ్డి, శ్రీనువాస్ దేవేందర్ పాల్గొన్నారు.

పెద్ది సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరికలు



పార్టిలో చేరిన వారితో పెద్ది

నల్లబెల్లి డిసెంబరు 31 మనం న్యూస్: మండలంలోని బొల్లేనిపల్లి, ఆర్యానపల్లి,రామతీర్ధం, బిల్లానాయక్ తండ, శనిగరం గ్రామాలలో ఆదివారం నిర్వహించిన రెండో విడత పల్లేప్రగతి కార్యక్రమానికి వచ్చిన రాష్ట్ర సివిల్ సప్లై కార్పోరేషన్ చైర్మన్ పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో ఆర్యానపల్లి యంపిటిసి సభ్యురాలు మాలోతు సంధ్యరాణి ప్రతాప్ సింగ్ లతో పాటు వివిద పార్టిలకు చేందిన 200 మంది కార్యకర్తలు టిఆర్ఎస్ పార్టిలో చేరారు.ఈసందర్బంగా పెద్ది మాట్లాడుతు రాష్ట్రంలో కేసిఆర్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్దిని చూసి పార్టిలో చేరుతున్న కార్యకర్తలను అన్ని విధాలుగా ఆదుకుంటానన్నారు.ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమపథకాలను అందరు వినియోగించుకోవాలన్నారు. సాధ్యమైనంత వరకు గ్రామాలలో ఉన్న సమస్యలను తిర్చీ,అన్నివిధలుగా గ్రామాలను అభివృద్ధి చేయడమే పల్లేప్రగతి ప్రధాన ఉద్దేశమన్నారు.ఈకార్యక్రమంలో స్థానిక యంపిపి సారంగా పాణి,వైస్ యంపిపి రాజేశ్వర్ రావు,టిఆర్ఎస్ మండల పార్టి అధ్యక్షుడు ఊడుగుల ప్రవీణ్ గౌడ్,సట్ల శ్రీనివాస్,సర్పంచ్‌లు కొటిలింగా చారి,చేరాలు,పులి సంతోష్,మామిండ్ల మోహన్ రెడ్డి,అందె శ్రీనివాస్, నరహరి,చక్రపాణి తదితరులు పాల్గోన్నారు.

దుగ్గొండిలో

పల్లె ప్రగతికి వచ్చిన పెద్ది

అన్నివర్గాల ప్రజలను పార్టీలకతీతంగా అన్నివిదాలా అభివృద్దిని పర్చి అండగా ఉండేందకు రెండవ ధఫా మండలానికి రాష్ట్రసివిల్‌సప్లై చైర్మన్ పెద్ది.సుధర్శన్‌రెడ్డి నేడు పల్లెప్రగతి బాను పడుతున్నారని టిఆర్‌యస్ మండపార్టీ అధ్యక్షుడు ఆకుల శ్రీనువాస్,సీనియర్ ముఖ్యనాయకులు పొన్నం. మొగిలి ఆదివారం ఒక ప్రకటనలో (మనం న్యూస్)కి తెలిపారు. తిమ్మంపేట, మహ్మదాపురం, మర్రిపల్లి,ఛలపర్తి,జీడికల్,నారాయణతండా,గ్రామాల్లో పల్లె ప్రగతి బాట పడుతున్నందునా ప్రజలందరు గ్రామాల్లోనే ఉండి వారి సమస్యలను పెద్దికి విన్నవించుకోవాలని తెలిపారు.టిఆర్‌యస్ కార్యకర్తలు బారీఎత్తున తరలిరావాలని వారు పిలుపునిచ్చారు.

టీఆర్ఎస్ గ్రామ కమిటీ ఎన్నిక

ఖానాపురం, డిసెంబరు 31, మనం న్యూస్: మండలంలోని బుదరావుపేట గ్రామ టిఆర్ఎస్ నూతన కమిటీని పార్టి ఎన్నికల పరిశీలకుడు కుంచారపు వెంకట్‌రెడ్డి ఆద్వర్యంలో ఆదివారం ఎన్నుకున్నట్లు తెలిపారు. గ్రామపార్టి అద్యక్షునిగా కాస ప్రవీణ్, ప్రదాన కార్యదర్శిగా సింగు సుదాకర్, కార్యదర్శిగా నారగోని రమేష్, కోశాదికారిగా ఎస్‌కె.ఇక్బాల్‌తో పాటు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు అబ్జల్, భగవంతరెడ్డి, సురేష్, లక్ష్మణ్, శ్రీనుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

దత్తత ఉత్తదేనా...?

- వర్ధన్నపేటపై పాలకుల పట్టింపు కరువు
- పడకేసిన పారిశుద్ధ్యం
- నిత్యం దర్శనమిస్తున్న చెత్త
- విధుల్లో అధికారుల విఫలం

ప్రభుత్వాలు మారినా...వర్ధన్నపేట దుస్థితి మాత్రం మారడం లేదు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. పాలకుల అలసత్వం, అధికారుల నిర్లక్ష్యం వెరసి వర్ధన్నపేట అభివృద్ధి నత్తనడక నడుస్తోంది. పేరుమోసిన నాయకులు ఎందరో ఉన్నప్పటికీ ఫలితం ఏమాత్రం లేదు. చరిత్రను సృష్టిరచగల శక్తిసామర్థ్యాలు కలిగిన వారున్నప్పటికీ వర్ధన్నపేట నియోజకవర్గాన్ని పట్టించుకోకపోవడం గమన్హాం. గత ప్రభుత్వాల మాదిరిగానే నేటి పాలకులు సైతం పేరుప్రఖ్యాతలు పెంచుకుంటు వర్ధన్నపేటను అనాధగా వదిలేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వ పాలనలో అభివృద్ధి చెందుతుందని కలలుకన్న నియోజకవర్గ ప్రజల ఆశలు నిరాశగా మిగిలిపోయాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నియోజకవర్గం అభివృద్ధి, పథకాల పేరుతో పేరుమోసిన కొంతమంది నాయకులు తమ చాకచక్యాన్ని ఉపయోగించి ఉన్నత ప్రజాప్రతినిధులతో మమేకమై తమ సొంత మండలాలకు అట్టి నిధులను మళ్ళిస్తూ గ్రామాలను సైతం మండలాలుగా తీర్చిదిద్దుకుని తమ ఉనికిని చాటుకుంటున్నారు. మరి కొంతమంది నాయకులు తమ మండాలానికే నిధులు కావాలని క్షేత్రస్థాయిలో అభివృద్ధి దిశగా అడుగులీడుతున్నారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కాగా వర్ధన్నపేట మాత్రం అమృతనానికి ఆమెడదూరంలో నిలిచింది. మాటలతో పబ్బంగడుపుతూ తమతమ స్వలాభంకోసం ఆశిస్తూ అభివృద్ధిని కాస్త ఆమెడదూరంలో ఉంచుతున్నారు. తమనాయకుడే అభివృద్ధి చేశాడని చెప్పుకోవడమే కానీ అభివృద్ధి కంటికి కానరాని విధంగా ఉండటం గమనార్హం. వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే దత్తత తీసుకున్నట్లు ప్రకటించినప్పటికీ ఏండ్లు గడిచినా తద్దత తీసుకున్న కేంద్రాన్ని అభివృద్ధి చేయడంలో ఎలాంటి పురోగతి లేకపోవడం గమనార్హం. స్థానిక ఎమ్మెల్యే ఇచ్చిన దత్తత హామీ నేరవేరకపోవడంతో స్థానికంగా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. గత నాయకుల మాదిరిగానే ప్రస్తుత ఎమ్మెల్యే సైతం ముందుకు సాగుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పేరు గొప్ప ఊరు దదిబ్బ అన్న చందంగా స్థానిక ఎమ్మెల్యే ఏదో చేస్తున్నారనే పేరు తప్ప చేసిందేమీ లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.



వర్ధన్నపేట బస్టాండ్ ఏరియా

అలుముకున్న పారిశుద్యం...

వర్దన్నపేటలోఅబివ్రుద్దిలో భాగంగా ఆర్భాటంతో గ్రామజ్యోతి,గ్రామఅబీవ్రుద్దిసమన్వయకమిటీలాంటి అనేక కమిటీలను ఏర్పాటు చేసినప్పటికీ ఏమూలన చూసినా సైడ్డ్రైనేజీ,ప్లాస్టిక్ కవర్లు,చికెన్ సెంటర్లలో వెలువడుతున్న చెత్తచెదారం మండలకేంద్రంలో దర్శనమిస్తున్నాయి.పారిశుద్య కమిటీలకు సంబందిత అధికారుల అలసత్వంతో కాలనీ వాసులు నిత్యం రద్దీగా తిరుగు ప్రదేషంలో, ప్రధాణరహాధారిపై స్దానిక ఆకేరువాగుపై నిర్మించిన వంతెన ముందే చెత్త,చెదారం వేయడంతో నిత్యం ప్రయాణీస్తున్న ప్రయానికులకు, పాధచారులకు దుర్వాసనలు వెలువడుతుండగా ఛీఛీ...కంపు అంటూ ముక్కుమూసుకు వెలుతున్నారు.

వామ్మో ఈ బస్టాండ్...

నియోజకవర్గ కేంద్రంలోని నిత్యంప్రజల సందడితో ప్రయాణీకుల కోసం గతంలో నిర్మించిన బస్టాండ్‌లో అన్నీ అవకతవకలే...అందుంబాటులో సంబందిత అధికారులు లేకపోవడంతో బస్టాండ్ ఆవరణంలో మలవిసర్జన ఆరుబైటే చేయడంతో దుర్వాసనలకు నిలయంగా మారింది. ప్రయాణీకులకు అందుభాటులో వుండి సలహాలు సూచనలు ఇచ్చేవారు కరువైనారు.అదే అదునుగా తీసుకున్న సంబందిత అధికారులు స్దానికంగా లేకపోవడం ప్రధాణ కారణంగా మారింది.



చెత్తచేదారంతో రోడ్లు

మృతుని కుటుంబానికి రైస్ పంపిణీ



ఖానాపురం, డిసెంబరు 31, మనం న్యూస్: మండలంలోని ధర్మారావుపేట గ్రామానికి చెందిన టిఆర్ఎస్ ముఖ్య కార్యకర్త తక్కళ్లపల్లి పుల్లయ్య ఇటీవల మృతిచెందగా మృతుని కుటుంబానికి రాష్టసివిల్ సప్లై చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి క్వింటా బియ్యంను గ్రామా పార్టి అద్యక్షుడు కత్తాల వెంకటేశ్వర్‌రావు, కార్యదర్శి తిరుమల సత్యంలు మృతుని కుటుంబానికి ఆదివారం అందచేశారు. ఈకార్యక్రమంలో ఎల్లయ్య, రాంకోటి, బండి ప్రవీణ్, బోడ దేదవేందర్, ప్రభాకర్, సమ్మయ్య, సోమయ్య తదతరులు పాల్గొన్నారు.

మహిళ పొదుపు సంఘం న్యూ ఇయర్ వేడుకలు

నర్సంపేట, డిసెంబరు 31 మనం న్యూస్ : నర్సంపేట పట్టణంలోని నర్మద మహిళా పొదుపు సంఘంలో ఆదివారం న్యూఇయర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. 1995 నెలకొల్పిన ఈ మహిళా సంఘం అంచలంచలుగా అభివృద్ధి చెందడంతో అదివారం కేక్‌ను కట్ చేసి న్యూఇయర్ వేడుకలను నిర్వహించారు. సంఘ సమావేశంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కేక్‌కట్ చేసి అందరికి పంచారు. ఈకార్యక్రమంలో తోట సరోజన,జ్యోతి, భారతి, పుష్పలీల వెంకటలక్ష్మి, సమ్మక్క, రజిత, అరుణ, ఐలమ్మలతో పాటు పలువురు పాల్గొన్నారు.



ఫిల్టర్ ట్యాంక్‌లో నీరు పోయించరా ?

ఖానాపురం, డిసెంబరు 31, మనం న్యూస్: మండలకేంద్రంలోని మండలానికి వెళ్లే రహాదారి వెంట ఉన్న ఫిల్టర్ ట్యాంకుకు ఫిల్టర్ నీళ్లు రాక కొన్ని నెలలు గడుస్తున్నాయని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈసందర్భంగా మనం విలేఖరుతో వారు మాట్లాడుతూ ఫిల్టర్ నీళ్లు రాక నెలలు గడిచినా ప్రజాప్రతినిదులు, అదికారులు పట్టించుకోకపోవడం నిత్యం మండల కార్యాలయాలకు, తహసిల్దార్ కార్యాలయాలకు వెళ్తున్నా కూడా మంచినీటి ట్యాంకును పట్టించుకోకపోవడం దురదృష్టకరమన్నారు. ఇప్పటికైనా అదికారులు స్పందించి తక్షణమే ఫిల్టర్ ట్యాంకు నీరు అందించేలా అదికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

వరంగల్ గ్రామీణం

పాత సంవత్సరానికి వీడ్కోలు

- చేతిలో దారాలపై బెలూన్స్ ఆకారంలో 2018
- విచిత్రకళలతో హాపీన్యూయర్ తెలుపుతున్న చిత్రకారుడు



దుగ్గొండి, డిసెంబరు 31, మనం న్యూస్ : నూతనసంవత్సర వేడుకలను వివిదరకాల హోయలొలికే చిత్రాలతో రెడిమెడ్‌గా తయారుచేసిన గ్రీటింగ్స్ ధ్వారా, వాట్సఫ్‌లద్వారా,ఫేస్‌భుక్‌లధ్వారా పంచుకునే వర్తమానకాలంలోని ఈరోజుల్లో ఓల్డీస్ గోల్డ్ అనేరీతిలో తనకున్న నైపున్నతగల చిత్రకళను సమయం సందర్భం వచ్చినప్పుడల్లా ఏదో ఒక వినూత్నమైన రీతిలో చిత్రలేకనాన్ని గీసి ఔరా అనిపించుకోవడం విచిత్ర కళాకారుడైన మన్నెబాబుకు వెనెతో పెట్టిన విద్యనే మరి. ఆదివారం మండలంలోని అడ్వీరరంగాపురం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయునిగా బోదన చేస్తున్న మన్నెబాబు తనచిత్రాలను గీసే కుంచెకి మన్నెమాల అనే నామకరణంచేసి ఔరా అనిపించే విదంగా చిత్రాన్ని గొలిపేవిదంగా ఎన్నో విచిత్రమైన చిత్రాలను అతని కుంచెతో గీసి తెలుగుదనాన్ని ఉట్టిపడేలా చేస్తున్నాడు.ఈసందర్భంగా నూతన సంత్సర వేడుకలకై మన్నెబాబు గీసిన విచిత్రాన్నిగొలిపే చిత్రమైన విష్యూ హాఫీన్యూయర్ 2018 నూతన సంవత్సరం తెలిపేవిధంగా చేతిలో బెలూన్స్,ఇంకోచేతిలో చెత్తిరి పట్టుకుని తెలిగింటి అమ్మాయి నడుస్తున్న ఆకారంలో కనిపిస్తున్న వింతయిన చిత్రం (మనం న్యూస్) కెమమెరాకు చిక్కింది. ఈచిత్రాన్ని ఇంకాచూడనివారు చూసి వారెవ్వా..ఔర..ఔర..అని అనుకోవాల్సిందేమరి.

నర్సంపేటలో

, డిసెంబర్ 31 మనం న్యూస్ : కొత్త సంవత్సరం వేడకలను ఘనంగా నిర్వహించడానికి యువత సర్వం సిద్ధం చేసుకుంది. మందు విందులతో పాత సంవత్సరానికి వీడ్కోలు, కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకడానికి మందుతో పాటు చికెన్,మటన్‌తో వంటకాలను సిద్ధం చేసుకున్నారు. ఆదివారం ఉదయం నుండే పలువురు యువకులు న్యూ ఇయర్‌వేడుకలను జరుపుకుంటున్నారు. నర్సంపేట డివిజన్‌లోని వివిధ మండలాల్లోని యువతతో పాటు నాయకులు, విద్యార్థులు సైతం ఈ వేడుకలను ఘనంగా నిర్వహించడానికి సర్వం సిద్ధం చేసుకుంటున్నారు. ఇప్పటికే కళాశాలలు, పాఠశాలలో విద్యార్థిలోకం న్యూఇయర్ వేడుకల్లో మునిగి తేలుతుంది. నర్సంపేట పట్టణంలోని బ్రాంది షాపులు, బార్‌లన్ని సుందరంగా తయారు చేశారు. దీంతో మందు ప్రియులను ఆకర్షించడం కోసం వివిధ రకాలు డిస్కౌంట్‌లను ఏర్పాటు చేశారు. దీంతో మందుప్రియులంతా అకర్షితులవుతున్నారు.

కాకతీయ కళాశాలలో 2018 వేడుకలు :

నర్సంపేటపట్టణంలోని కాకతీయ గ్రాడ్యుయేట్స్ జూనియర్ కళాశాలలో అధివారం వెల్‌కం2018ఆకారంలో విద్యార్థులు కూర్చుని 2018కి స్వాగతం పలికారు. ఈ ఏడాది కళాశాలలో మంచి ఫలితాలను విద్యార్థులు సాధించాలని ఆకాంక్షిస్తున్నట్లు కళాశాల డైరెక్టర్ ప్రభాకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ వీరమల్ల మాదవరెడ్డి, వీరారెడ్డిలతో పాటు పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. న్యూఇయర్ వేడుకలకు మందు సిద్దం చేశారు.

దినఫలం (జనవరి 1)

మేషం (అశ్వని, భరణి, కృత్తిక 1)

ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. దేవాలయాల సందర్శనకు అవకాశం ఉంది. కొత్త సంవత్సరం బాగానే మొదలవుతుంది. ఆదాయం ఆశాజనకంగా ఉంటుంది. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి. వినోద కాలక్షేపం చేస్తారు.

వృషభం (కృత్తిక 2, 3, 4, రోహిణి, మృగశిర 1, 2)

ఉద్యోగంలో కొత్త బాధ్యతలు మీద పడతాయి.శని, గురు గ్రహాలు ప్రతికూలంగా ఉండడం వల్ల ప్రతి పనీ ఆలస్యంగా పూర్తవుతుంటుంది.వృత్తి ఉద్యోగాల్లో పరిస్థితులు అనుకూలంగానే ఉంటాయికానీ,ఇంటిపరిస్థితులేప్రతికూలంగా ఉంటాయి.

మిధునం (మృగశిర 3, 4, ఆర్ద్ర, పునర్వసు 1.2. 3)

కొత్త సంవత్సరం బాగానే ప్రారంభం అవుతుంది. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ప్రేమలు ఫలిస్తాయి. పెళ్లి కుదిరే అవకాశం ఉంది. సమీప బంధువులొకరి ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది. పనులలో ఆటంకాలు ఎదురవుతాయి.

కర్కాటకం (పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

కొత్త సంవత్సరం మిశ్రమ ఫలితాలతో ప్రారంభం అవుతుంది. స్థాన చలనానికి అవకాశం ఉంది. ఆదాయం బాగానే ఉంటుంది. స్నేహితుల మీద డబ్బులు ఖర్చులు చేస్తారు. బంధువులు ముఖం చాటేస్తారు. మీ ఆరోగ్యం నిలకడగానే ఉంటుంది.

సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1, 2, 3)

కొత్త సంవత్సరం కొన్ని ప్రతికూలతలతో ప్రారంభం అవుతుంది. ఆదాయానికి, ఆరోగ్యానికి లోటు ఉండదు. ఇంటా బయటా ఒత్తిడి పెరుగుతుంది. తోబుట్టువులతో విభేదాలు తలెత్తవచ్చు. విందులు వినోదాల్లో పాల్గొంటారు.

కన్య (ఉత్తర 4, హస్త, చిత్త 1, 2)

కొత్త సంవత్సర ప్రారంభం బాగానే ఉంటుంది. ఆదాయం పెరుగుతుంది. అయితే ఖర్చులు పెరుగుతాయి. కోర్టు కేసులు పరిష్కారం అవుతాయి. ఉద్యోగంలో పని భారం పెరుగుతుంది. ఇంట్లో ఎవరితోనూ వాదోపవాదాలకు దిగకండి.

తుల (చిత్త 3, 4, స్వాతి, విశాఖ 1, 2, 3)

కొత్త సంవత్సరం ఫలితాలు మిశ్రమంగా ఉన్నాయి. ఇంట్లో పిల్లలతో కాలక్షేపం చేస్తారు. ఇల్లు కొనాలనే ఆసక్తి పెరుగుతుంది. ఉద్యోగంలో బదిలీ సూచనలున్నాయి. బాధ్యతలు పెరుగుతాయి. పెళ్లి సంబంధాలు కుదురుతాయి.

వృశ్చికం (విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

కొత్త సంవత్సరంలో బంధుమిత్రులతో శుభ కార్యాల్లో పాల్గొంటారు. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ఆదాయానికి మించి ఖర్చు పెరుగుతుంది. ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కుతారు. మానసిక ప్రశాంతత తగ్గుతుంది.

ధనస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

కొత్త సంవత్సరం బాగానే ప్రారంభం అవుతుంది. అదనపు ఆదాయం కోసం ప్రయత్నాలు చేస్తారు. బంధుమిత్రుల రాకపోకలు ఎక్కువవుతాయి. ఇల్లు మారే సూచనలున్నాయి. ప్రమోషన్ వచ్చే అవకాశం ఉంది.

మకరం (ఉత్తరాషాఢ 2,3,4, శ్రవణం, ధనిష్ట 1,2)

కొత్త ఏడాది బాగానే ప్రారంభం అవుతుంది. నచ్చిన ఉద్యోగానికి మారతారు. ఖర్చులు ఆదాయంతో పోటీపడతాయి. ప్రేమ వ్యవహారాలు బెడిసికొట్టే అవకాశం ఉంది. పిల్లలు చదువుల్లో పురోగతి సాధిస్తారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి.

కుంభం (ధనిష్ఠ 3,4, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3)

కొత్త సంవత్సరం బాగానే అనుకూలంగానే ప్రారంభం అవుతుంది. ఆదాయానికి, ఆరోగ్యానికి ఢోకా ఉండదు. ప్రమోషన్ రావొచ్చు. పెళ్లి బాజాలు మోగుతాయి.

మీనం (పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

కొత్త సంవత్సరం మిశ్రమ ఫలితాలతో ప్రారంభం అవుతుంది. వ్యాపారం లేదా స్వయం ఉపాధిలో ఉన్నవారికి ఇది అనుకూల సమయం. ఉద్యోగులకు ఆదాయ వ్యయాలు సమానంగా ఉంటాయి. పెళ్లి సంబంధాలు కుదురుతాయి.

కుల వృత్తుల అభ్యున్నతికి ప్రభుత్వం చేయూత



సమావేశంలో మాట్లాడుతున్న రెడ్యానాయక్



గొర్రెలను పంచుతున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్


నర్సింహులపేట,డిసెంబర్31,మనంన్యూస్ : కనుమరుగవుతున్న కులవృత్తుల అభ్యున్నతికి ప్రభుత్వం చేయూతనిస్తుందని డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ అన్నారు.ఆదివారం మండలంలోని పెద్దనాగారం గ్రామంలో గొల్ల,కురుమలకు 24గొర్రెపిల్లలను పంపిణీ చేశారు.ఈ సందర్బంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో సర్పంచ్ కొమ్ము ఉపెంద్ర అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే రెడ్యానాయక్ మాట్లాడుతు ప్రభుత్వం సంబంద కులాలను ఆదుకోవాలనే లక్ష్యంతో వెయ్యి కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలను ప్రవేశపెట్టడం జరిగిందని తెలంగాణా రాష్ట్రంలో 35లక్షల మంది యాదవ సోదరులు ఉన్నారని వారి అభ్యున్నతకోసం 4లక్షల యూనిట్ల గొర్రెలను పిపిణీ చేస్తుందని వారు అన్నారు.రైతులకు 17వేల కోట్ల రూపాయలను ఋణమాఫీచేసి వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరిగిందని దేశంలో ఏ రాష్ట్రంలోనే ప్రవేశపెట్టిన ఘనత మన ముఖ్యమంత్రి చంద్రశేఖర్ గారిదేనని వారు అన్నారు.వచ్చే సంవత్సరం డోర్నకల్ నియోజకవర్గానికి కాళేశ్వరం నీటిని తెప్పించి రైతులను పూర్తిగా ఆగుకుంటామన్నారు.నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి ప్రతి తండాకు తారు రోడ్లు కల్పించడం జరిగిందని వారు అన్నారు.ప్రతీ కులం లబ్ధిపోందేవిదంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెంట్టిందన్నా రు.ఎస్ఆర్ఎస్పి కాలువల కింద భూమిని కోల్పోయిన రైతులకు ప్రతి ఎకరా భూమికి 9 లక్షల రూపాయల చొప్పున నష్ట పరిహారాన్ని ప్రభుత్వం నేరుగా రైతుబ్యాంకు ఖాతాల్లోనే జమా చేసిన ఘణత ముఖ్యమంత్రి కేసిఆర్ గారికే దక్కుతుందన్నారు.రెండు వేల కోట్ల రూపాయలతో మత్స్యకారులకు చాప పిల్లల పెంపకానికి 75శాతం సబ్సీడి ఇచ్చి చెరువులలో,కుంటలలో చాప పిల్లలను పెంపకానికి పంపిణీ చేసి వాళ్ళ అభివృద్దికి బాటలువేసిందన్నారు.గర్భిణీ స్త్రీలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రతిరోజు పాలు,గ్రుడ్డు,పప్పు బోజనంతో పౌష్టిక ఆహారాన్ని అందిస్తున్న దన్నారు.గర్బిణీలకు ప్రసవం తరువాత 12 వేల రూపాయలను అందిస్తున్నదని పుట్టిన బిడ్డకు కేసిఆర్ కిట్ ద్వారా సబ్బు,ఆయిల్,పౌడర్లను తదితర వస్తూవులనందిస్తున్నదన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి సంపెట సుజాతా రాము, జెడ్పి టిసి దర్మారపు వేణు,పిఏసిఎస్ చైర్మన్ మైదం దేవేం దర్,టిఆర్ఎస్ యువనాయకులు డిఎస్ రవిచంద్ర,టిఆర్ఎస్ మండల అధ్యక్షులు టి.యా దగిరి రెడ్డి,మండల సర్పంచ్ల పోరం ఆద్యక్షులు తాలాసాని దామోదర్రెడ్డి,జిల్లా సమన్వయ కమిటి మెంబర్ తోటా సురేష్,ఎంపిటీసీలు నాయకి, కొమ్ము ఉపెంద్ర, ,మండల మైనారిటి సెల్ సర్వర్ పాషా,ఎస్సి సెల్ మండల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

సైకిల్‌కు స్వస్తి.. మోటార్ సైకిల్‌కు సై

గ్రామాలలో స్కూటర్‌ల వైపు మొగ్గు చూపుతున్న రైతన్నలు, చిరు వ్యాపారులు

మహబూబాబాద్, మనం ప్రత్యేక ప్రతినిధి... నాడు గ్రామీణ ప్రాంతలలో వ్యవసాయం పనులు చేసే రైతులు, కూలీలకు సైకిల్‌తోని ఎనలేని బంధం ముడి పడివుండేది. అటు వంట సైకిల్ నేడు గ్రామాలలో కనుమరుగువుతుంది.కాలం మారింది సైకిల్‌ను తోక్కలేక మోటార్ సైకిల్‌లను రైతులు కూలీలు, చిన్నచితక వ్యాపారులు కోనుగోలు చేస్తున్నారు. సైకిల్ తోక్కలంటే ఆర్యోగం సహకరించటం లేదని మోకళ్ళ నోప్పులతో ఇబ్బంది పడుతున్నమని, మోటార్ సైకిల్‌తో సమయం ఆదాతో పాటు పనులు కూడా సులభంగా జరగడం, పోలల వద్దకు ఎరువుల బస్తాలను తీసుకెళ్ళడనికి కూడా అనువుగా మోటార్ సైకిల్ ఉంటున్నాయని గ్రామీణ ప్రాంతల ప్రజలు చెపుతున్నరు. అందుకే సైకిల్ స్ధానంలో ఇంటికో మోటార్ సైకిల్ ప్రత్యక్షం అవుతుంది. నాడు గ్రామానికి ఒక్కటి, రెండు బైక్‌లు ఉండేవి. నే డు వందల సంఖ్యలో బైక్‌లు ఉంటున్నాయి. బైక్‌ల శబ్ధాలతో వీధులన్ని మారుమోగిపోతున్నాయి. మారుతున్న కాలంతో పాటు గ్రామిణ ప్రాంతంలలో కూడా ప్రజలు అధునికత వైపు మోగ్గుచూపుతున్నారని తెలుస్తుంది.

గత 25 సంవత్సరాలుగా సైకిల్‌పైనే వ్యవసాయ పనులు చేశానని, ఇప్పుడు సైకిల్‌ని తోక్కడం ఇబ్బంది అవుతుందని ఆరోగ్యం సహకరించటం లేదని అందుకే మోటార్ సైకిల్‌ను కోనుగోలు చేశానని తెలిపారు. ఇప్పుడు మోటార్ సైకిల్‌తో ప్రతి రోజు వ్యవసాయ పనులకు, ఇతర పనులకు చాలా ఉపమోగకరంగా ఉంది.



రైతు... సౌడం వెంకన్న.... కోత్తూరు

మోటార్ సైకిల్‌పై ప్రతి రోజు వివిధ గ్రామాలను తిరిగి కోబ్బారి నూనే వ్యాపారం చేస్తు జీవనం కోనసాగిస్తున్నను. గతంలో సైకిల్‌పై తిరుగుతు వ్యాపారం చేసే వాడిని అప్పుడు రోజు రూ.200లు లాభం వచ్చేదని ఇప్పుడు మోటార్ సైకిల్‌పై వ్యాపారం చేయడంతో రోజుకు అన్ని ఖర్చులు పోను రోజుకు రూ. 500లు వస్తున్నాయని తెలిపారు. మోటార్ సైకిల్‌పై వ్యాపారం చేయడంతో ఆర్యోగంతో పాటు సమయం కలసి వస్తుందని తెలిపారు.



చిరు వ్యాపారి... పాలకుర్తి రమణయ్య...



బి.రవీందర్. టివిఎస్ షోరూం యజమాని...

ఈ సంవత్సరం జిల్లాలో టివిఎస్ ఎక్స్‌ఎల్ బైక్‌లు అధిక సంఖ్యలో అమ్ముడుపోయినట్లు టివిఎస్ షోరూం యజమాని బి.రవీందర్ తెలిపారు. రైతులు, చిరు వ్యాపారులు కోనుగోలుకు ఆసక్తి చూపుతున్నారని, టివిఎస్ వాహనాలు రైతులకు, వ్యాపారులకు అందుబాటు ధరలతో పాటు ఫైనాన్స్ సౌకర్యంను కల్పించడం జరుగుతుందని తెలిపారు.



గోర్రెపాటి గుర్వయ్య..... కోత్తూరు(సి)....

చెప్పులు కుడుతు ప్రతిరోజు జీవనం కోనసాగిస్తున్నను గ్రామాలలో చెప్పులు కుడుత జీవనం కోనసాగించాలంటే భారం అవుతుంది అందుకు జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ సమీపంలో చెప్పులు కుడుతు కుటుంబాని పోషిస్తున్నానని తెలిపారు. మారుమూల ప్రాంతమైన కోత్తూరు గ్రామం నుండి జిల్లా కేంద్రానికి రావాలంటే ఇంతకు మునుపు సైకిల్‌పై వచ్చేవాడిని కాని ఇప్పుడు మోటార్ సైకిల్‌ను కోనగోలు చేయటం వలన ఉదయం తోందరగా వచ్చి వ్యాపారం చూసుకుంటున్నాని సాయంత్రం అలస్యంగా ఇంటికి వెళ్ళుతున్నట్లు తెలిపారు. మోటార్ సైకిల్‌ను ఉపమోగించడంతో వ్యాపారం లాభాసాటిగా సాగుతున్నట్లు అయన మనంకు తెలిపారు.

ముగిసిన సీపీఎం అర్బన్ జిల్లా మహాసభలు

- 19మందితో నూతన కమిటీ ఎన్నిక
- జిల్లా కార్యదర్శిగా సారంపెల్లి

వరంగల్ అర్బన్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 31, మనంన్యూస్: సిపిఎం వరంగల్ అర్బన్ జిల్లా 19వ మహాసభలు ఆదివారం ముగిసాయి. హన్మకొండ కళ్యాణి ఫంక్షన్ హాల్‌లో ఎన్.రత్నమాల, రాగుల రమేష్, వాంకుడోతు వీరన్నల అధ్యక్షతన జరిగిన మహాసభలో పలు తీర్మాణాలు చేశారు. అనంతరం రాష్ట్ర నాయకుల సమక్షంలో నూతన జిల్లా కమిటీని 19మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

కమిటీ వివరాలు...

అర్బన్ జిల్లా కార్యదర్శిగా సారంపెల్లి వాసుదేవరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జి.ప్రభాకర్‌రెడ్డి, ఎన్.రత్నమాల, టి.ఉప్పలయ్య, రాగుల రమేష్, మొట్టికె కుమారస్వామి, గొడుగు వెంకట్, వాంకుడోతు వీరన్న, యు.నాగేశ్వర్‌రావు, జనగాం శ్రీనివాస్, అక్కెనపెల్లి యాదగిరి, సింగారపు బాబు, ఆరూరి కుమార్, ముక్కెర రామస్వామి, గుమ్మడిరాజుల రాములు, కర్రె లక్ష్మణ్, ఇ.ఎ.రావు, కె.వై. నాయక్, డి.తిరుపతిలతో జిల్లా కమిటీ ఏర్పడింది.

పలు తీర్మాణాలు...

రెండురోజులపాటు జరిగిన మహాసభలో పలు తీర్మాణాలను మహాసభ ప్రతి టపాదించగా హాజరైన ప్రతినిధులంతా ఆమోదించారు. అసంఘటిత కార్మికులకు కనీస వేతనం 18వేలు నిర్ణయించి అమలు చేయాలని, పిఎఫ్, ఇఎస్‌ఐ వర్తింపజేయాలని, మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టాలని, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని తీర్మాణాలను మహాసభ ఆమోదించింది.


మహాసభ వివరాలను వెల్లడిస్తున్న సిపిఎం నేతలు

జిల్లా సమగ్రాభివృద్ధి కోసం ఉద్యమాలు

జిల్లా సమగ్రాభివృద్ధి కోసం సిపిఎం ఆధ్వర్యంలో దశలవారీ ఆందోళనలు నిర్వహించాలని మహాసభలో తీర్మాణించారు. అందుకు అనుగుణమైన ప్రణాళికలను రూపొందించారు. పరిశ్రమల ఏర్పాటు, మూతపడిన పరిశ్రమలను తెరిపించడం, హైదరాబాద్-వరంగల్ వరకు పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు, కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని భవిష్యత్తు ఉద్యమాలు నిర్వహించేందుకు సిపిఎం మహాసభల్లో శ్రీకారం చుట్టింది. నిరుద్యోగులందరికీ ఉద్యోగావకాశాలు కల్పించాలని అప్పటి వరకు నిరుద్యోగ భృతి చెల్లించాలని డిమాండ్ చేసింది.

సమ్మక్క-సారలమ్మ గద్దెలను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే కొండేటి



కాజీపేట, డిసెంబరు 31, మనంన్యూస్: వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ స్థానిక కాంగ్రెస్ కార్పొరేటర్ తోట్ల రాజుయాదవ్‌లు అమ్మవారిపేటలోని సమ్మక్క-సారలమ్మ గద్దెలను ఆదివారం దర్శించుకుని జాతర కనీసం నెలరోజులైన లేనందున అభివృద్ధి కార్యక్రమాలు చేయడం లేదని, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పనులు మాత్రమే కనబడుతున్నాయని అన్నారు. సుమారు 2లక్షల మంది దర్శించుకునేందుకు భక్తులు రావడం జరుగుతుందని, వెంటనే నిధులు విడుదల చేసి అభివృద్ధి కార్యక్రమాలు చేయాలని కొండేటి శ్రీధర్ అన్నారు. కాంగ్రెస్‌పక్ష నాయకుడు తోట్ల రాజు మాట్లాడుతూ ఇది తెలంగాణలో రెండవ సమ్మక్క-సారలమ్మ జాతరని, దీనిని గుర్తించి టిఆర్ఎస్ ప్రభుత్వం వెంటనే పనులను చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో 33,6వ డివిజన్ల కాంగ్రెస్ అధ్యక్షులు రాజారపు స్వామి, చింత ప్రకాష్, మేకల బాబు, బండి రాజు, మాధవ్, ప్రశాంత్, శ్రావణ్, బాబన్న తదితరులు పాల్గొన్నారు.

యాదవ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



కాజీపేట, డిసెంబరు 31, మనంన్యూస్: కాజీపేటలోని 52వ డివిజన్‌లోని రాధాకృష్ణ దేవాలయంలో ఆదివారం సోమిడి యాదవ సంఘం 2018 నూతన సంవత్సర క్యాలెండర్‌ను జక్కుల మల్లేశం అధ్యక్షతన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన స్థానిక సిఐ అజయ్‌కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో 52వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రమరవీందర్ మాట్లాడుతూ యాదవులందరూ సంఘటితంగా ఉండి ప్రభుత్వం నుండి వచ్చే నిధులు, పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు రాజారపు పరశురాములు, తిరుపతి యాదవ్, బుచ్చయ్య, బోయిన కుమార్, చెన్నమల్లు, మేకల సూరయ్య, బైరబోయిన అయిలయ్య, జక్కుల వీరస్వామి, బాలరాజుయాదవ్ తదితర యాదవ కులపెద్దలు పాల్గొన్నారు.

ఉపేందర్ సహస్ర పూర్ణ చంద్రోదయ దర్శనమహోత్సవం సన్మానం



కమలాపూర్, డిసెంబరు 31, మనంన్యూస్:మండల కేంద్రానికి చెందిన కమలాపూర్ చేనేత సహకార సంఘం అధ్యక్షుడు, మాజీ ఆప్కో డైరెక్టర్ ఆడెపు ఉపేందర్ సహస్ర పూర్ణ చంద్రోదయ దర్శన మెత్సవ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. కమలాపూర్ కమ్యూనిటీ హాల్ భవనంలో కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో ఉపేందర్ 82వ వసంతాల పూర్తి చేసుకొన్న సందర్భంగా సహస్ర పూర్ణ చంద్రోదయ దర్శన మెత్సహము కార్యక్రమానికి మాజీ యంఎల్‌సి బిజెపి జాతీయ నాయకులు, చేనేత ఆప్కో డైరెక్టర్ వన్నాల శ్రీరాములు కమలాపూర్ యంపిటిసి బాలసాని రమేష్‌గౌడ్‌మ్యూనిటీ హాల్ అధ్యక్షులు ఈటల సమ్మయ్య, జిల్లా క్రికెట్ ఆసోసియేషన్ అధ్యక్షుడు ఈటల భద్రయ్య, దాని సాంబయ్య, నేస్తం చీట్‌ఫండ్ చైర్మన్ బొప్పు శివశంకర్,తుమ్మ రాజు, ప్రముఖ కంటి వైద్యనిపుణులు బైరి మల్లికార్జున్, డాక్టర్ సుమిత్రాదేవి,డాక్టర్ జ్ఞానేశ్వర్ డాక్టర్ సాంబయ్య, పలువురు మేదావులు ఉపేందర్‌ను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు ఈ సందర్భాగా ఆయన పలువురికి చేసిన సేవలను కొనియాడారు.

ఆర్థిక మంత్రి ఈటల తనయుని జన్మదిన వేడుకలు



కమలాపూర్, డిసెంబరు 31, మనంన్యూస్: మండల కేంద్రమైన కమలాపూర్‌లో రాష్ట్ర ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ తనయుడు ఈటల నితిన్‌బాబు 26వ జన్మదిన వేడుకలను ఈటల జనసేన ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్బంగా ఈటల స్వగృహంలో జనసేన అధ్యక్షులు గ్రామ ఉపసర్పంచ్ ఎండ్ల వెంకటేశ్వర్లు జిల్లా క్రికెట్ ఆసోసియేషన్ అధ్యక్షుడు ఈటల భద్రయ్య కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శనిగరపు సమ్మయ్య, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు ఇజిగిరి సంపత్ నాయకులు కనుకుంట్ల అరవింద్, మౌటం సంపత్, రమేష్, జన్ను వేణుగోపాల్, శోభన్‌బాబు పాల్గొన్నారు.

వరంగల్ అర్బన్

ఎల్‌బీ కళాశాల ఎన్‌సీసీ విద్యార్థి నేషనల్ ట్రెక్కింగ్‌కు ఎంపిక



కెయు క్యాంపస్, డిసెంబరు 31, మనంన్యూస్: వరంగల్‌లోని లాల్ బహదూర్ కళాశాల ఎన్‌సిసి ఆర్మీ విభాగంలోని కె.నరేష్ నేషనల్ ట్రెక్కింగ్ క్యాంపునకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ డిహెచ్ రావు తెలిపారు. ఆదివారం కళాశాలలో ఆమె మాట్లాడుతూ నరేష్ 10 తెలంగాణ బెటాలియన్ నుండి అస్సాంలోని డిబ్రుగర్‌కు నేడు ఉదయం వెళుతున్నారని తెలిపారు. ఎన్ఇఆర్ నార్త్, ఈస్ట్ రీజియన్‌లో జరిగే పర్వతారోహణ, దేశంలోని అత్యున్నతమైన పర్వతాలు ఎక్కడం, ఈశాన్య రాష్ట్రాలు భౌగోళిక పరిస్థితులు అక్కడి వాతావరణంపై బెటాలియన్ అధికారులు ముందే ప్రత్యేక శిక్షణ ఇచ్చారని చెప్పారు. ఎంతో ధైర్యసాహసాలు ప్రదర్శించి క్రమశిక్షణకు, దేశభద్రతకు ఎన్‌సిసి కెడెట్లను సిద్ధంచేయడంలో ఈ ట్రెక్కింగ్ క్యాంపు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. 29రాష్ట్రాల నుండి ఎన్‌సిసి క్యాడెట్లు 10రోజుల ట్రెక్కింగ్‌లో పాల్గొంటారని చెప్పారు. ఈనెల 16వ తేదీ వరకు జరుగుతాయని, తిరిగి నరేష్ 19వ తేదీన వరంగల్‌కు చేరుకుంటాడని అన్నారు. ప్రస్తుతం నరేష్ ఎల్‌బి కళాశాల ఎన్‌సిసి సీనియర్ అండర్ ఆఫీసర్‌గా, వివిధ క్యాంపుల్లో ఎంతో ప్రతిభకు, క్రమశిక్షణకు, దేశభక్తితో పేరుప్రతిష్టలు తీసుకువస్తున్నాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్‌సిసి ఆఫీసర్ లెఫ్టినెంట్ డాక్టర్ ఎం.సదానందం, జూనియర్ అండర్ ఆఫీసర్ కె.విజయ్, వినయ్, పవన్, వినయ్‌కుమార్, అనిల్ పాల్గొన్నారు.

ఏఎన్‌ఎంలకు నూతన సంవత్సర కానుక

- స్కూటీల కొనుగోలుకు ప్రభుత్వం రాయితీ

భీమదేవరపల్లి, డిసెంబరు 31, మనం న్యూస్: పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఇప్పడివరకు పిహెచ్‌సిలో ప్రసవాలు పెంచేందుకు కెసిఆర్ కిట్లు, ఇతర వసతులు సమకూర్చగా, తాజాగా ఏఎన్ఎంలు ద్విచక్ర వాహనాల కొనుగోలు చేసుకునేందుకు ప్రభుత్వం రాయితీ ఇవ్వనుంది. గ్రామీణ ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న ఏఎన్ఎంలు సరైన రవాణ సౌకర్యంలేకపోవడం రోగులకు సకాలం వైద్య సేవలు అందించలేక పోతున్నారు. అత్యవసర సమయంలో ఏఎన్ఎంలు నానా తంటాలు పడుతున్నారు. దీనికి తోడు వ్యాక్సినేషన్ సమయంలో వారు పని చేస్తున్న గ్రామాల నుంచి సమావేశాలకు, నివేదిక అందించేందుకు పిహెచ్‌సికి రావడానికి ఇబ్బంది పడుతున్నారు. ఒక్కో ఏఎన్ఎం వారికి కెటాయించిన గ్రామంతో పాటు తండాలు, శివారుగ్రామాల్లో పర్యటించడం సైతం కష్టంగా మారింది.వీటన్నిటికీ చెక్ పెడుతూ కొత్త సంవత్సరం కానుకగా ఏఎన్ఎంలకు స్కూటీ కొనుగోలు రాయితీ అందించేందుకు ప్రభుత్వం నిశ్చయించింది. ఈ మేరకు అర్బన్ జిల్లాలో 230 ఏఎన్ఎంలకు లబ్ధి చేకూరనుంది.

137 మంది దరఖాస్తు....

అర్బన్ జిల్లాల 11 పీహెచ్‌సీలు, 12 అర్బన్ పీహెచ్‌సీలు,ఉన్నాయి. ఇందులో230 మంది ఏఎన్ఎంలు, రెండో ఏఎన్ఎంలు విధులు నిర్వర్తిస్తున్నారు.వీరికి బూడిద రంగు స్కూటీలు అంధించనున్నారు. ఒక్కో వాహనానికిప్రభుత్వం తరుపున రూ.10వేలు సబ్సిడీ ఆయా జిల్లా కలెక్టర్..నిధుల వెసులుబాటును బట్టి కొంత సాయం,ఇక పెద్ద మొత్తంలో వాహనాలు కొనుగోలు చేస్తుంన్నదున ఆయ కంపెనీల ప్రతినిధులురూ.3వేల నుంచి రూ.9వేల వరకు రాయితీ అందించనున్నట్లు సమాచారం. ఇవి మినహాంచి మిగితా డబ్బులు బ్యాంకు నుంచి రునాలు ఇవ్వాలంటూ ఆయాబ్యాంకర్లకు ప్రభుత్వం సూచించింది. కాగా జిల్లాలో ఇప్పడి వరకు స్కూటీల కొనుగోలు కోసం 137 మంది ఏఎన్ఎంలు దరఖాస్తు చేసుకున్నట్లు జిల్లా అధికారులు తెలిపారు. ఒక్కో వాహనానికి సుమారు రూ. 20వేలకు పైగా రాయితీలు ఇచ్చే అవకాశాలు ఉన్నాయి.మిగిలిన డబ్బులు నెలనెలా ఈఎంఐరూపంలోచెల్లించాల్సి ఉంటుంది. స్కూటీ ప్రత్యేక చిహ్నంతో పాటు పక్కకుబాక్స్ ఉండనున్నట్లు సమాచారం.

నూతనోత్సాహం



కులమతాలకతీతంగా సంబురాలకు సిద్ధమవుతున్న యువత

వరంగల్ అర్బన్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 31, మనం న్యూస్ : నూతన సంవత్సర వేడుకలను ఎంజాయ్ చేసే వారంతా సాయంత్రం పూట విందులు, వినోదాలలో నిమగ్నమయ్యారు. ఉద్యోగులకు, వివిధ వృత్తులు చేసుకునే వారికి,విద్యార్థిలు, యువతరానికి 'సండే' కలిసొచ్చినట్లైంది. ఆదివారం కావడంతో మరింత నూతనోత్సాహం ఉరకలేసింది. ఊరవేతల విందులు చేసుకునే వారికి పోలీస్ నిఘ కొంత అడ్డుకట్టవేసినట్లైంది. నూతన సంవత్సర వేడుకల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా చూసేందుకు పోలీసుశాఖ నిఘ ను పెంచింది. ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలో విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలకు పూనుకుంది. అవాంచనీయ సంఘటనలు, అపశృతులు, గొడవలు, రొడ్డు ప్రమాదాలు జరుగకుండా ప్రశాంత వాతావరనంలో నూతన సంవత్సర వేడుకలు జరిగే విధంగా విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించనున్నట్లు పోలీసు శాఖ హెచ్చరించడంతో యువతరానికి కొంత అడ్డుకట్ట వేసినట్లైంది. ఔట్‌స్కాట్ అడ్డాలకు వెళ్లాలంటే కొంత జంకే పరిస్థితి వచ్చింది. అయితే పోలీసుల హెచ్చరిక నూతన వేడుకలు ప్రశాంతంగా జరుగడానికి దోహదపడటం పట్ల పలువురు పోలీసుశాఖను ప్రసంసిస్తున్నారు. ఏదిఏమైనప్పటికీ అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో పాత సంవత్సరానికి వీడ్కొలు పలికి నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ జిల్లా వ్యాప్తంగా సంబురాలు అంబరానంటాయి. నగరంలో విస్తృతంగా కేక్‌కట్ చేసి, బాణాసంచా పెల్చుతూ సంబురాలు చేసుకున్నారు. కుటుంబ సభ్యులు, స్నేహితుల మధ్య మిన్నంటే సంబురాలు జరుపుకొని నూతన సంవత్సరానికి ఓరుగల్లు స్వాగతం పలికింది.

పుల్‌జోష్...!

వరంగల్‌రూరల్‌జిల్లాప్రతినిధి,మనంన్యూస్; పాత జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ..నవ వసంతానికి స్వాగతం పలికేందుకు జిల్లా ప్రజలు సంసిద్ధమయ్యారు. బాణాసంచా వెలుగులో 2018ను ఆహ్వానించేందుకు యువత ఉరకలెత్తుతోంది. 31 ని జోష్‌గా గడిపేందుకు తగిన ఏర్పాట్లు చేసుకుంది. వ్యాపారులు మద్యం ఏరులై పారించేందుకు బాటిళ్లను పెద్ద మొత్తంలో తరలించినట్లు సమాచారం. న్యూ ఇయర్ సంబురాలకు ఎక్సైజ్‌శాఖ సర్వం సన్నద్ధంచేసింది. నూతన సంవత్సరానికి ఘనస్వాగతం పలికేలా..ప్రజల్లో పుల్ జోష్ నింపేలా ఎక్సైజ్ శాఖ చర్యలు తీసుకుంటుంది. అర్థరాత్రి దాకా మద్యం అందుబాటులో ఉంచేందుకు ఏర్పాట్లు చేసింది. 31వ తేదీ అర్ధరాత్రి 12 గంటల వరకు మద్యం దుకాణాలు, ఒంటి గంట వరకు బార్లు తెరిచే ఉంటాయని ప్రకటించింది. జిల్లాల్లో 51 వైన్స్‌షాపులు, 15కి పైగా బార్లు,ఉన్నాయి. ఇప్పటికే న్యూఇయర్ వేడుకులకు హౌస్‌పుల్ బోర్డులు పెట్టేశాయి.

కొత్త కొత్తగా...

- కొత్త ఏడాది కొత్త ప్రణాళికలతో యువత
- కుల,మతాలకు అతీతంగా నూతన సంవత్సర వేడుకలు

వరంగల్ అర్బన్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 31, మనం న్యూస్ : జీవిత మనే పుస్తకంలో.. గతమనే నిన్నటి పేజీని..ఊహాకైనా అందని రేపటి పేజీని పదిలంగా దాచి పెడుతూ...వచ్చింది కొత్త ఏడాది. కొత్త ఏడాది కొత్త ఆశలను చిగురింపజేస్తూ..కొత్త కొత్త ఊహాలకు ఊపిరి నింపుతూ... అందరూ నిత్య నూతనంగా ఆనందంగా ఉండాలని కోరుకునే వేళ...నిరుడు చేసిన తప్పులను మరిచిపో... కొత్త ఉత్సాహాన్ని మదిలో నింపుకో... కొత్త ఆశలు జీవితంలో చిగురింపజేసుకో...నిండు మనస్సుతో ఈ నూతన సంవత్సరంలో సుఖ సంతోషాలను అందరితో పంచుకోవాలని అర్బన్ జిల్లా ప్రజలు కోరుకుంటున్నారు. నూతన సంవత్సరం 2018లో అడుగిడుతున్న సందర్భంగా 'మనం' పలువురిని పలకరించింది కులమతాలకు అతీతంగా జరుపుకునే నూతన సంవత్సర వేడుకలను జరుపుకునే తీరు నూతన ఏడాదిలో వారి ఆశలు వారి మాటల్లోనే..

ఆనందమయమే.... సునిల్

కొత్త సంవత్సరాన్ని ఎంతో ఉత్సహంగా మా జీవితాల్లోకి ఆహ్వానిస్తాం.స్నేహితులు, మా కుటుంబ సభ్యులతో ఆనందంగా నూతన సంవత్సర వేడుకలను జరుపుకునేందుకు సిద్ధమయ్యాం. పాత సంవత్సరానికి విడ్కోలు పలికి కొత్త సంవత్కి స్వాగతం పలకడానికి సిద్దంగా ఉన్నాం.

ప్రణాళికలతోనే...



జన్ను పృద్వీ

నూతనమంటే ఎవరికైనా ఆనందమే. కొన్ని సందర్భాల్లో పిల్లల విషయంలో వారి తల్లిదండ్రులు ఆంక్షలు విధిస్తారు. అవి మితిమీరినప్పుడే సమస్యలు తలెత్తుతాయి. అయితే ఈ ఏడాదిలో ప్రణాళికలతోనే భవిష్యత్తుకు బాటలు వేసేలా ముందుకు సాగేందుకు సిద్ధమయ్యాం. సమాజంలో అనేక అంశాలు మనస్సులను, మష్కిష్కాన్ని తప్పుడుగా ప్రభావితం చేస్తున్నాయి. అనేక తప్పుడు ప్రభావాలను అధిగమించి బాధ్యతలతో నూతన సంవత్సరంలో ముందుకు సాగేందుకు ప్రణాళికలు రూపొందించుకున్నాం. అందుకనుగుణంగా నూతన సంవత్సరంలో జీవితాన్ని ప్రణాళిక బద్దంగా గడుపేందుకు సిద్ధమయ్యాం.

కెవ్వుకేక...



గంగాధర శ్రీనివాస్

కొత్త సంవత్సరాన్ని ఆహ్వానించడం కెవ్వుకేక. ఎంతో ఉత్సహం, ఉల్లాసంతో నూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తున్నాం. స్నేహితులు, కుటుంబసభ్యులతో కలిసి న్యూయర్ సంబురాలు చేసుకుంటున్నాం. నూతన సంవత్సరం మా జీవితాల్లో వెలుగులు నింపాలని ఆశిస్తున్నాం.

కష్టాలు మిగిల్చిన ఖరీఫ్

యాసంగి సాగుకు రైతుల కసరత్తు



పెద్దవంగర, మనం న్యూస్: అధిక దిగుబడులు వచ్చి ఆర్థికంగా నిలదొక్కుకుంటామని ఆశించిన అన్నదాతకు నిరాశే మిగిలింది. ఖరీఫ్‌లో సకాలంలో వర్షాలు కురుస్తాయని రైతులు మండంలో వరి, 3.800 ఎకరాల్లో, పత్తి 4.600 ఎకరాల్లో, మొక్కజోన్న 1700 మిరప పంటలను రైతులు సాగు చేశారు. ఆరుకాలం శ్రమించి రెక్కలు ముక్కలు చేసుకొని వ్యయప్రయాసాల కోర్చి పండించి కోత దశకు చేరిన వరిని అధిక వర్షం నేలపాలు చేయగా.. పత్తి నల్లబారింది. మరో వైపు ఆలస్యంగా వేసిన వరికి దోమపోటు సోకడంతో అన్నదాతలు తెచ్చిన అప్పు పేరిగిందని అవేదన వ్యక్తం చేస్తున్నారు.

పెరిగిన పెట్టుబడి...

సకాలంలో వర్షాలు కురువకపోయినా ఆశతో అందుబాటులో ఉన్న నీటి వనరులను అధారంగా చేసుకొని వరిసాగు చేసుకొని రూ. వేలు పెట్టుబడులు పెట్టి పంటలను కాపాడుకున్నారు. వరికి సుడిదోమ సోకింది. దోమ నివారణ కోసం 5 నుంచి 8 సార్లు దోమ మందును పిచికారి చేశారు. సాధారణంగా ఎకరాకు రూ. 15 వేల వరకు పెట్టుబడి అవుతోంది. కాగా ఈసారి చీడపీడల కారణంగా రూ. 20 వేలు వరకు పెట్టుబడులు పెరిగాయి. ఇదిలా ఉండగా మరోవైపు పత్తిపంటకు గులాబీ రంగు పురుగు ఆశించి దిగుబడులపై తీవ్ర ప్రభావం చూపించిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రైతులు యాసంగి సాగుకు శ్రీకారం చుట్టారు.

ఖరీఫ్ సీజన్ పూర్తికావటంతో ఎక్కడ చూసినా నారు పోసుకునేందుకు పొలాలను సిద్ధం చేస్తున్నారు. రైతులు విత్తనాలు కొనుగోళ్లు చేస్తూ నారుమళ్లు పోసుకుంటున్నారు. మరికొందరు దుక్కులు సిద్ధం చేస్తున్నారు. ముఖ్యంగా బోరు బావుల్లో నీరు ఉన్న రైతులు వరి సాగుచేసేందుకు మొకజోన్న విత్తుకుంటున్నారు. చాలా మంది రైతులు వరితో పాటు మొక్కజొన్న పంటను వేసేందుకు పూర్తిస్థాయిలో సమాయత్తం అవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయరంగానికి 24 గంటల విద్యుత్తును సరఫరా చేస్తుంది. అందువల్ల ఎక్కువ విస్తీర్ణంలో పంటలను సాగుచేసుకోవచ్చని రైతులు భావిస్తున్నారు. ప్రస్తుతం మండలంలో 2900 ఎకరాల్లో వరి, మొక్కజొన్న 2500 ఎకరాల్లో సాగు చేసేందుకు సిద్ధం అవుతున్నారు. గతంలో రబీ సీజన్‌లో వరి సాగు చేసిన రైతులకు పంట చేతికి వస్తున్న సమయంలో విద్యుత్తు కోతల వల్ల పంట ఎండిపోయి తీవ్రంగా నష్టపోయారు. కాని ఇప్పుడు అలాంటి సమస్య ఉండదని రైతులు భావించి సాగుకు సమాయత్తం అవుతున్నారు. ఈ పాటికే కొందరు నారుమళ్లు పోసుకొని నాట్లు వేసుకునేందుకు సిద్ధంగా ఉన్నారు.

పెరగనున్న మొక్కజొన్న సాగు

రబీ సీజన్‌లో నీటి లభ్యతను బట్టి మొక్కజొన్న సాగుచేస్తుండేవారు. కాని ఈ యాసంగిలో మాత్రం మొక్కజొన్న సాగు ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. దీనికి కారణం గత వర్షాకాలంలో వర్షాలు లేకపోవటంతో చెరువులు, కుంటల్లో నీరు లేదు. వరి వేస్తే పంట చేతికి వస్తున్న సమయంలో బోర్లు వట్టిపోయి పంట ఎండిపోతుందని భావించి నీరు తక్కువగా ఉన్న రైతులు మొక్కజొన్న వైపు మొగ్గుచూపుతున్నారు. ప్రస్తుతం ఎక్కడ చూసినా వరితో పాటు మొక్కజొన్న విత్తనాలను ఎక్కువగా కొనుగోలు చేసుకొని వెళ్తున్నారు. ప్రస్తుతం రైతులకు అందుబాటులో వరి విత్తనాలను రాయితీపై వ్యవసాయశాఖ సిద్ధంగా ఉంచింది. అలాగే ఎరువులను కూడా కొనుగోలు చేస్తున్నారు. పంట దిగుబడులు వచ్చే విధంగా రైతులు చూస్తున్నారు.

దిగుబడి బాగా తగ్గింది..



పెద్దవంగర రైతు యాకరాజు

ఖరీఫ్‌లో సాగుచేసిన వరి పంటకు ఎన్నడూలేని విధంగా దోమపోటు సోకి ధాన్యం దిగుబడి బాగా తగ్గింది. 4ఎకరాల్లో వరిని సాగు చేశా. గత ఖరీఫ్‌లో 80 క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చింది. ప్రస్తుతం 60 క్వింటాళ్లు మాత్రమే వచ్చింది. సాధారణంగా 4 ఎకరాలకు రూ. 50 వేల వరకు పెట్టుబడి కాగా అధిక దోమపోటు కారణంగా ప్రస్తుతం రూ. 70 వేలు పెట్టుబడి కావడంతో అప్పులు పెరిగాయి.

పత్తి సాగుతో పెట్టుబడి భారం పెరిగింది.



రామచంద్రు రైతు జాటోతు సరోజా

ఏనాడు ఆశించినంతగా పత్తి పంటకు ఈ సారి గులాబీ పురుగు, పచ్చదోమ, తెల్లదోమ తెగుళ్ల కారణంగా వచ్చిన పూత నిలవక చాలా వరకు పెట్టుబడుల రూపంలో ఖర్చయింది. క్రిమిసంహారక మందులను ఉపమోగించినా పంట ఎదుగుదలతో, దిగుబడుల్లో మార్పు రాకపోవడం, కనీస మద్దతు ధర లభించకపోవడంతో పత్తి సాగుతో నష్టాలు చవిచూడాల్సి వచ్చింది. నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే అదుకోవాలి.

పోలీసు అధికారులకు

ఉత్తమ సేవా పతకాలు

- ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం



ఎస్సై
వెంకటసుబ్రహ్మణేశ్వరరావు



ఆర్ముడ్ ఇన్‌స్పెక్టర్
నాగయ్య




హెడ్ కానిస్టేబుల్
శివకుమార్

వరంగల్ క్రైం, డిసెంబరు 31, మనంన్యూస్: నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్ర పోలీస్ విభాగంలో విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించిన పోలీసు అధికారులకు పతకాలను ప్రకటించింది. ఇందులో సిసిఎస్‌లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న బి.వెంకటసుబ్రహ్మణేశ్వరరావుకు ఉత్తమ సేవా పతకం ప్రకటించగా, పోలీస్ కమిషనరేట్ ఆర్ముడ్ ఇన్‌స్పెక్టర్ కె.నాగయ్య, సిసిఎస్ హెడ్ కానిస్టేబుల్ 851 కె.శివకుమార్‌కు సేవా పతకాలను ప్రకటించింది. పతకాలకు ఎంపికైన పోలీసు అధికారులకు నగర పోలీస్ కమిషనర్ జి.సుధీర్‌బాబు అభినందనలు తెలిపారు.

గిజిగానికి నచ్చిన అవాసం



అహ్లాదకరంగా ఉన్న ఊరకుంట చెరువు



గూళ్ళను చూపిస్తున్న జూపాక సమ్మయ్య



తాడ్వాయి , డిసెంబర్ 31 మనం న్యూస్: ఈ గిజిగాడి గూడు.. ఎంత బావుందో చూడు....ఆహ్లాద కరమైన ప్రదేశం..చెరువు గట్టున ఈత చెట్టు... ఎంతో కాలంగా ఈ గిజిగానికి నచ్చిన అవాసం......గూడు కట్టుకునేందుకు అనువైన చెట్టు గూడు కట్టుకునేందుకు అనువైన ఈతచెట్టు ఎంతో కాలంగా ఈ గిజిగానికి న చ్చిన అవాసం... గూడు కట్టుకునేందుక అణువైన ఈతచెట్టు ఊతమిచ్చే విదంగా ఉంది. పుల్ల పుల్లను, గడ్డి పరకలను అన్నింటిని ఏరి ఆ ఈత చెట్టు కొమ్మలకు గూళ్ళు అల్లిక చేసి తమ పిల్లలకు చలి, ఎండ నుండి కాపాడేందుకే కాకుండు ఇతర పక్షులు, ప్రాణులనుండి రక్షించడానికి ఆ గూళ్ళను రక్షణ కవచంలా నిర్మించాయి. మనుషులు, జంతువులు, పెద్ద పక్షులు లాంటి వాటితో హానీలేకుండా చెరువు గట్టుపై చక్కటి ఆహ్లాదకరమైన ప్రదేశాన్ని ఎంచుకున్నాయి. ప్రతి ఏడాది శీతాకాలం రాగానే ఎక్కడి నుండో గిజిగాళ్ల 20 గల చెట్టుకు చేరుకుంటాయి. గూళ్ళను అల్లుతుంటాయి. ఆ గూళ్లలోనే గుడ్లు పెట్టి పిల్లను కని ఈ గూళ్ళలోనే సీతాకాలం వెల్లేదాకా ఉంటాయి. చలి కాపాడేందుకు గూళ్ళను మెత్తటి అల్లికగా అల్లుతాయి. వెచ్చదనాన్ని ఇచ్చే విదంగా రూపొందిస్తాయి. తాడ్వాయి మండలం కాటాపురం గ్రామం సమీపాన ఊరకుంట చెరువు ఉంటుంది. దీనిలో పచ్చని పూల తీగలు పచ్చిక బయల్ల వలే నాచు అల్లుకుని ఉంటుంది. నిండు కుండ వలే నీటితో నిండుకుంటుంది. చల్లటి ఆహ్లాదాన్ని పక్షులకు అనుకూలంగా ఉంటుంది. .జూపాక సమ్మయ్యకు చెందిన ఇల్లు ఈ కుంటకు పక్కనే ఉంది. ఈ గిజిగాడు గూళ్ళను పరిశీలిస్తుంటాడని తెలిపాడు.

అపరిశుభ్రంగా వీధులు

- కానరాని డ్రైనేజీలు, సీసీ రోడ్లు
- రోడ్లపైనే పారుతున్న మురుగు నీరు
- ఇబ్బందుల్లో కాలనీ వాసులు



గ్రామపంచాయతీ నుంచి జడ్పీ ఉన్నత పాఠశాలకు వెళ్లే రహదారి



గ్రామపంచాయతీ నుంచి మసీదుకు వెళ్లే రహదారి

పెద్దవంగర, మనం న్యూస్: గ్రామాల్లో, పట్టణాల్లో స్వచ్ఛభారత్ పాటించాలని కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు చెబుతున్నప్పటికీ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. ఫలితంగా గ్రామాలు పారిశుధ్య లోపంతో అల్లాడుతున్నాయి. మండలం అపరిశుభ్రతకు నిలయంగా నిలిచింది. డ్రైయినేజీ కాలువలు లేక నీరు రోడ్ల పైనే ప్రవహిస్తోంది. అధికారులు గ్రామాల్లో మురుగునీరు వెళ్లడానికి డ్రైయినేజీలు నిర్మించక పోవడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. పెద్దవంగర కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం సమీపంలోని ఎస్సీ కాలనీ వీధిలో సీసీ రోడ్లు, డ్రైయినేజీలు లేని కారణంగా ఇండ్ల నుంచి వచ్చే వాడకం నీరంతా వచ్చి రోడు మీద నిలవడంతో వాహనలు వె ళ్లేటప్పుడు గుంతలు ఏర్పాడి మురికి నీరు గుంతలో నీరు నిలిచి ఉండటంతో దుర్వాసన వెదజల్లుతోంది. గ్రామపంయచాయతీ నుంచి జడ్పీ ఉన్నత పాఠ శాలకు వెళ్లే వీధిలో డ్రైయినేజీ కాలువలు లేకపోవడంతో ఇంటిలో వాడే నీరు వీధిలోకి చే రుకొని పాదచారులకు, వాహనాలకు తీవ్ర ఇబ్బందులు ఎదురువుతున్నాయి. గ్రామపంచాయతీ నుంచి మసీదుకు వెళ్లే వీధిలో డ్రైయినేజీ కాలువ లేకపోవడంతో ఇండ్ల నుంచి వచ్చే మురుగు నీరు రోడు మీదికి చేరుకొని దుర్వాసన వస్తుంది. దీంతో గ్రామాల్లో దుర్గంధం వెదజల్లుతోంది. ఫలితంగా దోమలు, ఈగలు బెడద ఎక్కువ కావడంతో రోగాలు వ్యాపిస్తున్నాయిని గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి గ్రామాల్లో మురుగు కాలువలు నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.

డ్రైయినేజీలు, సీసీ రోడ్లు నిర్మించాలి



పెద్దవంగర ఎక్స్ రోడ్డు వద్ద గల ఎస్సీ కాలనీలో డ్రైయినేజీలు, సీసీ రోడ్లు లేకపోవడంతో ఇండ్ల నుంచి వచ్చే మురుగు మొత్తం ప్రధాన రహదారులపై పారడంతో బురదమయంగా మారుతున్నాయి. వృద్ధులు, చిన్నారులు నడవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు. ఈ విషయంపై పలు సార్లు సంబంధిత అధికార్ల దృష్టికి తీసుకెల్లినా సమస్యను పరిష్కరించ లేదు. ఇప్పటికైనా రహదారుల వెంట డ్రైయినేజీలు, సీసీ రోడ్లు కటించి మరమ్మతులు చేయాలి.

- జలగం వెంకటేష్ , పెద్దవంగర

నడవడానికి ఇబ్బందిగా ఉంది



అనిల్ పెద్దవంగర

మండల కేంద్రంలో ఏ రహదారి చూసినా మురుగు నీరు ప్రవహించడంతో ప్రధాన రహదారులు అంతా బురదమయంగా మారుతున్నాయి. జడ్పీ ఉన్నత పాఠశాలకు వెళ్లే రహదారుల గుండా నిత్యం వాహనాలు వెళుతుండటంతో ప్రధానరహదారులు అద్వానంగా ఉన్నాయి. ఇండ్ల నుంచి వచ్చే మురుగు నీరు అంతా రహదారిపైకి రావడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రైయినేజీలు కటించి మరమ్మతులు చేయాలి

హరితవనంగా ఎదుళ్ళపల్లి ఉన్నత పాఠశాల



చిట్టడవిని తలపిస్తున్న ఎదుళ్ళపల్లి పాఠశాల

కొత్తగూడ,మనం న్యూస్:మండలంలోని ఎదుళ్ళపల్లి పాఠశాల హరిత వనంగా అలరిస్తున్నది.ముఖ్యమంత్రి మానస పుత్రికగా చెప్పుకొంటున్న హరితహారం కార్యక్రమంను ఇక్కడి ఉపాధ్యాయులు,విద్యార్థులు కలిసి తమ వంతు కర్తవ్యాన్ని నెరవేరుస్తున్నారు.ప్రభుత్వం సంకల్పించిన మేరకు కట్టుబడి వరుసగా మూడు విడతల్లో నాటిన సూమారు 300 పైగా మొక్కలను వారు నాటి ప్రతి మొక్కను కాపాడారు.ప్రస్తుతం పాఠ శాల ఆవరణ అంతా పచ్చని చెట్లతో చిట్టడవిని తలపిస్తుంది. ఎదుళ్ళపల్లి జెడ్‌పి ఉన్నత పాఠశాలలో ప్రస్తుతం 101 మంది వద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు.ఇందులో ప్రతి విద్యార్థికి ఒక్కో మొక్క నుండి మూడు నాలుగు మొక్కలు అప్పగించారు.వారికి బ్రిగేడియర్‌గా పాఠశాలలోని బయోలాజికల్ ఉపాధ్యాయుడు,ఎన్‌జిసి కన్వీనర్ సూరయ్యను నియమించారు.ఆయన పర్యవేక్షణలో ప్రతి మొక్కను విద్యార్థులు దత్తత తీసుకొని సంరక్షిస్తున్నారు.ప్రతి మొక్కకు విద్యార్థి యొక్క పేరును రాసిన నేమ్ బోర్డును ఎర్పాటు చేసారు.ఆ విద్యార్థి ఆమొక్కను కాపాడాల్సిన బాద్యతను అప్పగించారు.దీంతో వారు ప్రతి రోజు మొక్కకు నీటిని పోస్తూ రక్షించుతున్నారు.సెలవు రోజులో కూడా పాఠశాలకు గేట్ లేకపోవడంతో ఇద్దరు ముగ్గురు విద్యార్థులు కాపలాగా ఉంటూ చెట్లకు నీరు పోసి కాపాడుకుంటున్నారు. గత మూడు సంవత్సరాలుగా నాటిన మొక్కలలో మొదటి విడతలో నాటిన మొక్కలు పెద్దవిగా తయారయ్యాయి.హరితహారం కార్యక్రమం ప్రారంభంలో చేసిన ప్రతిజ్ఞ ను విద్యార్థులు ఉపాధ్యాయులు పాటించాలని ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి ఆదేశానుసారం నేడు ఆ పాఠశాల హరిత వనంను తలపిస్తుంది.ఇదే విధంగా అన్ని పాఠశాలల్లో అవలంభిస్తే నాటిన ప్రతి మొక్క బ్రతికి హరితహారం లక్ష్యం నెరవేరుతుందని పర్యావరణ ప్రేమికులు అంటున్నారు.

మొక్కల రక్షణ భత్యం ఇవ్వడం లేదు:: ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి: నాటిన ప్రతి మొక్కను కాపాడి పెంచితే ప్రతి నెల ఒక మొక్కకు రూ.5లు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది అందరికి తెలిసిందే.కాని గత మూడు సంవత్సరాలుగా నేటికి ఒక్క రుపాయి కూడా సంభదిత అధికారులు చెల్లించలేదని ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి చెప్పారు.స్థానిక ఫీల్డ్ అసిస్టెంట్ కు ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని తెలిసింది.

నాటిన ప్రతి మొక్కను కాపాడుకుంటున్నాం


:ఎన్‌జిసి కన్వీనర్ సూరయ్య



ప్రభుత్వ సంకల్పం మేరకే కాకుండా పర్యావరణ సమతుల్యతను కాపాడుకొనే బాద్యత ప్రతి ఒక్కరిలో ఉండాలనే ఇప్పటి నుండే విద్యార్థులకు అవగాహణ కల్పించామని సూరయ్య తెలిపారు.దీంతో విద్యార్థులు ముందుకు వచ్చి స్వచ్ఛందగా నాటిన ప్రతి మొక్కను కాపాడుకుంటున్నామని వివరించారు.ప్రతి మొక్కను విద్యార్థులకు దత్తత ఇచ్చి వాటి సంరక్షణ బాధ్యతను అప్పగించామన్నారు.విద్యార్థుల కృషి ఫలితమే నేటి హరితవనం అని ఆయన కొనియాడారు.

దక్షిణ భారతదేశంలో అత్యంత ఎత్తైన రాష్ట్రం ఏది?

1. కిందివాటిలో ట్రపియన్ నైసర్గిక స్వరూపంగా దేన్ని అభివర్ణిస్తారు?
   1) దక్కన్ పీఠభూమి
   2) ఉత్తర మైదానాలు
   3) పశ్చిమ కనుమలు
   4) తూర్పు కనుమలు
2. హరిశ్చంద్ర కొండలు ఏ రాష్ట్రంలో ఉన్నాయి?
   1) మహారాష్ట్ర 2) గుజరాత్
   3) ఛత్తీస్‌గఢ్ 4) అసోం
3. కిందివాటిలో సరికాని జత ఏది?
   1) అజంతా గుహలు - మహారాష్ట్ర
   2) బాబుబుడాన్ కొండలు - అసోం
   3) పళని కొండలు - తమిళనాడు
   4) వావుల్‌మలై శిఖరం - కర్ణాటక
4. నీలగిరి కొండల్లో ఎత్తైన శిఖరం ఏది?
   1) అనైముడి 2) ఉదకమండలం
   3) దొడబెట్ట 4) కల్సూభాయ్
5. పశ్చిమ కనుమలకు సంబంధించి కిందివాటిలో సరికానిది ఏది?
   1) ఇవి ఉత్తరాన తపతి నది నుంచి దక్షిణాన కన్యాకుమారి వరకు విస్తరించి ఉన్నాయి
   2) తూర్పు కనుమలతో పోలిస్తే వీటి ఎత్తు తక్కువ
   3) ఇవి పీఠభూమి వైపు కంటే అరేబియా సముద్రం వైపు అధికంగా వాలి ఉంటాయి
   4) ఇవి సుమారు 1600 కి.మీ. పొడవు విస్తరించి ఉన్నాయి
6. జీవవైవిధ్య ప్రాంతమైన 'సైలెంట్ వ్యాలీ' ఏ రాష్ట్రంలో ఉంది?
   1) కేరళ 2) కర్ణాటక
   3) తమిళనాడు 4) పశ్చిమ బెంగాల్
7. దక్షిణ భారతదేశంలో అత్యంత ఎత్తైన రాష్ట్రం ఏది?
   1) మహారాష్ట్ర 2) తెలంగాణ
   3) గోవా 4) కర్ణాటక
8. దిల్వారా దేవాలయం ఏ పర్వతాల్లో ఉంది?
   1) వింధ్య పర్వతాలు
   2) సాత్పూర పర్వతాలు
   3) సహ్యాద్రి పర్వతాలు
   4) ఆరావళి పర్వతాలు
9. పశ్చిమ కనుమల్లో, ద్వీపకల్ప పీఠభూమిలో అతి ఎత్తైన శిఖరం ఏది?
   1) గురుశికార్ 2) అనైముడి
   3) సారామతి 4) దూప్‌గఢ్
10. అనైముడి శిఖరం ఏ రాష్ట్రంలో ఉంది?
   1) కర్ణాటక 2) కేరళ
   3) తమిళనాడు 4)మహారాష్ట్ర
11. పర్వతాలు, ఎత్తైన శిఖరాలకు సంబంధించి కిందివాటిలో సరికాని జత ఏది?
   1) ఆరావళి పర్వతాలు - గురుశికార్
   2) అన్నామలై కొండలు - అనైముడి
   3) సాత్పూరా శ్రేణులు - దూప్‌గఢ్
   4) రాజమహల్ కొండలు - సారామతి
12. సాత్పూర శ్రేణులు ఏయే నదుల మధ్య విస్తరించి ఉన్నాయి?
   1) నర్మద, సోన్ 2) నర్మద, తపతి
   3) నర్మద, చంబల్ 4) తపతి, చంబల్
13. గ్రానరీ ఆఫ్ కేరళ అని పిలిచే కనుమ ఏది?
   1) బోర్ ఘాట్ 2) థాల్ ఘాట్
   3) బాల్ ఘాట్ 4) పాల్ ఘాట్
14. కొడైకెనాల్ వేసవి విడిది కేంద్రం ఏ కొండల్లో ఉంది?
   1) పళని కొండలు
   2) నీలగిరి కొండలు
   3) అన్నామలై కొండలు
   4) ఇలైమలై కొండలు
15. వింధ్య పర్వతాలు, సాత్పూర పర్వతాల మధ్య ప్రవహించే నది ఏది?
   1) తపతి 2) నర్మద
   3) సోన్ 4) చంబల్
16. సాత్పూర, అంజతా పర్వతాల మధ్య ప్రవహించే నది ఏది?
   1) తపతి 2) నర్మద
   3) సబర్మతి 4) గోదావరి
17. మౌంట్ అబూ వేసవి విడిది కేంద్రం ఏ పర్వతాల్లో ఉంది?
   1) సాత్పూర పర్వతాలు
   2) వింధ్య పర్వతాలు
   3) సహ్యాద్రి పర్వతాలు
   4) ఆరావళి పర్వతాలు
18. రూఫ్ ఆఫ్ ది సౌత్ అని ఏ రాష్ట్రాన్ని పిలుస్తారు?
   1) తెలంగాణ 2) ఆంధ్రప్రదేశ్
   3) ఛత్తీస్‌గఢ్ 4) కర్ణాటక
19. భారతదేశాన్ని ఉత్తర, దక్షిణ భాగాలుగా విభజించే పర్వత శ్రేణులేవి?
   1) ఆరావళి పర్వతాలు
   2) పశ్చిమ కనుమలు
   3) వింధ్య, సాత్పూర పర్వతాలు
   4) సహ్యాద్రి పర్వతాలు
20. క్వీన్ ఆఫ్ హిల్‌స్టేషన్స్ అని దేన్ని పిలుస్తారు?
   1) మౌంట్ అబూ 2) ఊటీ
   3) కొడైకెనాల్ 4) పచ్‌మరి
21. పచ్‌మరి వేసవి విడిది కేంద్రం ఏ కొండల్లో ఉంది?
   1) మహదేవ్ కొండలు
   2) కైమోర్ శ్రేణులు
   3) రాజమహల్ కొండలు
   4) పళని కొండలు
22. పశ్చిమ కనుమలు, తూర్పు కనుమలు ఎక్కడ కలుసుకుంటాయి?
   1) కార్డమమ్ 2) షవరాయ్
   3) పళని 4) నీలగిరి
23. మైకాల్ పర్వత శ్రేణి ఎక్కడ వ్యాపించి ఉంది?
   1) రాజస్థాన్ 2) తమిళనాడు
   3) హరియాణా 4) ఛత్తీస్‌గఢ్
24. భారత ద్వీపకల్పంలో సహ్యాద్రి పర్వత శ్రేణి అని పిలిచే పర్వత శ్రేణి ఏది?
   1) పశ్చిమ కనుమలు
   2) నీలగిరి పర్వతాలు
   3) తూర్పు కనుమలు
   4) సాత్పూర పర్వతాలు
25. షవరాయ్ పర్వతాలు ఏ రాష్ట్రంలో విస్తరించి ఉన్నాయి?
   1) కేరళ 2) కర్ణాటక
   3) తమిళనాడు 4) గుజరాత్
26. హిమాలయ పర్వత వ్యవస్థ ఏ యుగానికి చెందింది?
   1) పూర్వ కేంబ్రియన్



కాంపిటీటివ్ ఎగ్జామ్స్
జాగ్రఫీ

   2) పేలియోజోయిక్
   3) మీసోజోయిక్ 4) టెర్షియరీ
27. ఉత్కళ మైదానంలో ఉన్న ప్రముఖ డెల్టా ఏది?
   1) పెన్నా 2) కావేరి
   3) మహానది 4) గంగానది
28. జతపరచండి

తీరం	రాష్ట్రం
i. సర్కార్ తీరం	a. పశ్చిమ బెంగాల్
ii. వంగ తీరం	b. ఒడిశా
iii. కోరమాండల్ తీరం	c. ఆంధ్రప్రదేశ్
iv. ఉత్కళ తీరం	d. తమిళనాడు

   1) i-b, ii-c, iii-d, iv-a
   2) i-c, ii-b, iii-d, iv-a
   3) i-c, ii-a, iii-b, iv-d
   4) i-c, ii-a, iii-d, iv-b
29. దివైర్, దేసూరి, పిప్లిఘాట్ తదితర కనుమలు ఏ పర్వత శ్రేణుల్లో ఉన్నాయి?
   1) పశ్చిమ కనుమలు
   2) తూర్పు కనుమలు
   3) ఆరావళి పర్వతాలు
   4) వింధ్య, సాత్పూర పర్వతాలు
30. థాల్ ఘాట్, బోర్ ఘాట్, పాల్ ఘాట్ తదితర కనుమలు ఏ పర్వతాల్లో ఉన్నాయి?
   1) వింధ్య పర్వతాలు
   2) సాత్పూర శ్రేణులు
   3) పశ్చిమ కనుమలు
   4) తూర్పు కనుమలు
31. కల్సూభాయ్ శిఖరం ఏ రాష్ట్రంలో ఉంది?
   1) మహారాష్ట్ర 2) కేరళ
   3) కర్ణాటక 4) తమిళనాడు
32. కేరళలో నీలగిరి కొండల తర్వాత విస్తరించి ఉన్న పశ్చిమ కనుమలను ఏమంటారు?
   1) బాబు బుడాన్ కొండలు
   2) ఇలైమలై పర్వతాలు
   3) పంచమలై కొండలు
   4) కైమూర్ పర్వత శ్రేణి
33. కిందివాటిలో అతిపురాతన ముడుత పర్వతాలేవి?
   1) హిమాలయాలు
   2) ఆరావళి పర్వతాలు
   3) పశ్చిమ కనుమలు
   4) వింధ్య పర్వతాలు
34. గౌరీశంకర్ శిఖరం ఏ పర్వతాల్లో ఉంది?
   1) హిమాలయాలు
   2) సహ్యాద్రి పర్వతాలు
   3) తూర్పు కనుమలు
   4) సాత్పూర పర్వతాలు
35. భారతదేశంలోనే ఎత్తైన జోగ్/జొరసొప్పా జలపాతం ఏ నదిపై ఉంది?
   1) కావేరి నది 2) శివ సముద్రం
   3) జోగ్ నది 4) శరావతి
36. తూర్పు కనుమలు ఏ శిలలతో ఏర్పడ్డాయి?
   1) బసాల్ట్, నీస్ 2) గ్రానైట్, బసాల్ట్
   3) ఖొండాలైట్, షిస్ట్
   4) ఖొండాలైట్, చార్నోకైట్
37. కిందివాటిలో సరికాని జత ఏది?
   1) మెరీనా బీచ్ - తమిళనాడు
   2) కోవలం బీచ్ - కేరళ
   3) మైపాడు బీచ్ - ఆంధ్రప్రదేశ్
   4) గంగాసాగర్ బీచ్ - గుజరాత్
38. కిందివాటిలో తమిళనాడుకు చెందని కొండలేవి?
   1) జవ్వాది కొండలు
   2) మైకాల్ పర్వతాలు
   3) గొండుమలై కొండలు
   4) పంచమలై కొండలు
39. కేరళలోని తీరాన్ని ఏమంటారు?
   1) కెనరా తీరం 2) కొంకణ్ తీరం
   3) మలబార్ తీరం 4) చోళ తీరం
40. అష్టముడి, వెంబనాడ్ సరస్సులు ఏ తీరంలో ఉన్నాయి?
   1) కోరమాండల్ 2) కొంకణ్
   3) మలబార్ 4) వంగ
41. ఆటుపోటులకు ప్రసిద్ధి చెందిన మైదానం?
   1) ఉత్కళ మైదానం
   2) గుజరాత్ మైదానం
   3) కొంకణ్ మైదానం
   4) కేరళ మైదానం
42. మహారాష్ట్రలోని తీర మైదానాన్ని ఏమని పిలుస్తారు?
   1) మలబార్ మైదానం
   2) వంగ మైదానం
   3) కొంకణ్ మైదానం
   4) రాణ్ ఆఫ్ కచ్ మైదానం
43. లాగూన్‌లు, కాయల్స్‌కు ప్రసిద్ధి చెందిన తీరం ఏది?
   1) మలబార్ తీరం 2) ఉత్కళ తీరం
   3) కొంకణ్ తీరం 4) వంగ తీరం
44. దక్కన్ పీఠభూమికి, కొంకణ్ మైదానానికి మధ్య ఉన్న ముఖ్యమైన దారులేవి?
   1) థాల్‌ఘాట్, పాల్‌ఘాట్
   2) పాల్‌ఘాట్, పెన్‌కోట్టై ఖాళీ ప్రదేశం
   3) పాల్‌ఘాట్, బోర్‌ఘాట్
   4) బోర్‌ఘాట్, థాల్‌ఘాట్
45. మహారాష్ట్రలో అతి ఎత్తైన గిరి విహార స్థలం ఏది?
   1) పంచ్‌గని 2) మహాబలేశ్వర్
   3) మతేరాన్ 4) చికల్‌ధారా
46. మలబార్ తీరంలోని వెనుక జలాలను ఏమని పిలుస్తారు?
   1) కోర్స్ 2) థరియన్
   3) కాయల్స్ 4) కోస్
47. కళింగ తీరమైదానం ఏ రాష్ట్రంలో విస్తరించి ఉంది?
   1) పశ్చిమ బెంగాల్ 2) ఆంధ్రప్రదేశ్
   3) ఒడిశా 4) కర్ణాటక
48. కిందివాటిలో తూర్పు కనుమలకు చెందని కొండలేవి?
   1) పంచమలై కొండలు
   2) షెవరాయ్ కొండలు
   3) పాలకొండలు 4) పళని కొండలు
49. నిమజ్జిత తీరం అని దేన్ని పిలుస్తారు?
   1) రాణ్ ఆఫ్ కచ్ తీరం
   2) కోరమండల్ తీరం
   3) మలబార్ తీరం 4) కొంకణ్ తీరం
50. బసాల్ట్ నేలలకు ప్రసిద్ధి చెందిన తీర మైదానం ఏది?
   1) కొంకణ్ మైదానం
   2) కెనరా మైదానం
   3) మలబార్ మైదానం
   4) వంగ మైదానం
51. యాలకుల కొండలు ఏ రాష్ట్రంలో విస్తరించి ఉన్నాయి?
   1) కర్ణాటక 2) గోవా
   3) కేరళ 4) మహారాష్ట్ర
52. పశ్చిమ కనుమలు.. నీలగిరి కొండలను ఏ ప్రాంతంలో కలుస్తాయి?
   1) గూడూరు 2) గుడలూరు
   3) కొడైకెనాల్ 4) కన్యాకుమారి

సమాధానాలు

1) 3;	2) 1;	3) 2;	4) 3;
5) 2;	6) 1;	7) 4;	8) 4;
9) 2;	10) 2;	11) 4;	12) 2;
13) 4;	14) 1;	15) 2;	16) 1;
17) 4;	18) 4;	19) 3;	20) 2;
21) 1;	22) 4;	23) 4;	24) 1;
25) 3;	26) 4;	27) 3;	28) 4;
29) 3;	30) 3;	31) 1;	32) 2;
33) 2;	34) 1;	35) 4;	36) 4;
37) 4;	38) 2;	39) 3;	40) 3;
41) 2;	42) 3;	43) 1;	44) 4;
45) 2	46) 3;	47) 3;	48) 4;
49) 3;	50) 1;	51) 3;	52) 2.

ప్రవేశాలు
బిట్‌శాట్ - 2018

దేశంలోనే ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థ.. బిట్స్ పిలానీ 2018లో వివిధ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే బిట్‌శాట్-2018కి ప్రకటన విడుదల చేసింది.

- కోర్సులు: బీఈ (కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్, కెమికల్ ఇంజనీరింగ్, బయోటెక్నాలజీ.
- అర్హత: 60 శాతం అగ్రిగేట్ మార్కులతో ఇంటర్మీడియెట్ ఎంపీసీ/10+2 ఉత్తీర్ణత. మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీల్లో ప్రతి సబ్జెక్టులో 50 శాతం మార్కులు రావాలి.
- దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- దరఖాస్తు రుసుం: రూ.2750 (మహిళలకు రూ.2250)
- ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ: మార్చి 13, 2018
- వెబ్‌సైట్: www.bitsadmission.com

ప్రపంచంలో అత్యంత ఖరీదైన నగరం ఏది?



కాంపిటీటివ్ ఎగ్జామ్స్
కరెంట్ అఫైర్స్

1. **2017 జూలై 13న చైనాకు చెందిన మానవ హక్కుల కార్యకర్త లియు జియవోబో మరణించారు. ఆయనకు నోబెల్ శాంతి బహుమతి ఏ సంవత్సరంలో లభించింది?**
   1) 2008 2) 2009
   3) 2010 4) 2011
2. **2017 జూలైలో 18వ ఇంటర్నేషనల్ ఇండియన్ ఫిల్మ్ అకాడమీ (ఐఫా) అవార్డుల ఉత్సవాన్ని ఏ నగరంలో నిర్వహించారు?**
   1) మాడ్రిడ్ 2) న్యూయార్క్
   3) టోరాంటో 4) దుబాయ్
3. **2017 జూలై 15న ప్రతిష్ఠాత్మక వింబుల్డన్ మహిళల సింగిల్స్ టెన్నిస్ టైటిల్‌ను కైవసం చేసుకున్న క్రీడాకారిణి ఎవరు?**
   1) వీనస్ విలియమ్స్
   2) ఏంజెలిక్ కెర్బర్
   3) గార్బిన్ ముగురుజా
   4) కరోలిన్ వోజ్నియాకి
4. **2017 మార్చిలో 'సెంటర్స్ ఫర్ మెడికేర్ అండ్ మెడికెయిడ్ సర్వీసెస్'కు సారధిగా నియమితురాలైన భారతీయ అమెరికన్ ఎవరు?**
   1) అంజలి త్రిపాఠి 2) టీనా షా
   3) ప్రమీలా జయపాల్ 4) సీమా వర్మ
5. **ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని ఏ తేదీన నిర్వహిస్తారు?**
   1) మార్చి 12 2) మార్చి 15
   3) ఏప్రిల్ 12 4) ఏప్రిల్ 15
6. **గొల్లపూడి శ్రీనివాస్ జాతీయ అవార్డు (2016)కు ఏ దర్శకుడిని ఎంపిక చేశారు?**
   1) రామ్ మధ్వానీ 2) రామ్‌రెడ్డి
   3) హేమంత్‌రావు
   4) రాజేంద్రసింగ్ బాబు
7. **2017 మార్చిలో అమెరికాలో ప్రతిష్ఠాత్మక 'రీజెనెరాన్ సైన్స్ టాలెంట్ సెర్చ్' పోటీలో మొదటి స్థానంలో నిలిచిన భారతీయ అమెరికన్ టీనేజర్ ఎవరు?**
   1) ఇంద్రాణి దాస్ 2) అర్జున్ రమణి
   3) అర్చనా వర్మ 4) వృందా మదన్
8. **కిందివాటిలో ప్రస్తుతం ఏ దేశానికి మహిళా ప్రధానమంత్రి లేరు?**
   1) నార్వే 2) బంగ్లాదేశ్
   3) యునైటెడ్ కింగ్‌డమ్
   4) నెదర్లాండ్స్
9. **బ్రిటన్‌కు చెందిన 'టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ (టీహెచ్‌ఈ)' 2017కు ప్రకటించిన ఉత్తమ యూనివర్సిటీల ర్యాంకింగ్స్‌లో 8వ ర్యాంక్ సాధించిన భారత విద్యా సంస్థ ఏది?**
   1) భారతీయార్ యూనివర్సిటీ - కోయంబత్తూర్
   2) ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్, బెంగళూరు
   3) జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ, న్యూఢిల్లీ
   4) విశ్వభారతి యూనివర్సిటీ - కోల్‌కతా
10. **ప్రపంచ మూత్రపిండాల దినోత్సవాన్ని (వరల్డ్ కిడ్నీ డే) ఏ రోజున నిర్వహిస్తారు?**
    1) జనవరి రెండో గురువారం
    2) ఫిబ్రవరి రెండో గురువారం
    3) మార్చి రెండో గురువారం
    4) ఏప్రిల్ రెండో గురువారం
11. **ఆర్‌బీఐ డిప్యూటీ గవర్నర్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?**
    1) సుభాష్ గార్గ్ 2) శక్తికాంత దాస్
    3) మైకేల్ పాత్రా 4) బి.పి.కనుంగో
12. **భారత ప్రభుత్వం.. బ్రిటిష్ విధానానికి అనుగుణంగా ఏప్రిల్ - మార్చి ఆర్థిక సంవత్సరాన్ని ఎప్పుడు ఆమోదించింది?**
    1) 1857 2) 1867
    3) 1877 4) 1887
13. **కోర్టు ధిక్కార కేసులో జస్టిస్ సీఎస్ కర్ణన్‌కు సుప్రీంకోర్టు అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. ఆయన ఏ హైకోర్టుకు న్యాయమూర్తిగా వ్యవహరిస్తున్నారు?**
    1) ఢిల్లీ హైకోర్టు 2) కలకత్తా హైకోర్టు
    3) పాట్నా హైకోర్టు
    4) గుజరాత్ హైకోర్టు
14. **ఏప్రిల్ - మార్చి ఆర్థిక సంవత్సర విధానానికి స్వస్తి పలికి, జనవరి - డిసెంబర్ ఆర్థిక సంవత్సరానికి మారాలని సూచించిన ఆర్థిక వ్యవహారాల స్థాయి సంఘానికి నేతృత్వం వహించిందెవరు?**
    1) మల్లికార్జున్ ఖర్గే 2) పి.చిదంబరం
    3) సచిన్ పైలట్ 4) వీరప్ప మొయిలీ
15. **న్యూయార్క్‌లో ఇటీవల నిర్వహించిన వేలంలో ప్రఖ్యాత భారతీయ చిత్రకారుడు రాజా రవివర్మ వేసిన ఏ చిత్రం రూ.11 కోట్లకు అమ్ముడుపోయింది?**
    1) శకుంతల 2) అహల్య
    3) దమయంతి 4) సరస్వతి
16. **మార్టిన్ లండ్‌స్టెడ్ ఏ కంపెనీకి ప్రెసిడెంట్, సీఈవోగా ఉన్నారు?**
    1) ఫోర్డ్ 2) వోల్వో
    3) జనరల్ మోటార్స్ 4) టయోటా
17. **ఎకనమిస్ట్ ఇంటెలిజెన్స్ యూనిట్ (ఈఐయూ) నివేదిక ప్రకారం ప్రపంచంలో నివాసయోగ్యమైన అత్యంత చౌక నగరం?**
    1) ఆల్మటి, కజకిస్థాన్
    2) లాగోస్, నైజీరియా
    3) కరాచీ, పాకిస్థాన్
    4) బుకారెస్ట్, రుమేనియా
18 **ఎకనమిస్ట్ ఇంటెలిజెన్స్ యూనిట్ సర్వే ప్రకారం భారత్‌లో అత్యంత చౌక అయిన నగరం ఏది?**
    1) చెన్నై 2) ముంబై
    3) బెంగళూరు 4) న్యూఢిల్లీ
19. **ప్రపంచంలో అత్యంత ఖరీదైన నగరం ఏది?**
    1) హాంగ్‌కాంగ్ 2) సింగపూర్
    3) జ్యూరిచ్ 4) కోపెన్‌హాగెన్
20. **భారత్‌లో పర్యటించిన షౌకతాలీ సోధున్ ఏ దేశానికి ఉప ప్రధానమంత్రి**
    1) అజర్‌బైజాన్ 2) మాల్దీవులు
    3) ఆర్మీనియా 4) మారిషస్
21. **ప్రముఖ బహుళజాతి ఉత్పత్తి సంస్థ వోల్వో ఏ దేశానికి చెందింది?**
    1) స్వీడన్ 2) నార్వే
    3) నెదర్లాండ్స్ 4) జర్మనీ
22. **కె.సి.కె అంతర్జాతీయ అవార్డులను ఏ రంగంలో విశిష్ట కృషి చేసినవారికి ప్రదానం చేస్తారు?**
    1) చలనచిత్ర రంగం 2) పత్రికా రంగం
    3) సామాజిక సేవ 4) ప్రజా సేవ
23. **ఫోర్బ్స్ 'ప్రపంచ బిలియనీర్లు - 2017' జాబితాలో ముకేశ్ అంబానీకి ఏ స్థానం లభించింది?**
    1) 31 2) 41 3) 33 4) 43
24. **ఫోర్బ్స్ బిలియనీర్ల జాబితాలో రెండో స్థానాన్ని పొందిన వారెన్ బఫెట్ ఏ సంస్థకు అధిపతి?**
    1) అమెజాన్ 2) ఒరాకిల్
    3) వెరైజాన్ 4) బెర్క్‌షైర్ హతవే
25. **ఫార్చ్యూన్ 'ప్రపంచంలోని 50 మంది గొప్ప నాయకుల' జాబితాలో 26వ స్థానం దక్కించుకున్న భారతీయ మహిళ ఎవరు? (ఈ జాబితాను 2017, మార్చిలో విడుదల చేశారు)**
    1) కిరణ్ మజుందార్ షా
    2) చందా కొశ్చర్
    3) సావిత్రి జిందాల్
    4) అరుంధతీ భట్టాచార్య
26. **ఫార్చ్యూన్ ప్రపంచంలోని 50 మంది గొప్ప నాయకుల జాబితాలో అగ్రస్థానం ఎవరికి లభించింది?**
    1) థియో ఎప్‌స్టిన్ 2) జాక్ మా
    3) పోప్ ఫ్రాన్సిస్ 4) మెలిండా గేట్స్
27. **ఇంటర్నెట్ సంస్థ టికోనా నెట్‌వర్క్స్‌కు చెందిన 4జీ వ్యాపారాన్ని రూ.1600 కోట్లకు కొనుగోలు చేసిన సంస్థ ఏది?**
    1) వొడాఫోన్ 2) ఎయిర్‌టెల్
    3) రిలయన్స్ జియో 4) బీఎస్ఎన్ఎల్
28. **'స్టేట్ ఆఫ్ ది ఇయర్' పురస్కారాన్ని ప్రముఖ టీవీ చానల్ 'సీఎన్‌బీసీ టీవీ18' ఏ రాష్ట్రానికి ప్రదానం చేసింది?**
    1) మహారాష్ట్ర 2) తెలంగాణ
    3) గుజరాత్ 4) ఆంధ్రప్రదేశ్
29. **2017 మార్చి 28, 29 తేదీల్లో జీ-20 ఫ్రేమ్‌వర్క్ వర్కింగ్ గ్రూప్ (ఎఫ్‌డబ్ల్యూజీ) సమావేశాలకు ఆతిథ్యమిచ్చిన నగరం ఏది?**
    1) పనాజీ 2) న్యూఢిల్లీ
    3) వారణాసి 4) భోపాల్
30. **2017 మార్చిలో అమెరికాకు చెందిన ఫైనాన్షియల్ మ్యాగజైన్ 'బ్యారన్స్', వరల్డ్ 30 బెస్ట్ సీఈవోల జాబితాను విడుదల చేసింది. దీనిలో చోటు దక్కించుకున్న హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఎండీ ఎవరు?**
    1) దీపక్ పరేఖ్ 2) రానా కపూర్
    3) ఆదిత్య పూరి 4) దీపక్ మిశ్రా
31. **భారత క్రికెట్ జట్టు బోర్డర్ - గవాస్కర్ ట్రోఫీని ఏ దేశాన్ని ఓడించి కైవసం చేసుకుంది?**
    1) వెస్టిండీస్ 2) ఇంగ్లండ్
    3) న్యూజిలాండ్ 4) ఆస్ట్రేలియా

సమాధానాలు

1) 3; 2) 2; 3) 3; 4) 4;
5) 2; 6) 3; 7) 1; 8) 4;
9) 2; 10) 3; 11) 4; 12) 2;
13) 2; 14) 4; 15) 3; 16) 2;
17) 1; 18) 3; 19) 2; 20) 4;
21) 1; 22) 2; 23) 3; 24) 4;
25) 4; 26) 1; 27) 2; 28) 4;
29) 3; 30) 3; 31) 4

జీ-20

ప్రపంచంలోని 20 అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల కూటమే జీ-20 లేదా గ్రూప్ ఆఫ్ ట్వంటీ 20. ఇది 1999లో ఆర్థిక మంత్రులు, కేంద్ర బ్యాంకుల గవర్నర్ల సమావేశంగా ఏర్పడింది. అయితే 2008లో ఏర్పడిన ఆర్థిక మాంద్యం తర్వాత ఇది దేశాధినేతల శిఖరాగ్ర సదస్సుగా రూపాంతరం చెందింది. ఈ వేదికలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థలోని ముఖ్యమైన అంశాలను చర్చిస్తారు. జీ-20లో అర్జెంటీనా, ఆస్ట్రేలియా, బ్రెజిల్, కెనడా, చైనా, ఫ్రాన్స్, జర్మనీ, భారత్, ఇండోనేషియా, ఇటలీ, జపాన్, మెక్సికో, రష్యా, సౌదీ అరేబియా, దక్షిణ కొరియా, దక్షిణాఫ్రికా, టర్కీ, యునైటెడ్ కింగ్‌డమ్, యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా దేశాలతోపాటు యూరోపియన్ యూనియన్ (ఈయూ) సంస్థకు కూడా సభ్యత్వం ఉంది. జీ-20 దేశాలు.. ప్రపంచంలో మూడింట రెండింతల జనాభా కలిగి ఉన్నాయి. ప్రపంచ జీడీపీలో 85 శాతం, ప్రపంచ వాణిజ్యంలో 80 శాతం వాటా కలిగి ఉన్నాయి. జీ-20 తొలి శిఖరాగ్ర సదస్సును 2008 నవంబర్‌లో అమెరికా రాజధాని వాషింగ్టన్ డి.సి.లో నిర్వహించారు.

12వ జీ-20 సదస్సు

12వ జీ-20 శిఖరాగ్ర సదస్సును 2017 జూలై 7, 8 తేదీల్లో జర్మనీలోని హాంబర్గ్ నగరంలో నిర్వహించారు.



ఈ సదస్సుకు సౌదీ అరేబియా రాజు సల్మాన్ మినహా మిగతా సభ్యదేశాల దేశాధినేతలు లేదా ప్రభుత్వ నేతల హాజరయ్యారు. సౌదీ అరేబియా తరపున ఆ దేశ మంత్రి ఇబ్రహీం అబ్దుల్ అజీజ్ అల్ - అసఫ్ పాల్గొన్నారు. సభ్యదేశాల నాయకులతోపాటు గినియా, నెదర్లాండ్స్, నార్వే, సెనెగల్, సింగపూర్, స్పెయిన్, స్విట్జర్లాండ్, వియత్నాం దేశాల నేతలు కూడా అతిథులుగా పాల్గొన్నారు. పలు అంతర్జాతీయ సంస్థల అధిపతులు కూడా హాంబర్గ్ సదస్సులో పాల్గొనడం విశేషం. వీరిలో ఐక్యరాజ్యసమితి, ప్రపంచ బ్యాంక్, అంతర్జాతీయ ద్రవ్యనిధి, ఆహార వ్యవసాయ సంస్థ, అంతర్జాతీయ కార్మిక సంస్థ, ప్రపంచ వాణిజ్య సంస్థ, ప్రపంచ ఆరోగ్య సంస్థ, ఆర్గనైజేషన్ ఫర్ ఎకనమిక్ కోఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్ సంస్థల అధిపతులున్నారు.

హాంబర్గ్ సదస్సులో నేతలు ప్రధానంగా ఉగ్రవాదంపై చర్చించారు. ఉగ్రవాద స్థావరాలను సమూలంగా నిర్మించాలని, వాటికి నిధులు, ఆయుధాల సరఫరాను కట్టడి చేయాలని పిలుపునిచ్చారు. ఉగ్రవాదానికి సంబంధించిన సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోవాలని, నిఘా వర్గాల మధ్య సమన్వయాన్ని పెంపొందించుకోవాలని ఒక సంయుక్త ప్రకటనను విడుదల చేశారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి ఉగ్రవాదంపై తన గళాన్ని వినిపించారు. ఉగ్రవాదులను ప్రోత్సహిస్తున్న దేశాలపై గట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. ఉగ్రవాద నిర్మూలన కోసం మోదీ 11 అంశాల కార్యాచరణ అజెండాను సదస్సులో ప్రతిపాదించారు.

ఉగ్రవాద వ్యతిరేక పోరాటంతోపాటు వాతావరణ మార్పులు, ప్రపంచ వాణిజ్యం, వలసల సమస్య, పెట్టుబడులు తదితర కీలకాంశాలపై సభ్యదేశాల నేతలు చర్చించారు. వాతావరణమార్పులు తప్ప మిగిలిన కీలకాంశాలపై సభ్యదేశాలు ఏకాభిప్రాయాన్ని సాధించగలిగాయి. వాతావరణ మార్పులపై కుదిరిన పారిస్ ఒప్పందాన్ని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వ్యతిరేకిస్తున్నారు. హాంబర్గ్ జీ-20 సదస్సు సందర్భంగా ఐదు బ్రిక్స్ దేశాధినేతల అనధికార సమావేశం కూడా జరిగింది. ఈ సందర్భంగానే ప్రధాని మోదీ.. చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌ను కలుసుకున్నారు. సదస్సుకు హాజరైన వివిధ దేశాధినేతలతో విడివిడిగా ద్వైపాక్షిక చర్చలు కూడా జరిపారు.

జీ-20 సదస్సులు

సంవత్సరం	ఆతిథ్య నగరం	దేశం
2008 నవంబర్	వాషింగ్టన్ డిసి	అమెరికా
2009 ఏప్రిల్	లండన్	యూకే
2009 సెప్టెంబర్	పిట్స్‌బర్గ్	అమెరికా
2010 జూన్	టోరంటో	కెనడా
2010 నవంబర్	సియోల్	దక్షిణ కొరియా
2011 నవంబర్	కేన్స్	ఫ్రాన్స్
2012 జూన్	లాస్‌కబోస్	మెక్సికో
2013 సెప్టెంబర్	సెయింట్‌పీటర్స్‌బర్గ్	రష్యా
2014 నవంబర్	బ్రిస్బేన్	ఆస్ట్రేలియా
2015 నవంబర్	అంతాల్యా	టర్కీ
2016 సెప్టెంబర్	హాంగ్‌జూ	చైనా
2017 జూలై	హాంబర్గ్	జర్మనీ

13వ జీ-20 శిఖరాగ్ర సదస్సును 2018లో అర్జెంటీనా రాజధాని బ్యూనస్ ఎయిర్స్‌లో నిర్వహించనున్నారు.


జయశంకర్

వాసవిక్లబ్ అధ్యక్షుని ఎన్నిక

చిట్యాల/మనంన్యూస్ఃడిసెంబర్31,మండలంలోని నైన్పాక గ్రామంలోని వాసవిక్లబ్ శ్రీరామలింగేశ్వరస్వామి మండల అధ్యక్షునిగా నూకవీరయ్యను ఎన్నుకున్నట్లు డిప్యూటి గవర్నర్ అడ్డగూడి రాజేందర్ తెలిపారు.ప్రధానకార్యదర్శిగా కొమురవెళ్ళి రాజు,కోశాధికారి చిన్నాల రమేష్,ఉపాధ్యక్షులు భూపతి వేణు,సహాయకార్యదర్శి అకినెపల్లి మధునయ్య,ప్రచార కార్యదర్శి తనుకు శ్రీనివాస్,లను ఏకగ్రావంగా ఎన్నుకున్నట్లు జోన్ చైర్మన్ గౌరిశెట్టి తిరుపతి తెలిపారు.

వణికిస్తున్న చలిపులి

దినదినం తగ్గిపోతున్న ఉష్ణోగ్రతలు



చలి మంటలు వేసుకున్న దృశ్యం

మహదేవ్పూర్,డిసెంబర్ 31,మనం న్యూస్ః దిన దినం తగ్గుతున్న ఉష్ణోగ్రతలతో చలి విజృంభిస్తున్నది. మండలంలో గత వారం రోజుల కంటే చలి తీవ్రత ఎక్కువైంది.రోజు రోజు కు తగ్గిపోతున్న ఉష్ణోగ్రతలకు తోడు గా అటవి ,గోదావరి ఈదురు గాలులతో ప్రజలు వణికిపోతున్నారు.చిన్నారులు,వృద్ధులే కాకుండా యువతి,యువకులు సైతం చలికి గజగజ లాడుతున్నారు.చలి నుండి కాపాడుకోవ డానికి ప్రజలు నానా తంటాలు పడుతున్నారు.మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో ప్రజలు, చిన్న చితక,ముసలి,ముతక చలి తీవ్రత నుండి ఉపశమనం పొందే ందుకు తెల్లవారు జామునా, సయంకాల సమయంలో వేళల్లో చలి మంటలు వేసుకుంటూ, వెచ్చదనాన్ని పొందుతున్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన స్పీకర్



మృతుని కుటుంబాన్ని పరామర్శిస్తున్న స్పీకర్

భూపాలపల్లి డిసెంబరు 31,మనం న్యూస్ ః భూపాలపల్లి మండల కేంద్రంలోని కాశింపల్లి గ్రామానికి చెందిన మామిడి స్వామి గత కొంత కాలం అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాన్ని ఆదివారం నాడు శాసనసభాపతి సిరికొండా మదూసూదనా చారి పరామర్శించి ,ఆర్థిక సహాయం రూ.లు 4వేలు అందించారు.వారి కుటుంబసభ్యులకు ప్రగాడ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ సీనియర్ నాయకులు బండారి రవి, పట్టణ అధ్యక్షులు క్యాతరాజు సాంబమూర్తి,మండల అధ్యక్షులు మాందల రవిందర్రెడ్డి ,పైడిపెల్లి రమేష్, తాటి వెంకన్న, 19 వార్డు అధ్యక్షులు మామిడి కుమార్,వేశాలరవి, తదితరులు పాల్గొన్నారు.

గిరిజన విద్యార్థులకు రగ్గుల పంపిణీ

- భయంకర చలిని తట్టుకునేందుకు ఉలెన్ రగ్గులు
- 2121 మంది విద్యార్థులకు రెండు పడకల మంచాలు
- 36 ఆశ్రమ పాఠశాలలకు ప్రయోగశాలల మెటీరియల్
- 3760 మందికి పరుపులు



విద్యార్థులకు ఉలెన్ దుప్పట్లు పంపిణీ చేస్తున్న డిటిడివో, ఏటిడివోలు



ప్రయోగ శాల మెటీరియల్ పంపిణీ చేస్తున్న దృశ్యం

ఏటూరునాగారం డిశంబర్ 31ః మనం న్యూస్ః ప్రతి సంవత్సరం శీతాకాలం ప్రారంభం నుండి విత రీతంగా చలి పెడుతున్న దృష్ట్యా ప్రభుత్వం ఐటిడిఏ పరిదిలోని ఆశ్రమ, వసతి గృహాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ఉలెన్ రగ్గుల పంపిణీ కార్యక్రమం చేపట్టింది. ఈ నేపథ్యంలో జయశంకర్ జిల్లాలోని గిరిజన విద్యార్థులకు ఉలెన్ రగ్గులు పంపిణీ చేసే కార్యక్రమం చేపట్టారు. కాగా 12 వసతి గృహాలు, 37 ఆశ్రమ పాఠశాలలోని మొత్తం 7396 మంది గిరిజన విద్యార్థులకు ఉలెన్ రగ్గులు పంపిణీ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఐటిడిఏ డిటిడివో మంకిడి ఎర్రయ్య స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ఏజెన్సీలో చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున విద్యార్థుల ఆరోగ్య రీత్యా రగ్గులను పంపిణి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అదే విదంగా 36 ఆశ్రమ పాఠశాలకు ప్రయోగశాలల మెటీరియల్ను అందచేస్తు న్నామన్నారు. 4059 మందికి రెండు పడకల మంచాలు అవసరముండగా ప్రస్తుతం 2121 మంచాలు వచ్చాయని తెలిపారు. అదే విదంగా 3760 మందికి పరుపులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అంతే కాకుండా విదార్థులకు నాణ్యమైన విద్యనందించాల నే నేపథ్యంలో మన టీవి కార్యక్రమం ద్వారా 49 టీవీలు మంజూరు చేసి విద్యాబోధన పాఠ్యాంశాల ద్వారా విద్యాబోధన చేయన్నట్లు తెలిపారు. ఇప్పటికే మంగపేట మండలంలోని బ్రాహ్మణపల్లి, చుంచుపల్లి, తిమ్మంపేట, ఏటూరునాగార మండలలోని చిన్నబోయినపల్లి, ఏటూరునాగారం, తాడ్వాయి మండలంలోని జగ్గన్నపేట, పాఠశాలలో టీవీలు అమర్చినట్లు తెలిపారు. అదే విదంగా 3 వందల మంది విద్యార్థులుంటే రూ. 50 వేల విలువైన ప్రయోగశాలల పరికరాలు, 2 వందల మంది లోపు ఉంటే రూ.30 వేలు విలువగల పరికరాలను పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. 1206 డ్యూయల్ డెస్కులు వచ్చాయని త్వరలో వాటిని కూడ పాఠశాలలకు, వసతి గృహాలక పంపిణీ చేస్తామన్నారు. ఈ సందర్భంగా తాడ్వాయి, వెంకటాపురం ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల వర్కర్లకు శనివారం అందించామనారు.

ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ:



డిటిడివో మంకిడి ఎర్రయ్య

గిరిజన సంక్షే మ శాఖ పరిధి లో ని ప్రభుత్వ ప్రాథ మిక పాఠ శాల (జిపిఎస్) వి ద్యార్థులకు ఏక రూప దుస్తులు పం పిణీ చేయను న్నట్లు డిటి డివో మంకిడి ఎర్రయ్య తెలిపారు. గత మూడు సంవ త్సరాలుగా జిపి ఎస్ విద్యార్థులకు ఏకరూ ల దుస్తులు పంపిణీ చేయడంలేదని పేర్కొన్నారు. ప్రతి పాఠశాలకు గ్రంథాయాలకు కావాల్సిన పుస్త కాలను కూడ అందిస్తున్నామన్నారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందేలా పర్యవేక్షణ చేస్తున్నా మన్నారు. ఆహారం, ఆరోగ్యం విషయంలో ఎవరై నా వార్డెన్లు నిర్లక్ష్యం చేస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఏటిడివో క్షేత్రయ్య, ఐటి డిఏ డిప్యూటి డిఈవో నర్సింహ, సిబ్బంది మైనరబాబు, పుల్లయ్య తదితరులు ఉన్నారు.

పిహెచ్సిలో రెగ్యులర్ వైద్యులను నియమించాలి

- రెగ్యులర్ ఉద్యోగులు లేక ఇబ్బందుల్లో రోగులు
- పట్టించుకోని అధికార యంత్రాంగం
- అనారోగ్యంతో బాధ పడుతున్న పల్లె ప్రజలు



బ్రాహ్మణపల్లిలో వైద్యులు లేక తెరుచుకోని పిహెచ్సి కేంద్రం

మంగపేట డిశంబర్ 31ః మనం న్యూస్ః మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రెగ్యులర్ వైద్యులు లేక రోగులు అరిగోస పడుతున్నారు. అధికారులు మాత్రం తమకేమి పట్టనట్లు ఉంటున్నారు, రోగులకు వైద్యం చేసేందుకు ఒక్కరు కూడ అందుబాటులో లేక పోవడంతో పల్లె ప్రజలు అనారోగయంతో నానా ఇబ్బందులు పడుతున్నారు. గడిచిన 8 నెలలుగా వైద్యులు లేక ఖాళీ కుర్చీలు దర్శనమిస్తున్నాయి. ఫార్మసిస్టులు, కిందిస్థాయి సిబ్బంది వైద్య సేవలు అందిస్తున్నారు. మండలలో మరోక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బ్రాహ్మణపల్లిలో ల క్షల రూపాయల వెచ్చించి నిర్మిం నప్పటికి అధికారికంగా పూర్తి స్థాయి లో ప్రారంభించలేదు. బుధ, గురువారాలలో చిన్న పిల్లలకు నెల వారీ ఇంజక్షన్లు తప్ప ఎలాంటి వైద్యం అందించేందుకు సిబ్బందిగానీ, వైద్యులు గానీ లేక పోవడతో చుట్టుపక్కల గిరిజన గ్రామాల నుండి వచ్చే ప్రజలు, రోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఏజెన్సీ ప్రజలు వైద్యం అందక ఇన్ని ఇబ్బందులు పడుతున్నా సంబందిత ఉన్నత స్థాయి అధికారులు మాత్రం ఏమాత్రం స్పందించకపోవడంతో దారుణమంటున్నారు. ఇప్పటికైనా అధికారులు, నాయకుఉ స్పందించి మండలంలో ఉన్న ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని స్థానికులు కోరుతున్నారు.

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే సతీమణి పరామర్శ



మహదేవ్పూర్,డిసెంబర్ 31,మనం న్యూస్ ః మహదేవ్పూర్ మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కాసు మధనమ్మ కుటుంబ సభ్యులను మంథని ఎమ్మెల్యే పుట్ట మధూకర్ సతీమణి పుట్ట శైజల ఆదివారం పరామర్శించి ,ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.అనంతరం మహదేవ్పూర్ మండల పరిధిలోని సూరారం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో తంగళ్ళపల్లి శ్రీనివాస్ మతి చెందిగా మృతుని కూతురు తంగళ్ళపల్లి రయ్యా ను పరామర్శించి ,ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.అనంతరం మాట్లాడుతూ తల్లీ,తండ్రులను కోల్పోయి అనాధ గా మారిన రమ్యకు అండగా ఉంటామని హామి ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మహదేవ్పూర్ టిఆర్ఎస్ మండలాధ్యక్షులు,సింగిల్ విండో చైర్మెన్ శ్రీపతి బాపు, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ మహేష్, యుగేందర్, మధు తో పాటు తదితరులు ఉన్నారు.

తొలిరోజే మద్యం దుకాణంలో ధరల దోపిడీ

- యథేచ్ఛగా అధిక ధరలకు మద్యం విక్రయాలు
- సంవత్సరాంతమే లక్ష్యంగా విక్రయాలు
- ఆగ్రహం వ్యక్తంచేస్తున్న మద్యం ప్రియులు
- ఒక్కో క్వార్టర్ బాటిల్‌పై రూ.20 అదనపు వసూళ్లు

వెంకటాపురం(నాగూరు), డిసెంబర్ 31మ (మనం న్యూస్)ః మండల కేంద్రంలో మద్యం దుకాణం ప్రారంభించడమే తడవుగా ధరల దోపిడీ మొదలైంది. మద్యం ప్రియులను భారీగా మొదటి రోజు నుండే మద్యం వ్యాపారులు దోచుకోవడం మొదలు పెట్టడంతో వారిలో ఆగ్రహావేశాలు వ్యక్తమౌతున్నాయి. మండలంలో మద్యం దుకాణాలకు సంబంధించి టెండర్ల ప్రక్రియ అక్టోబర్‌లో పూర్తి అయింది. కానీ పీసా గ్రామసభ అనుమతి తప్పనిసరి కావడంతో రెండు నెలలుగా మద్యం దుకాణం ఏర్పాటు చేయలేదు. ఎట్టకేలకు గత వారం మండల కేంద్రంలో జరిగిన గ్రామసభలో మద్యం దుకాణాలకు సంబంధించి ఆమోదం లభించింది. అగ్రిమెంట్ల ప్రక్రియ పూర్తిచేసుకొని మద్యం వ్యాపారులు ఆదివారం మద్యం దుకాణాన్ని ప్రారంభించారు. ఆ వెంటనే దోపిడీకి శ్రీకారం చుట్టారు. ఇప్పటి వరకు మండల కేంద్రంలో మద్యం దుకాణం లేక ఇబ్బదులు పడి అధిక ధరకు మద్యం కొనుక్కుంటున్న మద్యం ప్రియులు మద్యం దుకాణం ప్రారంభంతో తమకు కొంత కలిసి వస్తుందని భావించారు. కానీ ప్రారంభంతోనే ఎంఆర్‌పీ ధరలను ఏమాత్రం పట్టించుకోకుండా విచ్చలవిడిగా అధిక మొత్తంలో ధరలకు మద్యం విక్రయాలు జరిపారు. అదేమని ప్రశ్నించిన కొందరు మద్యం ప్రియులను సదరు మద్యం వ్యాపారులు మీ ఇష్టం వచ్చినట్లు చేసుకోండని నిర్లక్ష్యపు సమాధానాలు చెబుతున్నారని కొందరు మద్యం ప్రియులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. వాస్తవానికి రెండు మద్యం దుకాణాలు ప్రారంభించవలని ఉండగా ఒక భవనంలో మద్యం దుకాణాన్ని ప్రారంభించి దానినే రెండో మద్యం దుకాణంగా పక్క గదిలో చూపే ప్రయత్నం చేస్తున్నారనే విమర్శలు వ్యక్తమౌతున్నాయి. కొందరు మద్యం వ్యాపారులు తమను ఎవరు ఏమీ చేయలేరనే ధీమాతో తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ సంవత్సరాంత వేడుకలు జరుపుకునే మద్యం ప్రియులే లక్ష్యంగా దోపిడీకి పాల్పడుతున్నారని పలువురు విమర్శిస్తున్నారు. పలుకుబడి, అధికారం ఉన్నాయనే ఉద్దేశంతో తొలిరోజు నుంచే ధరల దోపిడీకి పాల్పడటం విమర్శలకు తావిస్తోంది.

ఇప్పటికే మూడు నెలల వ్యాపారం పోయిందని, ఇక అంది నకాడికి దండుకోవడమే లక్ష్యమనే రీతిలో వ్యవహరిస్తున్న సదరు మద్యం వ్యాపారులపై ఎక్సైజ్ అధికారులు దృష్టిసారించాలని, ఎన్ ఫోర్స్‌మెంట్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

2018 ఏటిఏ క్యాలెండర్ ఆవిష్కరణ


ఏటిఏ అసోషియేషన్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం


పోస్టు కార్డు ఉద్యమం చేపట్టాలని పోస్టు కార్డులను చూపిస్తున్న దృశ్యం

వాజేడు డిసెంబర్ 31ః మనం న్యూస్ః మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామంలో 2018 సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరణ ఆదివాసీ టీచర్స్ అసోషియేషన్ (ఏటిఏ) రాష్ట్ర అధ్యక్షుడు కల్లూరి జయబాబు ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్టీ జాబితా నుండిలంబాడీలను తొలగించాలి, ఏజెన్సీ ఏరియాలో జివో నం. 3ని తప్పని సరిగా అమలు చేయాలి, ఏజెన్సీలో లంబాడీలకు ఏజెన్సీ పత్రాలు ఇవ్వకూడదని, జాక్ ఆద్వర్యంలో అన్ని కార్యక్రమాలను విజయవంతం చేయాలని పోస్టు కార్డు ఉద్యమం చేపట్టాలని, ప్రత్యేక డిఎస్సీని నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సున్నం హనుమంతరావు, కల్తి శ్రీనివాస్, లక్ష్మినారాయణ, కొమరం నాగయ్య, జిల్లా అధ్యక్షుడు ఈసం రమేష్, పసుల సూర్యనారాయణ, తొలెం చిరంజీవి, సిద్దబోయిన కృష్ణారావు, చౌలం వీరస్వామి, సిద్దబోయిన భుజంగరావు, శ్యామల రామారావు, ఇర్ప బాలాజి, చేల నాగేంద్ర ప్రసాద్, కుంట సతీష్, జజ్జరి సుదాకర్ తదితరులు పాల్గొన్నారు.

కొడకండ్ల గ్రామ బొడ్రాయికి జలాభిషేకం


బొడ్రాయికు పూజలు చేస్తున్న కొడకండ్ల గ్రామస్తులు

కొడకండ్ల, డిసెంబర్ 31, మనంన్యూస్ః మండలకేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట ఉన్న గ్రామ బొడ్రాయికి ఆదివారం జలాభిషేకంతో పాటు శ్రీకేశవపట్నం శ్రీనివాస్ ఆచార్యుల ఆధ్వర్యంలో దూపదీప నైవేధ్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపెద్దలు గుండ కిష్టయ్య, దూలం సతీష్‌గౌడ్, రమేష్, ధర్మేందర్, దామెర నవీన్, రామాచారి, రవి, వెంకన్న మాట్లాడుతూ గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ఠించి నేటికి 14సంవత్సరాలు అయిన సందర్భంగా ప్రత్యేక పూజలు చేసి దూపదీప నైవేధ్యాలు సమర్పించామని వారు తెలిపారు. 14సంవత్సరాలకొకసారి ఇలా చేయడం బొడ్రాయి ఆనవాయితీ అని, దీని వలన గ్రామానికి క్షేమం కలుగుతుందని, డిసెంబర్ 31, 2017న చేయడం చాలా సంతోషకరంగా ఉందని, ఈ సంతోషం ఈ సంవత్సరం గ్రామంలోని ప్రజలందరికి ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

మండల ప్రజలకు ఎస్సై శుభాకాంక్షలు

జఫర్‌గడ్, డిసెంబరు 31, మనం న్యూస్ : జఫర్‌గడ్ మండల ప్రజలకు స్థానిక ఎస్సై ప్రతాపగిరి రవి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ చేశారు. కొత్త సంత్సరంలో అడుగు పెట్టిన సందర్భంగా ప్రజలంతా సుఖ, సంతోషాలతో, సిరి సంపదలతో ఉండాలని ఆయన కోరారు. నూతన సంవత్సరంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగేలా ప్రవర్తించకుండా ప్రజలంతా స్నేహపూరిత వాతావరణంలో ఉండాలని సూచించారు. పోలీసులు ఎల్లప్పుడూ ప్రజలతో మమేకమై ఉంటూ శాంతి భద్రతల పరిరక్షణకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.


ఎస్సై రవి

జయశంకర్

నేతకాని వాడలో నూతన సంవత్సర వేడుకలు


కేక్ కట్‌చేస్తున్న స్పీకర్

భూపాలపల్లి డిసెంబరు31,మన న్యూస్ఃభూపాలపల్లి మండల కేంద్రంలో ని గడ్డిగాని పల్లిలో నేతకాని కులాస్తుల మద్య నూతన సంవత్సర వేడుకలను ఆదివారం నాడు స్పీకర్ మధుసూదనా చారి ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా వారు మొదటగా కేక్ కట్ చేసి,అందరికి నూతన సంవత్సర శుభాకంక్షలుతెలిపారు.అనంతరం వారు నేతకాని కులాస్తులు జాడి రవి.చిన్న రాజయ్య,బెంబడి కోటేశ్వర్, అశోక్ ,రాజ సమ్మయ్య, ఇతర కుల పెద్దలతో కలసి కలసి టీఫిన్ చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు క్యాతరాజు సాంబమూర్తి, ఎంపిపి రఘుపతిరావు, మాజి వైస్ ఎంపిపి మేకల సంపత్ కుమార్ యాదవ్,సీనీయర్ నాయకులు బండారి రవి, పైడిపెల్లి రమేష్,ఎస్సీ సెల్ అద్యక్షులు దుర్గం అశోక్,రవి,విద్యార్థు నాయకులు సెగ్గం దినేష్,రామ్మయ్య దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాణాలు చేతులో పెట్టుకొని నడపాలి...బండి

- నిద్ర మత్తులో ఆర్ అండ్ బి...యూత్ కాంగ్రెస్


గుంతలమయమైన రహదారి

బచ్చన్నపేట, డిసెంబర్ 31, మనం న్యూస్: మండలం కేంద్రం నుండి ఆలీంపూర్‌కు వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా ధ్వంసమై యాక్సిడెంటులకు నిలయంగా మారిందని ఆర్అండ్‌బి అధికారులు వెంటనే స్పందించి ప్రజల ప్రాణాలు కాపాడాలని యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ కార్యదర్శి బంధారం క్రాంతి కుమార్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో మాట్లాడుతూ ముఖ్యాంగా మండల కేంద్ర ంకు సమీపంలోని రాజన్నబావీ గుండ్ల బావి దగ్గర రోడ్డు అరఫీటు లోతు వరకు గుంతలు పడి నరకానికి రహదారి వేసినట్లుంటుంది అని అన్నారు. ఇది రాష్ట్ర రహదారి కావడంవలన నిత్యం వాహనాలతో రద్దీగా ఉంటుంది, వారానికి ఒకటి,రెండు యాక్సిడెంట్లు తప్పక జరుగుతూఉంటాయన్నది పరిపాటయ్యింది. మండల కేంద్రానికి చుట్టు ప్రక్క గ్రామాలు రాత్రి,పగలు తేడాలు లేకుండా వస్తూఉంటారు, ఈ క్రమంలో ఎంతోమందికి యాక్సిడెంట్లు జరిగి వికలాంగులుగా మిగిలారు.

గత సంవత్సరంలో యాక్సిడెంట్లు జరిగి చాలా మంది ప్రాణాలు కోల్పోయారు. ప్రజాప్రతినిధులు కూడ పట్టించుకోక పోవడం విడ్డూరంగా ఉందని తెలిపారు.ఇప్పటికైన ఆర్అండ్‌బి అధికారులు నిద్రమత్తుని వీడి మరమత్తులు చేపట్టి ప్రజలను రక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజు,రంజిత్,మహేందర్,కర్ణాకర్,కృష్ణ,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కాం(గెస్ పార్టీ మండల అధ్యక్షుడుగా రావుల రాంరెడ్డి

చిన్నగూడూరు,డిసెంబర్ 31,మనంన్యూస్ : చిన్నగూడూరు మండల కాం(గెస్ పార్టీ అధ్యక్షులుగా రావుల రాంరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కాం(గెస్ పార్టీ డోర్నకల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డా. రాం చందర్‌నాయక్ తెలిపారు.ఆదివారం స్థానిక మండల కేంద్రంలోని బొడ్రాయి సెంటర్‌లోని రావుల రాంరెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన ఆ పార్టీ సమావేశంలో ముఖ్యఅతిధిగా హాజరైన రాంచందర్‌నాయక్ మాట్లాడుతు దాశరధి జన్మించిన చిన్నగూడూరు గ్రామం నియోజకలర్గంలోనే చైతన్యవంతమైన గ్రామం అని అన్నారు.సూదీర్ఘ అనుభవం కలిగిన కాం(గెస్ పార్టీలో పని చేసిన కొపరేటివ్ బ్యాంకు చైర్మన్,మాజీ సర్పంచ్ రావుల రాంరెడ్డి గారిని మండల పార్టీ అధ్యక్షులు నియమిస్తున్నమని తెలిపారు.వారు కొత్త మండలాల పునఃర్విబజనలో చిన్నగూడూరు మండల సాధనకొరకు రీలే నిరాహారదీక్షలో కూర్చొని,గ్రామంలో చుట్టుపక్కల గ్రామాల వారిని,జేఏసి,కుల సంఘలను,ప్రజా సంఘాలను కలుపుకొని మండలం కొరకు ఉద్యమించి రాష్ట్ర సచివాలయం వరకు వెళ్ళి ఈ మండలాన్ని సాధించడంలో క్రాయాశీలపాత్ర పోషించిన వారి సేవ ఈ మండలానికి,కాం(గెస్



సమావేశంలో మాట్లాడుతున్న డా. రాంచందర్‌నాయక్

పార్టీకి చాలా అవసరమన్నారు.మండల ప్రధాన కార్యదర్శిగా మండల కేంద్రానికి చెందిన గ్రామీణవైద్యుడు సుధగాని నాగేష్‌ని ఎన్ను కున్నారు,గుండంరాజుపల్లి గ్రామానికి చెందిన మూల వెంకటరెడ్డికి మండలపార్టీ ఉపాధ్యక్షు లుగా,జయ్యారం గ్రామానికి చెందిన మారబోయిన వెంకటేశ్వర్లుకు వర్కింగ్ కమిటి అధ్యక్షురాలుగా నియమించినట్లు రాంచం దర్‌నాయక్ తెలిపారు.అనంతరం రావుల రాంరెడ్డి మాట్లాడుతు నాపై గౌరవంతో ఇచ్చిన ఈ పదవికి న్యాయంచేస్తా అని ఆయన అన్నారు.ఈ చిన్నాగూడూరు మండలం నుండే స్థానిక ఎమ్మెల్యే రెడ్యానాయక్ తిరుబాటు ఎదుర్కొక తప్పద న్నారు.కన్నతల్లి లాంటి కాం(గెస్ పార్టీని మోస ంచేసి తన వ్యక్తిగత స్వార్ధంకోసం తన ఆస్థులు కాపాడుకోవడంకోవడానికై అధికార టిఆర్‌ఎస్‌లోకి వెళ్ళారన్నారు.ఇక్కడి ప్రజలు అన్ని గ్రహిస్తు న్నారన్నారు.తగిన గుణపాటం చెప్పు తామ న్నారు.కావాలనే మా మండలాన్ని అన్నిరం గాల్లో అభివృద్ధికి దూరంగా ఉంచుతున్నారని ఆయన అన్నారు.గతంలో మా గ్రామంలోనే ఓటమి పాల య్యారు మళ్ళి చరిత్ర రిపిట్ అవుతు ంద న్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కొం డం వెంకన్న,గ్రామపార్టీ అధ్యక్షులు బత్తెం రమేష్,మండల ఎస్టి సెల్ అధ్యక్షులు గుగులోత్ సుధాకర్‌మహీలా మండలి అధ్యక్షరాలు జంపాల శోభా,రవి,ఆదాం,వెంకన్న,వినోద్,నర్సయ్య,తదితర ంలు పాల్గొన్నారు.

కేసముద్రం పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డిఎస్పీ నరేష్ కుమార్

ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి పనితీరు భేష్ అన్న డిఎస్పీ



రికార్డులు తనిఖీ చేస్తున్న డిఎస్పీ నరేష్ కుమార్

కేసముద్రం,డిసెంబర్ 31,మనంన్యూస్ : మహబూబాబాద్ డిఎస్పీ నరేష్ కుమార్ కేసముద్రం పోలీస్ స్టేషన్‌ను ఆదివారం ఆకస్మిక తనిఖీ చేసి వివిద రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎస్పీ నరేష్ కుమార్ మాట్లాడుతూ 2017లో ఎన్ని దొంగతనాలు జరిగాయి, ఎంత సొమ్ము రికవరీ చేశారని ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డిని ప్రశ్నించగా రూ.10.43 లక్షలు విలువగల సొమ్ము దొంగతనం జరుగగా రూ. 7.42 లక్షల మేర సుమారు 71 శాతం రికవరీ చేసినట్లు తెలిపారు. గ్రామ పోలీస్ ఆఫీసర్లు తమ పరిదిలోని గ్రామాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు.

పోలీసులు ప్రజలకు చేరువ కావాలని, పోలీసులు అంటే ప్రజలలో ఉన్న భయాన్ని పోగొట్టాలని డిఎస్పీ నరేష్ కుమార్ పేర్కొన్నారు. ప్రతి నెల మండలంలో దొంగతనాలు ఎన్ని జరుగుతున్నవి, రౌడీలు , దొంగలు ఎంతమంది ఉన్నారు తనిఖీ చేసుకుని వాటి నివారణకు ఎస్ఐతో పాటు సిబ్బంది కృషి చేయాలని అన్నారు. దాతల సహకారంతో పోలీస్ స్టేషన్ ఆవరణలో సిసి కెమెరాలు పెట్టెందుకు చర్యలు తీసుకోవాలని డిఎస్పీ ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డికి తెలిపారు. పోలీసుల ఆద్వర్యంలో మెడికల్ క్యాంపులు ,క్రీడలు నిర్వహించడంతో పాటు కానిస్టేబుల్ పోటీ పరీక్షలకు హాజరు కానున్న నిరుద్యోగులకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు డిఎస్పీ నరేష్ కుమార్ తెలిపారు. పోలీస్ స్టేషన్‌లో వివిద రికార్డులు పరిశీలించిన అనంతరం ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డితో పాటు సిబ్బందిని డిఎస్పీ నరేష్ కుమార్ ప్రశంసించారు.

సిఐని సన్మానించిన బిసి సంఘం నాయకులు



సిఐని సన్మానిస్తున్న బిసి సంఘం నాయకులు

మనం న్యూస్, మహ బూబాబాద్,డిసెంబర్ 31 :బిసీలు అన్ని రంగాలలో ముం దుండాలని తెల ంగాణ బీసీ సంక్షేమ సంఘ ం జిల్లా అధ్యక్షులు శంతన్ రామరాజు అన్నారు ఆదివా రం మహ బూబాబాద్ జిల్లా కేంద్రంలో ఎస్సైగా విధులు నిర్వహి స్తున్న కొమ్ము తిరుపతి సిఐగా ప దోన్నతి పొందిన సందర్భంగా ఆదివా రం సిఐని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు శంతన్‌రామరాజు మాట్లాడుతూ దేశంలో సగానికిపైగా ఉన్న బిసీల జీవితాల్లో వెలుగులు నిండాలంటే విద్య,వైద్య రాజకీయ రిజర్వేషన్లు అందించటంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందాయన్నారు. ఈ కార్యక్రమంలో బీసి సంఘం నాయకులు గంగరబోయిన మల్లయ్య, కొండబత్తుల యాదగిరి, ముత్యం వెంకన్న, వెంకటరమణ, ఉపేందర్, నాసర్, సాయికిర ణ్, నీలం వెంకటేశ్వర్లు, పోన్నల యుగేందర్, బయ్యసారంగపాణి, రామరాజు ప్రవీణ్, కొండ అజయ్, తదితరులు పాల్గొన్నారు.

మందకృష్ణను విమర్శించే హక్కు కడియంకు లేదు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతూన్న ఏపూరి

మహబూబాబాద్ రూరల్, మనం న్యూస్, డిసెంబర్31 :ఎస్సీ వర్గీకరకై పోరాడుతున్న మంద కృష్ణను విమర్శించే నైతిక హక్కు ఉపముఖ్యమంత్రి కడి యం శ్రీహరికి లేదని ఎ మ్మార్పీస్ జిల్లా ఇంచార్జీ ఏపూరి వెంకటేశ్వరరావు హెచ్చా రించారు. ఆదివారం పట్టణ ంలోని ఓసి క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకై ఆఖీల పక్షంను ఢీల్లీకి తీసుకవెళ్ళి శీతాకాల పార్లమెంట్ సమావేశలలోనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కలిపించాలని డిమాండ్ చేశారు. నేటి నుండి 5వ తారీఖు వరకు మంద కృష్ణ చేపట్టే ఉపవాస దీక్షలకు మద్దతుగా అన్ని గ్రామాలతో పాటు అన్ని మండల కేంద్రలలో రిలే నిరహర దీక్షలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి గుగ్గుళ్ళ పీరయ్య, రాష్ట్రనాయకులు అయిలయ్య, రేణుక, యాకాంతం, మండల అధ్యక్షులు పులి సోమయ్య, మీసాల సురేష్, కందిపాటి బిక్షపతి, రాఘవులు, సతీష్, యాకాంబ్రం, వేంకటేష్, గోపి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

పెద్దవంగర, మనం న్యూస్‌: మండలంలోని చిన్నవంగర శివారు ఎల్‌బీ తండా సమీపంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా పట్టుకున్నట్లు స్థానిక ఎస్సై పవన్‌కుమార్ ఆదివారం తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. చిన్నవంగర శివారు లొట్లబండ తండాకు చెందిన జాటోత్ సుమన్ తండ్రి రెడ్యా చిన్నవంగర శివారు మొండి కుంట నుంచి శనివారం రాత్రి ఇసుక తరలిస్తుండగా పట్టుకున్నామని, ట్రాక్టర్‌ను సీజ్ చేసి సుమన్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పవన్‌కుమార్ తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుక తరలించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

సంబురాలతో నూతన ఏడాదికి స్వాగతం

పెద్దవంగర, మనం న్యూస్‌: మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్నటువంటి యువతీ యువకులు ఆదివారం సంబురాలతో నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. గ్రామాల్లో ఎక్కడ చూసినా యువకుల చేతుల్లో కేకులే కన్పించాయి. సాంప్రదాయ నృత్యాలతో నూతన సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికారు. మండల కేంద్రంలోని మైత్రి యువజన సంఘం అధ్యక్షుడు బోగోజు సురేష్‌బాబు, తులసీ పాలకేంద్రం నిర్వాహకుడు వేణు, శ్రీ వెంకటేశ్వర యువజన సంఘం అధ్యక్షుడు ప్రవీణ్, స్పందన యువజన సంఘం అధ్యక్షుడు వినోద్ ఆధ్వర్యంలో కేక్‌లు కట్‌చేసి సంబురాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాన్విక్‌తేజ్, కృతిక్, రాజు, శ్యామ్, వంశీ, వెంకన్న, ప్రమోద్, సతీష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తలారి వర్ధంతి

మహబూబాబాద్ నెహ్రూ సెంటర్, మనం న్యూస్ : మహ బూబాబాద్ సిపిఐ పట్టణ మాజీ సహయ కార్యదర్శి తలారి వేంకటేశ్వర్లు 5వ వర్ధంతిని ఆదివారం పట్టణంలోని స్థానిక వివేకనంద సెంటర్లో నిర్వహించారు. ఈ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా జిల్లా కార్యదర్శి బి.విజయసారథి పాల్గొని మాట్లాడుతూ తలారి వెంకటేశ్వర్లు సిపిఐ పార్టీలో ముఖ్య పాత్రను పోషించారు అని తెలిపారు. ప్రజా సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మునిపల్ ఫ్లోర్‌లీడర్ బి.అజయ్, సిపిఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, దాస్యం రాంమూర్తి, చింతకుంట్ల వెంకన్న, శ్రావన్, రాధమ్మ, పాల్ మంద శంకర్, శ్రీన్, విజయ్, బీమ్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

టిపీటిఎఫ్ అధ్వర్యంలో డైరీ అవిష్కరణ


మహబూబాబాద్ రూరల్, మనం న్యూస్, డిసెంబర్ 31 : తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మహబూబాబాద్ మండల శాఖ అధ్వర్యంలో ఆదివారం పట్టణంలో స్థానిక బాలికోన్నత పాఠశాలలో నూతన సంవత్సర డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస శ్రీనివాసు మాట్లాడతూ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 9,10వ తరగతి విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందించాలన్నారు. వచ్చే సంవత్సరం పాఠశాలకు అనుబందంగా పూర్వ ప్రాథమిక పాఠశాలలను ఏర్పాటు చేయనట్లయితే ప్రభుత్వ పంచాయితీరాజ్ ప్రాథమిక పాఠశాలల భవిషత్తు ప్రశ్నార్ధకమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్, సంఘం రాష్ట్ర కౌన్సిలర్ కవిత, ఉప్పలయ్య, సదానందం, గోవర్ధన్, వనజ, వెంకటేశ్వర్లు, అంజయ్య, విద్యాసాగర్, యాకయ్య, శ్రీనివాస్, సతీష్, రమేష్, రఫిక్, రాజేందర్, చంద్రమౌళి, ఉపేందర్,మురళి తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు ఉచితంగా నోట్ బుక్స్ పంపిణీ

మహబూబాబాద్ మనం న్యూస్, డిసెంబర్ 31 : బాలు నాయక్ చారిటబుల్ ట్రస్టు ఇంటర్ నేషనల్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర సందర్భంగా ఆదివారం పట్టణంలోని ఏయల్ నగర్ కాలనీలోని అనాధ పిల్లలకు నోట్ బుక్స్, పలకలు, పెన్నులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు, మహాత్మగాంధీ జాతీయ శాంతి అవార్డు గ్రహీత భూక్యబాలునాయక్ మాట్లాడుతూ యాచించే చేతుల కన్నా సహాయం చేసే చేతులే మిన్నగా భావించి అనాధ, బీధ పిల్లలకు సేవ చేయాలనే ఉద్దేశ్యంతో మా సంస్థ పని చేస్తుందన్నారు. దాతలు, ప్రభుత్వం చొరవ చూపి అన్ని విధాలుగా సహకారం అందిస్తే వారు ముందుకు సాగుతారన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి మహబూబాబాద్ జిల్లా అధికార ప్రతినిధి మైలా చంద్రమౌళి, ట్రస్ట బాధ్యులు వైస్ ప్రెసిడెంట్ రూపిరెడ్డి నవీన్‌రెడ్డి, బాదావత్ వసంత్, భూక్యస్వర్ణలత, భూక్యా రాంబాబునాయక్, సిరిపురం వీరన్న, ఎస్‌కె బషీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

రైతులను నట్టేట ముంచిన 2017

- సబ్బండ వర్గాలకు ప్రయోజనం నిల్
- పోలీస్ కమిషనరేట్‌గా ఏర్పడి ఏడాది
- 'సుడా'గా మారుస్తూ ప్రభుత్వం నిర్ణయం
- నూతన ఏడాదిలోనైనా ఆశలు చిగురించేనా...



ఖమ్మం మిర్చి మార్కెట్‌లో రైతుల అవస్థలు(ఫైల్)



భక్తరామదాసు ప్రాజెక్టును ప్రారంభిస్తున్న కేసీఆర్

ఖమ్మం బ్యూరో, మనం న్యూస్ : జిల్లాలోని అన్ని వర్గాలకు 2017 సంవత్సరం అంతగా కలిసి రాదనే చెప్పాలి. ముఖ్యంగా రైతులను నట్టేట ముంచింది. సాగర్ రాక లక్షల ఎకరాల్లో ఆయకట్టు సాగు కాకపోవడం, అయిన చోట పంట దెబ్బతినడం, చేతికొచ్చిన పంటకు గిట్టుబాటు ధర రాక పోవడం, అదే మని అడిగిన రైతులను జైలుకు పంపడం ఈ ఏడాదిలో జరిగాయి. రోజుల తరబడి మిర్చి రైతులు ఖమ్మం మార్కెట్‌లో వ్యయప్రయాస లోర్చారు. దళితులకు భూ పంపిణీ జరగలేదు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ఎంపికలో అనర్హులకు దక్కడంతో అర్హులు అందోళన చేసిన ఘటనలు ఉన్నాయి. భక్తరామదాసు ప్రాజెక్టు, పాలేరు పాత కాలువ పూర్తి కావడమే ఈ ఏడాదిలో సానుకూల అంశం.

జిల్లాలో 14,01, 639 మంది జనాభా ఉంది. 3,82,929 కుటుంబాలు ఉన్నాయి. ఇందులో పురుషులు 6,99,124 మంది, మహిళలు 7,02,515 మంది ఉన్నారు. మొత్తం జనాభాలో 2,79319 మంది దళితులు ఉన్నారు. దళితులకు మూడు ఎకరాల భూమి పంపిణీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఈ పథకాన్ని జిల్లాలో నీరుగారిపోయింది. జిల్లాలో అర్హులు 68 వేల మంది ఉంటే కేవలం 90 మందికి మాత్రమే పంపిణీ చేశారు.

రైతులు ఈ ఏడాది తీవ్రంగా నష్టపోయారు. సాగర్ జలాలు రాక సుమారు రెండున్నర లక్షల ఎకరాల్లో వరి సాగు కాలేదు. వైరా రిజర్వాయర్ కిందా అదే పరిస్థితి నెలకొంది. మద్దతు ధర కోసం ఆందోళను చేసిన రైతులు కడుపు మంటలో వ్యవసాయ మార్కెట్‌ను ధ్వంసం చేయడంతో కొంత మందిని జైలుకు పంపారు. వీరి తరుపున విపక్షాలు ఆందోళనలు చేశాయి.



భక్తరామదాసు ప్రాజెక్టు ముఖచిత్రం(ఫైల్)

తండాలను పంచాయతీలుగా చేస్తామన్న ప్రభుత్వం ప్రతిపాదనలకే పరిమితమైంది. అధికారిక సమాచారం ప్రకారం జిలత్లాలో 427 పంచాయతీల్లో 500 మంది జనాభా కలిగిన తండాలు 65 ఉన్నట్లు గుర్తించి ప్రభుత్వానికి పంపారు. ఇంతవరకూ అది కార్యరూపం దాల్చలేదు.

నగరం నడిబొడ్డున ఉన్న కలెక్టరేట్‌ను రఘునాధపాలెం మండలం వి.వెంకటాయపాలేనికి తరలించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనిపై విపక్షాలు అందోళనలు చేపట్టాయి. తొలుత రైతులు భూములు ఇవ్వడానికి అంగీకరించకపోయినా కలెక్టర్ జోక్యం చేసుకుని వారికి భారీగా పరిహారం అందించేందుకు కృషి చేశారు. కలెక్టరేట్ తరలింపు విషయంలో అధికార పార్టీ చాలా విమర్శలు ఎదుర్కొంది.

ప్రభుత్వం జిల్లాలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను మంజూరు చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ పథకంలో అర్హులకు ఇళ్లు అందలేదనే విమర్శలు వచ్చాయి. కారేపల్లి, నేలకొండపల్లి, కూసుమంచి మండలాల్లో అర్హులైన పేదలు ఆందోళనలు చేశారు.

ఉద్యోగ క్రమబద్ధీకరణ కోసం సెర్ఫ్ సిబ్బంది సుమారు నెల రోజులకు పైగా సమ్మె చేసి ఆందోళన బాట పట్టారు. చివరకు ప్రభుత్వం వారితో చర్చించి సమ్మెను విరమింపచేసింది.

సానుకూల అంశాలు...

పాలేరు నియోజకవర్గం సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం చేపట్టిన భక్త రామదాసు ప్రాజెక్టును కేవలం 6 నెలల్లో పూర్తి చేశారు. దీని ద్వారా పాలేరు నియోజకవర్గంలో సుమారు 30 వేల ఎకరాలకు సాగునీరు అందుతోంది. పాలేరు పాత కాలువకు మరమ్మతులు చేయించి పాలేరు నుండి నీటిని విడుదల చేయించారు. తద్వారా నేలకొండపల్లి, కూసుమంచి మండలాలకు సాగు నీరు అందిన పరిస్థితులు ఉన్నాయి. ఈ రెండింటిలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషి అమోఘం.

జిల్లాకు చెందిన పలువురు టీఆర్ఎస్ నేతలకు నామినేటెడ్ పదవులకు దక్కాయి. అదే సందర్భంలో ఉద్యమ నేతలకు తగిన ప్రాధాన్యత రాలేదనే విమర్శలు వచ్చాయి. ఎస్‌బి బేగ్, ఆర్‌జెసి కృష్ణ, కొండబాల కోటేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లుకు రాష్ట్ర స్థాయి పదవులు దక్కాయి. జిల్లా స్థాయిలో గ్రంథాలయ చైర్మన్‌గా ఖమర్ నియమితులయ్యారు. ఇంకా కొన్ని మార్కెట్ కమిటీలకు, దేవస్థాన కమిటీలకు పాలకవర్గాలను నియమించలేదు.


ఈ ఏడాది ఆరంభంలో ఖమ్మం కమిషనరేట్‌గా ఆవిర్భవించింది. పలువురు డిఎస్‌లకు, సిఐలకు, ఎస్‌ఐలకు ప్రమోషన్లు లభించాయి. సిపి తఫ్సీర్ ఇక్బాల్ ఇధ్వర్యంలో ఫ్రెండీ పోలీసింగ్ వ్యవస్థను బలోపేతం చేశారు. హాక్ఐ, షీటీమ్ ద్వారా ప్రజల్లోకి వెళ్లారు. తద్వారా ఈ ఏడాదిలో నేరాలు తగ్గాయి.

ఖమ్మం నగరాన్ని స్తంభాద్రి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ(సుడా)గా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీనిలో ఎంఎల్‌ఏ పువ్వాడ కృషి బాగుంది. మొత్తం 61 పంచాయతీలను ఇందులో విలీనం చేశారు. ఖమ్మం నుండి కొణిజర్ల మండలం దిద్దుపూడి వరకు సుడాలో కలుపుతూ నిర్ణయించారు.

ఖమ్మం కార్పొరేషన్‌లో అభివృద్ధి చేసేందుకు పాలకవర్గానికి తోడుగా ఉండేలా ఐఎఎస్ స్థాయి అధికారిని కమిషనర్‌గా ప్రభుత్వం నియమించింది. ఆయన రాకతో కార్పొరేషన్‌లో కొంతమార్పు వచ్చినట్లు తెలుస్తోంది.

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే సతీమణి పరామర్శ

మహదేవ్‌పూర్,డిసెంబర్ 31,మనం న్యూస్ : మహదేవ్‌పూర్ మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కాసు మధనమ్మ కుటుంబ సభ్యులను మంథని ఎమ్మెల్యే పుట్ట మధూకర్ సతీమణి పుట్ట శైజల ఆదివారం పరామర్శించి ,ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.అనంతరం మహదేవ్‌పూర్ మండల పరిధిలోని సూరారం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో తంగళ్ళపల్లి శ్రీనివాస్ మతి చెందిగా మృతుని కూతురు తంగళ్ళపల్లి రయ్యా ను పరామర్శించి ,ప్రగాఢ సానూభూతి వ్యక్తం చేశారు.అనంతరం మాట్లాడుతూ తల్లీ,తండ్రులను కోల్పోయి అనాధ గా మారిన రమ్యకు అండగా ఉంటామని హామి ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మహదేవ్‌పూర్ టిఆర్ఎస్ మండలాధ్యక్షులు,సింగిల్ విండో చైర్మెన్ శ్రీపతి బాపు, జిల్లా గ్రంథాలయ సంస్థ



డైరెక్టర్ మహేష్, యుగేందర్, మధు తో పాటు తదితరులు ఉన్నారు.

వాసవిక్లబ్ అధ్యక్షుని ఎన్నిక

చిట్యాల/మనంన్యూస్:డిసెంబర్31,మండలంలోని నైన్‌పాక గ్రామంలోని వాసవిక్లబ్ శ్రీరామలింగేశ్వరస్వామి మండల అధ్యక్షునిగా నూకవీరయ్యను ఎన్నుకున్నట్లు డిప్యూటి గవర్నర్ అడ్డగూడి రాజేందర్ తెలిపారు.ప్రదానకార్యదర్శిగా కొమురవెళ్ళి రాజు,కోశాధికారి చిన్నాల రమేష్,ఉపాద్యక్షులు భూపతి వేణు,సహాయకార్యదర్శి అకినెపల్లి మదునయ్య,ప్రచార కార్యదర్శి తనుకు శ్రీనివాస్,లను ఏకగ్రావంగా ఎన్నుకున్నట్లు జోన్ చైర్మన్ గౌరిశెట్టి తిరుపతి తెలిపారు.

వణికిస్తున్న చలిపులి

దినదినం తగ్గిపోతున్న ఉష్ణోగ్రతలు

మహదేవ్‌పూర్,డిసెంబర్ 31,మనం న్యూస్: దిన దినం తగ్గుతున్న ఉష్ణోగ్రతలతో చలి విజృంభిస్తున్నది. మండలంలో గత వారం రోజుల కంటే చలి తీవ్రత ఎక్కువైంది.రోజు రోజు కు తగ్గిపోతున్న ఉష్ణోగ్రతలకు తోడు గా అటవి ,గోదావరి ఈదురు గాలులతో ప్రజలు వణికిపోతున్నారు.చిన్నారులు,వృద్దులే కాకుండా యువతి,యువకులు సైతం చలికి గజగజ లాడుతున్నారు.చలి నుండి కాపాడుకోవ డానికి ప్రజలు నానా తంటాలు పడుతున్నారు.మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో ప్రజలు, చిన్న చితక,ముసలి,ముతక చలి తీవ్రత నుండి ఉపశమనం పొందే ందుకు తెల్లవారు జామునా, సయంకాల సమయంలో వేళల్లో చలి మంటలు వేసుకుంటూ, వెచ్చదనాన్ని పొందుతున్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన స్పీకర్

భూపాలపల్లి డిసెంబరు 31,మనం న్యూస్ : భూపాలపల్లి మండల కేంద్రంలోని కాశీంపల్లి గ్రామానికి చెందిన మామిడి స్వామి గత కొంత కాలం ఆనారోగ్యంతో బాదపడుతూ ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాన్ని ఆదివారం నాడు శాసనసభాపతి సిరికొండా మదూసూదనా చారి పరామర్శించి ,ఆర్థిక సహాయం రూ.లు 4వేలు అందించారు.వారి కుటుంబసభ్యులకు ప్రగాడ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ సీనియర్ నాయకులు బండారి రవి, పట్టణ అద్యక్షులు క్యాతరాజు సాంబమూర్తి,మండల అద్యక్షులు మాందల రవిందర్‌రెడ్డి ,పైడిపెల్లి రమేష్, తాటి వెంకన్న, 19 వార్డు అద్యక్షులు మామిడి కుమార్,వేశాలరవి, తదితరులు పాల్గొన్నారు.

పిహెచ్‌సిలో రెగ్యులర్ వైద్యులను నియమించాలి



మంగపేట డిశంబర్ 31: మనం న్యూస్: మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రెగ్యూలర్ వైద్యులు లేక రోగులు అరిగోస పడుతున్నారు. అధికారులు మాత్రం తమకేమి పట్టనట్లు ఉంటున్నారు, రోగులకు వైద్యం చేసేందుకు ఒక్కరు కూడ అందుబాటులో లేక పోవడంతో పల్లె ప్రజలు అనారోగయంతో నానా ఇబ్బందులు పడుతున్నారు. గడిచిన 8 నెలలుగా వైద్యులు లేక ఖాళీ కుర్చీలు దర్శనమిస్తున్నాయి. ఫార్మసిస్టులు, కిందిస్తాయి సిబ్బంది వైద్య సేవలు అందిస్తున్నారు. మండలలో మరోక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బ్రాహ్మణపల్లిలో ల క్షల రూపాయల వెచ్చించి నిర్మిం నప్పటికి అదికారికంగా పూర్తి స్తాయి లో ప్రారంభించలేదు. బుద, గురువారాలలో చిన్న పిల్లలకు నెల వారీ ఇంజక్షన్లు తప్ప ఎలాంటి వైద్యం అందించేందుకు సిబ్బందిగానీ, వైద్యులు గానీ లేక పోవడతో చుట్టుపక్కల గిరిజన గ్రామాల నుండి వచ్చే ప్రజలు, రోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఏజెన్సీ ప్రజలు వైద్యం అందక ఇన్ని ఇబ్బందులు పడుతున్నా సంబందిత ఉన్నత స్తాయి అధికారులు మాత్రం ఏమాత్రం స్పందించకపొవడంలో దారుమంటున్నారు. ఇప్పటికైనా అధికారలు, నాయకుఉ స్పందించి మండలంలో ఉన్న ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని స్తానికులు కోరుతున్నారు.

అంగన్‌వాడీ టీచర్స్ రాష్ట్ర అభివృద్ధికి పునరంకితం కావాలి



భూపాలపల్లి డిసెంబరు31,మనం న్యూస్ ః అంగన్ వాడి టీచర్స్ రాష్ట్ర అభివృధికి పునరంకింతం కావాలని స్పీకర్ మధుసూధనా చారి అన్నారు.భూపాలపల్లి మండల కేంద్రంలోని ఎ ఎస్ ఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన భూపాలపల్లి జిల్లా తెలంగాణ అంగన్ వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్‌అసోసియోషన్ విస్త ృత స్థాయి సమావేశానికి జిల్లా అద్యక్షురాలు సరోజ అద్యక్షత వహించగా స్పీకర్ మదుసూదనా చారి ముఖ్య అతిధిగా హాజరై వారు మాట్లాడారు. అంగన్‌వాడి టీచర్లు దరఖాస్తు ఇచ్చి దండంపెట్టిన గత ప్రభుత్వాలు పట్టించుకున్న పాపనపోలేదన్నారు.మనం నిర్వహించే విధులు ,బాద్యతలపై స్పష్టత ఉన్నపుడే మనం ముందుకు పోగలుగుతాం అని వారన్నారు.అంగన్‌వాడి లో పని చేసే వారి సమస్యలు తెలుసు కాబటే మి జీతాలను రూ.4500 నుంచి రూ.లు.10500 వరకు టీచర్లకు ,రూ.లు 2200 నుంచి రూ.లు.6000 వరకు పెంచిన ప్రభుత్వం భారత దేశంలో ఏ రాష్ట్రం లేదన్నారు.ఎక్కడ స్త్రీలు పుజింప బడుతారో అక్కడ దేవతలు ప్రత్యేక్షమవుతారనే నమ్మకం ముఖ్య మంత్రి కేసీఆర్ కు ఉందన్నారు.గత అంగన్ వాడి టీచర్లను గుర్రాలతో తొక్కించి అరెష్టులు చేసిన ఘనత గత ప్రభుత్వాలదని ,అంగన్ వాడి టీచర్లు అడగకుండానే వారి జితాలు పెంచిన ఘనత టీఆర్ ఎస్ ప్రభుత్వానిదన్నారు.మీ ఆవేదన ముఖ్యమంత్రి గారికి తెలుసు కాబటే మీరు ఉహించన జితం కంటే ఎక్కువ పెంచార న్నరు.అంగన్‌వాడి టీచర్లు ప్రభుత్వ విశ్వాసాన్ని పొందినప్పుడే సమస్యలు వాటికవే పరిష్కరం అవుతాయన్నారు.తెలంగాణ ఉద్య మమే ఆత్మగౌరవం నినాదంతో ముందుకు సాగింది కనుక తెలం గాణ రాష్ట్రంలో అందరు ఆత్మగౌరవంతో ఉండాలని మీముల్ని వర్క్స అని పిలువద్దని మీ ఆత్మ గౌరవం పెరిగే విధంగా అంగన్ వాడి టీచర్ అని పిలువలని ఆకాంక్షించిన మన ముఖ్యమంత్రి కేసీఆర్ అని వారు అన్నారు.ముఖ్యమంత్రి గారి ఆలోచనలకు అను గుణంగా మీరు రాష్ట్ర ఆభివృధిలో పాలుపంచుకోవాలని వారు పిలుపునిచ్చారు.మీరు నాధృష్టికి తిసుకువచ్చిన సమస్యలను సీఎమ్ దృష్టికి తిసుకెలి పరిష్కరించేల చేస్థానాని అన్నారు.అనంతరం అసోసియేషన్ నూతన క్యాలెండర్ ఆవిష్కరించి,నూతన సంవత్సవేడుకల్లో భాగంగా కేక్ ను కట్ చేసి స్వీట్ తినిపించారు.ఈ కార్యక్రమంలో రీజినల్ కోఆర్డినేటర్ భారతిరెడ్డి,జిల్లా సంక్షేమ అధికారి చిన్నయ్య,టీఎన్‌జీఓ నాయకులు శ్రీనివాస్,రవికుమార్ ,మంగతాయరు,అంగన్‌వాడి యూనియన్ రాష్ట్ర అద్యక్షురాలు బిక్షమమ్మ,కార్యదర్శి సమాంజలి, జిల్లా కార్యదర్శి చింతల సంద్యారాణి, ఎంపిపి రఘుపతిరావు, మండల అద్యక్షులు మందల రవిందర్ రెడ్డి,పట్టణ అద్యక్షులు సాంబమూర్తి, టీఆర్‌ఎస్ నాయకులు ముంజాల రవిందర్ ,కుమార్, అంగన్‌వాడి నాయకురాలు సునిత, రమాలదేవి, వసంత, జయప్రద, చంద్రకళ, కవిత, రమ, సర్సమ్మ, స్వర్ణలత , అంగన్‌వాడి టీచర్లు,అయాలు తదితరులు పాల్గొన్నారు.

సలీమ ఆశయానికి అండగా నిలుద్దాం

- ముగిసిన నేనుసైతం పాదయాత్ర
- సలీమను అభినందించిన ప్రముఖులు



మహబూబాబాద్, డిసెంబర్ 31, మనంన్యూస్, ః పర్యవరణాన్ని పరిరక్షించుకోవడంతో పాటు మూడనమ్మకాలను విడనాడలని చేపట్టిన పాదయాత్ర స్పూర్తి దాయకమనీ, సలీమ ఆశయానికి ప్రతి ఒక్కరు అండగా నిలవాలని టిఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తక్కెళ్ళపల్లి రవీందర్‌రావు పిలుపు నిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలో హరితహరంపై అవగాహన పాదయాత్ర ముగింపు సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ముగింపు ర్యాలీలో ఆయన పాల్గొన్ని మాట్లాడుతూ నవంబర్ 23న జిల్లా కలెక్టర్ ప్రీతీమీనా హరిత హారం అవగాహన పాదయాత్రను జెండా ఊపి యాత్రను ప్రారంబించగా అప్పటి నుంచి 39 రోజుల పాటు మండలంలోని 21 గ్రామాలలో ప్రచారం నిర్వహించిన్నట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షకోరకై అలుపెరగని ప్రచారం నిర్వహిస్తున్న సలీమ అందరికీ ఆదర్శప్రాయంగా నిలిచారని కొనియాడారు. సలీమ చేపట్టిన కార్యక్రమం వలన గ్రామీణా ప్రాంతలలో ప్రజలు ఇప్పటికే అక్రమంగా తరలిపోతున్న ఇసుక, కలప ట్రాక్టర్లును పట్టుకొని సంబంధిత అధికారులకు అప్పజెప్పడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు బానోతు నెహ్రనాయక్, బోనగిరి అనిల్‌గుప్తా, దర్శనం రామకృష్ణ, కమ్మగాని కృష్ణమూర్తి, సోమారపువీరాస్వామి, మంగళంపల్లి కన్న, జెర్రిపోతుల వెంకన్న, తూటి వెంకట్ రెడ్డి, రాందాసు,బండారు రమణ, కృష్ణ, సిరిపురం వీరు. పుచ్చాకాయల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

శాఖాపరమైన సమస్యలను

నాదృష్టికి తీసుకురావాలి

- విశ్రాంత ఉద్యోగులకు సీపీ సూచన



వరంగల్ క్రైం, డిసెంబర్ 31, మనంన్యూస్ః శాఖపరమైన సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని నగర పోలీస్ కమిషనర్ జి.సుధీర్‌బాబు విశ్రాంత ఉద్యోగులకు సూచించారు. సుధీర్ఘకాలంగా వరంగల్ పోలీసు విభాగంలో విధులు నిర్వహించి పదవీవిరమణ పొందిన కమిషనరేట్ ఎస్సై జి.సత్యనారాయణ, ఎఆర్ హెడ్‌కానిస్టేబుల్ ఎం.సదానందం, హెడ్ కానిస్టేబుల్ జి.లక్ష్మారెడ్డిలను పోలీస్ కార్యాలయంలో పోలీసు అధికారుల సంఘం ఆధ్వర్యంలో నగర పోలీస్ కమిషనర్ జి.సుధీర్‌బాబు సత్కరించడంతోపాటు జ్ఞాపికను అందజేసి వారి కుటుంబసభ్యులకు గృహోపకరణాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పదవీవిరమణ చేసిన సిబ్బంది ఇకపై తమ కుటుంబసభ్యుల అభివృద్ధి కోసం కృషి చేయడంతోపాటు సేవా కార్యక్రమాలకు తమ సమయాన్ని కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డిసిపి వెంకట్‌రెడ్డి, ఈస్ట్‌జోన్ డిసిపి వెంకటేశ్వర్లు, అడిషినల్ డిసిపి పూజ, పరిపాలనాధికారి స్వరూపారాణి, ఏసీపీలు విద్యాసాగర్, సదానందం, ఆర్‌ఐ నాగయ్య, పోలీసు సంక్షేమ అధికారి, ఆర్ ఎస్సై శ్రీధర్‌రెడ్డి, ఆర్ ఎస్సైలతోపాటు కమిషనరేట్ పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు అశోక్‌కుమార్, పదవీవిరమణ పొందిన సిబ్బంది కుటుంబసభ్యులు పాల్గొన్నారు.